AP SOCIAL STUDIES TEACHERS FEDERATION

# సాంఘిక శాస్త్రం

## 10వ తరగతి

## పేపర్-1

Digital నోట్స్



శ్రీ కె.నాగేశ్వరరావు గారు
ప్రాంతీయ సంయుక్త సంచాలకులు
విశాఖపట్నం









శ్రీమతి జి.నాగమణి గారు
జిల్లా విద్యాశాఖాధికారిణి
విజయనగరం

## జిల్లా ఉమ్మడి పరీక్ష విభాగం

## విజయనగరం జిల్లా



శ్రీ టి.సన్యాసిరాజు గారు
కార్యదర్శి
డిసిఇబి విజయనగరం

www.bestsocialteacher.com

# సాంఘిక శాస్త్రం

## 10వ తరగతి

రూపొందించిన వారు

**రాంబాబు సుంకరి**

సాంఘిక శాస్త్ర పాఠశాల సహాయకులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గరుడబిల్లి

**విజయనగరం జిల్లా**

Special Thanks to

**Sri.K.EswaraRao**, SA(SS), ZPHS, Jami who supported me in preparation of this Digital Material

## జిల్లా ఉమ్మడి పరీక్ష విభాగం

## విజయనగరం జిల్లా

# ఈ డిజిటల్ మెటీరియల్ గురించి.....

ఈ మెటీరియల్ ను జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి జి. నాగమణి గారు సూచనల మేరకు ప్రతీ పేపర్ లో కనీసం **46** నుండి **50** మార్కులు వచ్చేవిధంగా మరియు **10/10 GPA** సాధించటానికి ప్రధానంగా రూపొందించటమైనది.

పై లక్ష్యాలను విద్యార్థులచే సాధింపజేయటానికి ప్రతీ పాఠ్యాంశంలోని అంశాలతో, **4** విభాగాలుగా ఈ డిజిటల్ మెటీరియల్ ను రూపొందించటం జరిగింది.

1. కీలక భావనలు- కీలక పదాలు & 2 & 4 మార్కుల ప్రశ్నలు
2. సమాచార నైపుణ్యాలు
3. పట నైపుణ్యాలు
4. ముఖ్య సమాచార పట్టికలు

ఈ మెటీరియల్ ను ఎంతో మంది సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సలహాలు, సూచనలును క్రోడీకరిస్తూ రూపొందించటం జరిగింది. డిజిటల్ క్లాస్ రూమ్ (DCR) లో USky Smart Classroom అప్ లోడ్ చేసుకొని ఉపయోగించుకోవచ్చు. ఈ డిజిటల్ మెటీరియల్ ను **నోట్స్ , వర్క్ బుక్** రూపాలలో రూపొందించటం జరిగింది. 100% ఉత్తీర్ణత సాధించటంలో ముఖ్యంగా High Achievers కు ఈ మెటీరియల్ సహాయపడుతుందని ఆశిస్తూ.....

# కీలక భావనలు- కీలక పదాలు

# పేపర్-1

# 2 & 4 మార్కులు ప్రశ్నలు

# భారతదేశం : భౌగోళిక స్వరూపాలు

పాఠం 1

- ఉనికి: భూమి పైన ఒక ప్రదేశం ఏఏ అక్షాంశాలు, రేఖాంశాలు మధ్య కలదో చెప్పటాన్ని ఆ ప్రదేశ ఉనికి అందురు.
- ప్రామాణిక సమయం: ఒక విశాల ప్రదేశం మధ్య గుండా పోయే రేఖాంశం పైన కాలాన్ని ఆ ప్రదేశంలోని అన్ని ప్రాంతాలకు వర్తింప జేస్తే, ఆ రేఖాంశం పైన గల సమయాన్ని ప్రామాణిక సమయం అని, ఆ రేఖాంశాన్ని ప్రామాణిక రేఖాంశం అని పిలుస్తారు.
- భారత ప్రామాణిక రేఖాంశం: $82^{\circ}30'$ తూర్పు రేఖాంశాన్ని భారత ప్రామాణిక రేఖాంశంగా పిలుస్తారు.
- IST : Indian Standard Time ( భారత ప్రామాణిక కాలము)
- GMT: Greenwich Mean Time ( గ్రీన్ విచ్ ప్రామాణిక కాలము )
- భారత ప్రామాణిక కాలం, గ్రీన్ విచ్ ప్రామాణిక కాలం కంటే 5½ గంటలు ముందు ఉంది. ఎందుకంటే భారత దేశం గ్రీన్ విచ్ కంటే తూర్పున ఉన్నందు వలన.
- భారత ద్వీపకల్పం: భారత దేశానికి మూడు వైపుల అనగా తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన అరేబియా సముద్రం, దక్షిణాన హిందూ మహాసముద్రం మరియు ఒక వైపు అనగా ఉత్తరాన భూభాగం వున్నందున భారతదేశం "భారత ద్వీపకల్పం" గా పిలువబడుచున్నది.
- అంగారా భూమి: టెథిస్ సముద్రానికి ఉత్తరంగా గల భూభాగాన్ని అంగారా భూమిగా పిలిచేవారు. దీనినే లారేసియా అని కూడా అందురు.
- గోండ్వానా భూమి: టెథిస్ సముద్రానికి దక్షిణంగా గల భూభాగాన్ని గోండ్వానా భూమిగా పిలిచేవారు.
- భారతదేశం గోండ్వానా భూభాగం నుండి ఏర్పడింది.
- భారతదేశంలో ముఖ్యమైన భౌగోళిక స్వరూపాలు: హిమాలయాలు, గంగా-సింధూ మైదానం, ద్వీపకల్ప పీఠభూమి, తీరప్రాంత మైదానాలు, ఎడారి ప్రాంతం, దీవులు
- హిమాలయ శ్రేణులు: హిమాద్రి(ఉన్నత హిమాలయాలు), హిమాచల్ (నిమ్న హిమాలయాలు), శివాలిక్ (బాహ్య హిమాలయాలు)
- డూన్: హిమాచల్, శివాలిక్ శ్రేణుల మధ్య గల సన్నని లోయలను "డూన్" లు అందురు. ఉదా: డెహ్రాడూన్, కోట్లీ డూన్
- అంతర్వేది (Doab): రెండు నదుల మధ్య సారవంతమైన ప్రాంతాన్ని "అంతర్వేది" అని పిలుస్తారు.
- బాబర్: శివాలిక్ పాదాల చెంత రాళ్లు, గులక రాళ్లతో కూడిన భూస్వరూపాన్ని "బాబర్" అందురు.

- **టెరాయి:** గంగా-సింధు మైదానంలో చిత్తడి ప్రాంతాన్ని "టెరాయి" అందురు.
- **భారతదేశంలో ద్వీప సమూహాలు:** అండమాన్ నికోబర్ దీవులు, లక్ష దీవులు
- **పూర్వాంచల్:** హిమాలయాల తూర్పు భాగాన్ని "పూర్వాంచల్" అందురు.
- **జీవనది:** సంవత్సరం పొడుగున ప్రవహించే నదిని "జీవ నది" అందురు.
- **కోరల్:** సముద్ర జీవరాసుల అస్థిపంజరాలతో ఏర్పడిన భూస్వరూపాన్ని "కోరల్" (ప్రవాళ భిత్తికలు) అందురు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. భారతదేశ ఉనికిని రెండు వాఖ్యాలలో రాయండి?**

i. అక్షాంశాల పరంగా, భారతదేశం ఉత్తర అర్ధగోళంలో కలదు.

ii. రేఖాంశాల పరంగా, భారతదేశం తూర్పు అర్ధగోళంలో కలదు.

iii. భారతదేశం 8 డిగ్రీల 4 నిమిషాల ఉత్తర అక్షాంశానికి, 37 డిగ్రీల 6 నిమిషాల ఉత్తర అక్షాంశానికి మధ్య విస్తరించి వున్నది.

iv. భారతదేశం 68 డిగ్రీల 7 నిమిషాల తూర్పు రేఖాంశానికి, 97 డిగ్రీల 25 నిమిషాల తూర్పు రేఖాంశానికి మధ్య విస్తరించి వున్నది

**2. భౌగోళికంగా భారతదేశం ఉన్న స్థితి శీతోష్ణస్థితులలో ఎన్నో వైవిధ్యాలకు కారణమవుతుంది.వివరించండి.**

i. ఋతుపవనాల ప్రవేశ మార్గంలో భౌగోళికంగా భారతదేశం మొదటలో వుండటం వలన భారతదేశంలో ఋతుపవన శీతోష్ణస్థితి ఏర్పడింది.

ii. దీని వలన అనేక రకాల వృక్ష, జీవ జాతులు ఏర్పడి, వివిధ రకాల పంటలు పండించడానికి అనువైన పరిస్థితులు కల్పించబడ్డాయి.

iii. హిందూ మహాసముద్రంలో భారతదేశ స్థానం వలన మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది.

iv. పొడవైన తీరప్రాంతం విదేశీ వ్యాపారానికి ఎంతగానో తోడ్పడుతుంది.

**3. ఇందిరా పాయింట్ ప్రాముఖ్యతను రాయండి.**

i. ఇందిరా పాయింట్ భారతదేశ దక్షిణాన చిట్ట చివర ప్రాంతం.

ii. ఇది నికోబార్ దీవులలో కలదు.

iii. 2004 సునామీలో ముంపునకు గురి అయ్యింది.

**4. ఆర్కిటిక్ వృత్తంలో భారతదేశం ఉందని ఊహించుకోండి. అప్పుడు మీ జీవితంలో ఏఏ తేడాలు ఉంటాయో రాయండి.**

i. ఆహారపు అలవాట్ల లలో మార్పులు వచ్చి వేడినిచ్చే పదార్థాలు ఆహారంలో ప్రధాన భాగమౌతాయి.

ii. ధరించే దుస్తులలో కూడా మార్పు వచ్చి వెచ్చదనాన్ని ఇచ్చే ఉన్ని దుస్తులను ధరిస్తాం.

iii. రవాణా కొరకు స్లెడ్జ్ కుక్కలతో కూడిన బల్లు ను ఉపయోగిస్తాం.

iv. ఇగ్లూలలో నివాసం ఏర్పాటు చేసుకోవల్సివస్తుంది.

5. ఆంధ్రప్రదేశ్ ఉనికిని రాయండి.

i. ఆంధ్రప్రదేశ్ 12 డిగ్రీల 41 నిమిషాల ఉత్తర అక్షాంశానికి, 19 డిగ్రీల 07 నిమిషాల ఉత్తర అక్షాంశానికి మధ్య విస్తరించి వున్నది.

ii. ఆంధ్రప్రదేశ్ 77 డిగ్రీల తూర్పు రేఖాంశానికి, 84 డిగ్రీల 40 నిమిషాల తూర్పు రేఖాంశానికి మధ్య విస్తరించి వున్నది.

6. భారత ప్రామాణిక కాలానికి, గ్రీనిచ్ ప్రామాణిక కాలానికి తేడాను రాయండి.

i. 82 డిగ్రీల 30 నిమిషాల తూర్పు రేఖాంశం పై కాలాన్ని భారత ప్రామాణిక కాలం (IST) అందురు.

ii. 0 డిగ్రీల రేఖాంశం పై కాలాన్ని గ్రీనిచ్ ప్రామాణిక కాలం (GMT) అందురు.

iii. భారత ప్రామాణిక కాలం, గ్రీనిచ్ ప్రామాణిక కాలం కంటే 5 ½ ముందు ఉంది.

7. పశ్చిమాన ఉన్న గుజరాత్ లో కంటే అరుణాచల్ ప్రదేశ్ లో సూర్యోదయం రెండు గంటల ముందు అవుతుంది. కానీ, గడియారాలు ఒకే సమయం చూపిస్తాయి. ఎందుకని?

i. పశ్చిమాన ఉన్న గుజరాత్ కంటే అరుణాచల్ ప్రదేశ్ 30 డిగ్రీల రేఖాంశాల మేర (30 X 4ని. = 120ని.) తూర్పున ఉండటం వలన అరుణాచల్ ప్రదేశ్ లో రెండు గంటల ముందు సూర్యోదయం అవుతుంది.

ii. ఒకే దేశంలో వివిధ రాష్ట్రాల మధ్య కాల వ్యత్యాసాన్ని నివారించడానికి, భారతదేశానికి మధ్య గుండా పోచున్న 82 డిగ్రీల 30 నిమిషాల తూర్పు రేఖాంశాన్ని భారత ప్రామాణిక రేఖాంశంగా నిర్ణయించడమైనది.

iii. 82 డిగ్రీల 30 నిమిషాల తూర్పు రేఖాంశం పై కాలాన్ని భారత ప్రామాణిక కాలం (IST) గా నిర్ణయించి, ఈ కాలాన్ని దేశ వ్యాప్తంగా అనుసరించడం జరుగుతుంది.

iv. కావున దేశంలోని అన్ని ప్రాంతాల గడియారాలు ఒకే సమయాన్ని చూపిస్తాయి.

8. దిగువ ఇచ్చిన పరిశీలనలలో అహ్మదాబాద్, ఇంఫాల్ ల సూర్యోదయ, సూర్యాస్తమయాలను తెలిపేవి ఏవి? కారణాలను వివరించండి.

| తేదీ | ప్రదేశం: ఇంఫాల్ | | ప్రదేశం: అహ్మదాబాద్ | |
|---|---|---|---|---|
| | సూర్యోదయం | సూర్యాస్తమయం | సూర్యోదయం | సూర్యాస్తమయం |
| 5 జనవరి | 05:59 | 16:37 | 07:20 | 18:05 |

**కారణాలు:**

i. అహ్మదాబాద్ కంటే ఇంఫాల్ తూర్పున ఉండటం వలన అహ్మదాబాద్ కంటే ఇంఫాల్ లో సూర్యోదయం, సూర్యాస్తమయం ముందుగా సంభవిస్తాయి.

ii. ఈ రెండు ప్రాంతాల మధ్య సుమారు 23 డిగ్రీల రేఖాంశాల మేర వ్యత్యాసం వుండటం.

**౯. భారత దేశ భూగర్భ నేపథ్యాన్ని వివరించండి.**

i. ప్రపంచ భూ భాగమంతా అంగారా భూమి (లారేసియా), గోండ్వానా భూమి అను రెండు ప్రధాన భూ ఖండాల నుండి ఏర్పడింది.

ii. భారత ద్వీపకల్పం గోండ్వానా భూ భాగం నుండి ఏర్పడింది.

iii. ౨౦౦ మిలియన్ల సంవత్సరాల క్రితం గోండ్వానా భూ భాగం ముక్కలుగా విడిపోయి భారత ద్వీపకల్పం ఏర్పడింది.

**10. భారతదేశ ఉత్తర మైదానాలు ఏర్పాటుకు దోహదపడిన హిమాలయ, ద్వీపకల్ప నదులను పేర్కొనండి.**

i. భారతదేశ ఉత్తర మైదానాలు ఏర్పాటుకు దోహదపడిన హిమాలయ నదులు-సింధు, గంగా, బ్రహ్మపుత్ర వాటి ఉపనదులు.

ii. భారతదేశ ఉత్తర మైదానాలు ఏర్పాటుకు దోహదపడిన ద్వీపకల్ప నదులు- చంబల్, ధమ్సా, బెట్వా

**11. భూస్వరూపాలు,ఎత్తులు, దేశాలను పేర్కొంటూ బ్రహ్మపుత్ర నదీమార్గం మొత్తాన్ని వర్ణించండి.**

i. బ్రహ్మపుత్ర నది టిబెట్ లో మానస సరోవరం దగ్గర కైలాస పర్వతాలలోని చెమయుంగ్ డంగ్ హిమనీనదం నుండి పుడుతుంది. తరువాత పర్వత ప్రాంతం గుండా ప్రయానిస్తూ, మైదాన ప్రాంతంలోకి ప్రవేశిస్తూ చివరిగా బంగాళాఖాతంలో కలుస్తుంది.

ii. ఇది టిబెట్, భారతదేశం, బంగ్లాదేశ్ లో ప్రవహిస్తుంది. టిబెట్ లో దీనిని సాంగ్ పో అని, భారతదేశంలో అరుణాచల్ ప్రదేశ్ లో దీనిని సియాంగ్ అనీ, దిహాంగ్ అని అంటారు.

iii. భారత దేశంలో అస్సాం లోయలోకి వచ్చినపుడు దిబంగ్, లోహిత్ అనే రెండు ఉపనదులు కలుస్తున్నాయి.

iv. ఇక్కడ నుండి దీనిని బ్రహ్మపుత్రగా పిలుస్తారు.

**ముఖ్యమైన కొండలు, లోయలు:**

- మాక్ డోక్ డింపెప్ లోయ మేఘాలయలో కలదు.
- పూర్వంచల్ పర్వతాలు - అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం
- పాట్ కాయ్ కొండలు- అరుణాచల్ ప్రదేశ్
- నాగా కొండలు- నాగాలాండ్
- మణిపురి కొండలు - మణిపూర్
- ఖాసి కొండలు — మేఘాలయ
- నీలగిరి కొండలు — తమిళనాడు
- అన్నైముడి, పళని కొండలు- తమిళనాడు
- కార్డమం కొండలు- కేరళ
- అరోయ కొండ, నల్లమల్ల, వెలికొండ, పాలకొండ, శేషాచల కొండలు- ఆంధ్రప్రదేశ్

**ఎత్తైన శిఖరాలు:**

- నీలగిరి కొండలలో — దొడబెట్ట
- దక్షిణ భారతదేశంలో — అనైముడి
- పడమటి కనుమలలో- అనైముడి
- తూర్పు కనుమలలో — అరోయ కొండ

**12. హిమాలయాల ఆవిర్భావం గురించి రాయండి.**

i. 200 మిలియన్ల ( 20 కోట్లు) సంవత్సరాల క్రితం గోండ్వానా భూ భాగంలోని ఒక భాగం వేరుపడి యురేషియా ఫలకం వైపు కదలటం వలన ఏర్పడిన సంపీడన బలాలు వలన ఈ రెండు భూ భాగాల మధ్య గల టెథిస్ సముద్ర అవక్షేపాలు ముడతలు తేరి పైకి రావటం వలన హిమాలయాలు ఆవిర్భవించాయి.

ii. అందుకే వీటిని ముడిత పర్వతాలు లేదా వళి పర్వతాలు అందురు.

**13. హిమాలయ శ్రేణులతో ఒక పట్టికను రూపొందించండి.**

హిమాలయాలు పశ్చిమాన జమ్ము కాశ్మీర్ నుండి తూర్పున అరుణాచల్ ప్రదేశ్ వరకు సుమారు 2400 కిలో మీటర్ల పొడవున మూడు శ్రేణులుగా విస్తరించి వున్నాయి.

| హిమాలయ శ్రేణి | సరాసరి ఎత్తు | ప్రాముఖ్యత |
|---|---|---|
| హిమాద్రి<br>(అత్యున్నత హిమాలయాలు) | 6100 మీటర్లు | ప్రపంచంలో ఎత్తైన శిఖరాలు ఈ శ్రేణిలో కలవు |
| హిమాచల్<br>(నిమ్న హిమాలయాలు) | 3700-4500 మీటర్లు | ఈ శ్రేణిలో సిమ్లా, ముస్సోరి, నైనిటాల్, రాణిఖేట్ వంటి వేసవి విడిది స్థావరాలు వున్నాయి. |
| శివాలిక్<br>(బాహ్య హిమాలయాలు) | 900-1100 మీటర్లు | ఇది అత్యల్ప ఎత్తు గల హిమాలయ శ్రేణి |

**గమనిక:**

- కాశ్మీర్ లోయ ( జమ్ము కాశ్మీర్), కులు, కంగ్ర లోయలు (హిమాచల్ ప్రదేశ్) హిమాచల్ శ్రేణిలో కలవు.
- పిర్ పంజాల్, మహాభారత పర్వత శ్రేణులు కూడా హిమాచల్ శ్రేణిలో కలవు.
- హిమాలయాలను నవీన ముడత పర్వతాలు లేదా అతి తరుణ ముడత పర్వతాలు అందురు.
- కోట్లి డూన్ ( జమ్ము కాశ్మీర్); డెహ్రాడూన్, పాట్లి డూన్ (ఉత్తరాఖాండ్)

**14. శివాలిక్ శ్రేణికి వివిధ ప్రాంతాలలో గల పేర్లను రాయండి.**

| రాష్ట్రం | శివాలిక్ శ్రేణికి గల పేరు |
|---|---|
| అరుణాచల్ ప్రదేశ్ | మిష్మి కొండలు |
| అస్సాం | కచార్ |
| జమ్ము కాశ్మీర్ | జమ్ము కొండలు |

15. ఇక్కడ పేర్కొన్న వాటిల్లో ఏఏ రాష్ట్రాలలో హిమాలయాలు విస్తరించి లేవు: మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, సిక్కిం, హర్యానా, పంజాబ్, ఉత్తరాంచల్.

మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానాలలో హిమాలయాలు విస్తరించి లేవు.

16. భారతీయ వ్యవసాయాన్ని హిమాలయాలు ఏ రకంగా ప్రభావితం చేస్తున్నాయి?

హిమాలయాలు దిగువ విధంగా భారతీయ వ్యవసాయాన్ని ప్రభావితం చేస్తున్నాయి.

i. చలి కాలంలో మధ్య ఆసియా నుండి వీచే చల్లని గాలుల నుండి భారతీయ వ్యవసాయాన్ని హిమాలయాలు కాపాడుతున్నాయి.

ii. సింధు, గంగా, బ్రహ్మపుత్ర వంటి జీవనదులకు జన్మనిచ్చి భారతీయ వ్యవసాయానికి సంవత్సరం పొడుగున సాగునీటి సరఫరాకు తోడ్పడుతున్నాయి.

iii. ఋతుపవనాలను అడ్డగించి భారతదేశ వ్యవసాయానికి కావలసిన వర్షపాతాన్ని కలుగజేస్తున్నాయి.

iv. హిమాలయనదులు తీసుకువచ్చిన ఒండ్రు మట్టి భారతీయ వ్యవసాయోత్పత్తికి ఎంతగానో తోడ్పడుతుంది.

17. భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు ఏవి? హిమాలయ ప్రాంత భౌగోళిక పరిస్థితులతో ద్వీపకల్ప పీఠభూమిని పోల్చండి.

భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు:

i. హిమాలయాలు

ii. గంగా – సింధు మైదానాలు

iii. ద్వీపకల్ప పీఠభూమి

iv. గొప్ప ఎడారి

v. తీర మైదానాలు

vi. దీవులు

హిమాలయాలు – ద్వీపకల్ప పీఠభూమి భౌగోళిక పరిస్థితుల పోలిక:

i. హిమాలయాలు పర్వత ప్రాంతాలు, ద్వీపకల్ప పీఠభూమి వాలు తక్కువగా వుండే పీఠభూమి ప్రాంతం.

ii. హిమాలయాలు ప్రధానంగా అవక్షేప శిలలతో ఏర్పడగా, ద్వీపకల్ప భూమి ప్రధానంగా అగ్ని శిలలతో ఏర్పడింది.

iii. హిమాలయాలు సముద్రతీరానికి దూరంగా వుండగా, ద్వీపకల్పపీఠభూమి సముద్రతీరానికి దగ్గరగా కలవు.

18. సింధునది ఉపనదులు ఏవి?

జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్

**19. గంగా నది ఉపనదులు ఏవి?**

యమున, సోన్, కోసి

**20. గంగా- సింధూ నది మైదానంలో జనసాంద్రత ఎక్కువ. కారణాలను తెలపండి.**

గంగా- సింధూ నది మైదానంలో జనసాంద్రత ఎక్కువగా ఉండటానికి కారణాలు:

i. సారవంతమైన ఒండ్రు మృత్తికలు ఉండటం.

ii. సంవత్సరం పొడువున ప్రవహించే సింధు, గంగా, బ్రహ్మపుత్ర వంటి జీవనదులు ఉండటం.

iii. న్యూఢిల్లీ, కోల్ కతా, చండీఘర్ వంటి అభివృద్ధి చెందిన నగరాలు ఉండటం.

iv. వివిధ రకాల రవాణా వ్యవస్థలు అభివృద్ధి చెందటానికి అనుకూల పరిస్థితులు ఉండటం.

**21. ఇందిరాగాంధీ కాలువ ప్రాముఖ్యతను రాయండి.**

i. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇది.

ii. దీని పొడవు 650 కిలో మీటర్లు.

iii. ఇది థార్ ఎడారికి నీళ్ల అందిస్తుంది.

**22. తూర్పు కనుమలు, పశ్చిమ కనుమల మధ్య తేడాలను రాయండి.**

| తూర్పు కనుమలు | పశ్చిమ కనుమలు |
|---|---|
| i. ఇవి తూర్పు తీరానికి సమాంతరంగా ఉన్నాయి. | i. ఇవి పశ్చిమ తీరానికి సమాంతరంగా ఉన్నాయి. |
| ii. ఇవి విచ్ఛిన్న శ్రేణులు. | ii. ఇవి అవిచ్ఛిన్న శ్రేణులు. |
| iii. వీటి సగటు ఎత్తు 900 ఎత్తు మీటర్లు. | iii. వీటి సగటు ఎత్తు 2000 మీటర్లు. |
| iv. ఎత్తైన శిఖరం అరోయ కొండ. | iv. ఎత్తైన శిఖరం అనైముడి. |

**23. తూర్పు మైదాన ప్రాంతాలు, పడమటి మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి?**

పోలికలు:

i. తూర్పు, పడమటి మైదాన ప్రాంతాలు రెండు సముద్ర తీరం వెంబడి విస్తరించి ఉన్నాయి.

తేడాలు:

| తూర్పు మైదాన ప్రాంతాలు | పడమటి మైదాన ప్రాంతాలు |
|---|---|
| i. ఇది మహానది నుంచి కావేరి డెల్టా వరకు విస్తరించి ఉన్నాయి. | i. ఇది రాణ్ ఆఫ్ కచ్ నుండి కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి. |
| ii. ఇవి చాలా సారవంతమైనవి. | ii. ఇవి తక్కువ సారవంతమైనవి. |
| iii. వీటి వెడెల్పు ఎక్కువ. | iii. వీటి వెడెల్పు తక్కువ. |
| iv. ఈ ప్రాంతంలో మహానది డెల్టా, గోదావరి డెల్టా, కృష్ణా డెల్టా, కావేరి డెల్టాలు కలవు. | iv. ఇక్కడ ఎటువంటి డెల్టాలు లేవు. |

**24. భారతదేశంలో మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు- దీనికి కారణాలు ఏమిటి?**

భారతదేశంలో మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడకపోవటానికి కారణాలు:

i. మైదాన ప్రాంతాలులో సారవంతమైన ఒండ్రు మృత్తికలు ఉండటం. కానీ పీఠభూమి ప్రాంతాలలో సారం తక్కువ గల ఎర్ర నేలలు మాత్రమే ఉండటం.

ii. మైదాన ప్రాంతాలలో జీవనదులు ప్రవహించగా, పీఠభూమి ప్రాంతాలలో వర్షాధార నదులు మాత్రమే ప్రవహిస్తున్నాయి.

iii. మైదాన ప్రాంతాలతో పోల్చితే పీఠభూమి ప్రాంతం ఎక్కువుగా వర్షచ్ఛాయ ప్రాంతంలో ఉండటం.

iv. పీఠభూమి ప్రాంతాలతో పోల్చితే మైదాన ప్రాంతాలు అభివృద్ధి చెందిన నీటిపారుదల వ్యవస్థను కలిగి ఉండటం.

**25. భారతదేశ దీవుల సమూహాలను గూర్చి వివరించండి.**

భారతదేశ దీవులు రెండు సమూహాలుగా విస్తరించియున్నాయి.

i. అండమాన్ నికోబార్ దీవులు: ఇవి బంగాళాఖాతంలో కలవు. ఇవి అగ్ని పర్వత విస్ఫోటనం వలన ఏర్పడ్డాయి.

ii. లక్షదీవులు: ఇవి అరేబియా సముద్రంలో కలవు. ఇవి ప్రవాళ బిత్తికల నుండి ఏర్పడ్డాయి.

# పాఠం 2 అభివృద్ధి భావనలు

- **అభివృద్ధి:** ఉత్పత్తిలో పెరుగుదలతో పాటు, సంస్థాగతమైన మార్పులతో కూడుకున్న ప్రక్రియను అభివృద్ధి అందురు. ఇది సంక్లిష్టమైన ప్రక్రియ.
- **ముఖ్య అభివృద్ధి భావనలు:**
  1. వేరు వేరు వ్యక్తులు వేరు వేరు అభివృద్ధి లక్ష్యాలను కలిగి వుంటారు. ఉదా: రాము అనే విద్యార్థి అభివృద్ధి లక్ష్యం మంచి మార్కులను సంపాదించటం కావచ్చు, సీత అనే నిరుద్యోగి అభివృద్ధి లక్ష్యం ఉద్యోగాన్ని సంపాదించటం కావచ్చు.
  2. ఒకరికి అభివృద్ధి అయినది వేరొకరికి అభివృద్ధి కాక పోవచ్చు, వినాశనం కూడా కావచ్చు. ఉదా: భోగాపురం విమానాశ్రయ నిర్మాణాన్ని అభివృద్ధిగా భావించి ప్రభుత్వం చేపట్టగా, భోగాపురం స్థానిక ప్రజలు దానిని అనాభివృద్ధిగా భావించి వ్యతిరేకించటం.
- **ఆదాయం కాక ఇతర లక్ష్యాలు:** సమానత, స్వేచ్ఛ, భద్రత, ఇతరుల నుండి గౌరవం పొందటం.
- **అభివృద్ధి కొలమానాలు:** జాతీయాదాయం, తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచిక.
- **జాతీయాదాయం:** ఒక దేశం, ఒక సంవత్సర కాలంలో సంపాదించిన మొత్తం ఆదాయాన్ని "జాతీయాదాయం" అందురు.
- **తలసరి ఆదాయం:** ఒక దేశ జాతీయాదాయాన్ని ఆ దేశ జనాభాచే భాగించగా వచ్చే విలువను "తలసరి ఆదాయం" లేదా సగటు ఆదాయం అందురు.
- **మానవాభివృద్ధి:** ఆదాయంతో పాటు ప్రజల ఆరోగ్య, విద్యా విషయాలలో అభివృద్ధి జరగటాన్ని "మానవాభివృద్ధి" అందురు.
- **HDI :** Human Development Index (మానవాభివృద్ధి సూచిక)
- **HDR:** Human Development Report (మానవాభివృద్ధి నివేదిక)
- **UNDP:** United Nations Development Programme (ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం)
- **ప్రజాసదుపాయాలు:** ప్రభుత్వం చేత కల్పించబడి, ప్రజలందరు ఉపయోగించుకోవటానికి అవకాశం ఉండే సౌకర్యాలను "ప్రజా సదుపాయాలు" అందురు.
- **విద్య, ఆరోగ్య సూచికలు:** నికరు హాజరు శాతం, అక్షరాశ్యత అనునవి విద్యా సూచికలు కాగా, శిశుమరణాల రేటు, ఆయుఃప్రమాణం అనునవి ఆరోగ్య సూచికలు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

1. మానవాభివృద్ధి చరిత్ర పరిణామ క్రమాన్ని రాయండి.

   i. మానవుడు వేట సేకరణ పై ఆధారపడటం 2,00,000 సంవత్సరాలు క్రితం ప్రారంభం.

   ii. మానవుడు వ్యవసాయం ప్రారంభించి 12,000 సంవత్సరాలు అయింది.

   iii. పారిశ్రామికీకరణ మొదలై 400 సంవత్సరాలైంది.

2. విభిన్న వ్యక్తులకు అభివృద్ధి పట్ల విభిన్న భావనలు ఎందుకుంటాయి? కింది ఇచ్చిన వివరణల్లో ఏది ముఖ్యమైనది, ఎందుకు?

   అ. వ్యక్తులు వేరు కాబట్టి, ఆ. వ్యక్తులు జీవన పరిస్థితులు వేరు కాబట్టి.

   వ్యక్తులు జీవన పరిస్థితులు వేరు కాబట్టి వారు అభివృద్ధి పట్ల విభిన్న భావనలను కలిగియుంటారు. ఉదాహరణకు గ్రామీణ నేపధ్యం ఉన్నవారు అభివృద్ధి పట్ల భావనకు, పట్టణ నేపధ్యం వారి అభివృద్ధి పట్ల భావన భిన్నంగా వుంటుంది.

3. కింది రెండు వాక్యాల అర్ధం ఒకటేనా? మీ సమాధానాన్ని ఎలా సమర్ధించుకుంటారు?

   అ. ప్రజల అభివృద్ధి లక్ష్యాలు వేరు వేరుగా ఉంటాయి.

   ఆ. ప్రజల అభివృద్ధి లక్ష్యాలు పరస్పర విరుద్ధంగా ఉంటాయి.

   i. ప్రశ్నలో ఇచ్చిన రెండు వాక్యాల అర్ధం ఒకటి కాదు.

   ii. ప్రజలు అభివృద్ధి లక్ష్యాలు వేరు వేరుగా ఉంటాయి అంటే వేరు వేరు వ్యక్తులు వేరు వేరు అభివృద్ధి లక్ష్యాలను కలిగి ఉంటారు అని అర్ధం. ఉదాహరణకు ఒక నిరుద్యోగి అభివృద్ధి లక్ష్యం ఉద్యోగం పొందటం కాగా, ఒక రైతు అభివృద్ధి లక్ష్యం పంటలు బాగా పండటం కావచ్చు.

   iii. ప్రజలు అభివృద్ధి లక్ష్యాలు పరస్పరం విరుద్ధంగా వుంటాయి అనగా ఒకే అంశం ఒకరికి దృష్టిలో అభివృద్ధి కావచ్చు, వేరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు. ఉదాహరణకు కుడంకుళం అణు విద్యుత్ కేంద్ర నిర్మాణాన్ని ప్రభుత్వం అభివృద్ధిగా భావించగా, స్థానిక ప్రజలు అనాభివృద్ధిగా భావించి వ్యతిరేకించారు.

4. పోలికకు సగటును ఉపయోగించే మూడు ఉదాహరణలు ఇవ్వండి.

   i. తరగతిలోని విద్యార్ధుల అందరి మార్కులను కలిపి, ఆ తరగతి విద్యార్ధుల సంఖ్యచే భాగించి తరగతి సగటు మార్కులను తెలుసుకొని, వేరొక తరగతి సగటు మార్కులతో పోల్చటం.

   ii. ఒక కుటుంబ సగటు ఆదాయాన్ని వేరొక కుటుంబ సగటు ఆదాయంతో పోల్చటం.

   iii. ఒక రాష్ట్ర సగటు ఆదాయాన్ని, వేరొక రాష్ట్ర సగటు ఆదాయంతో పోల్చటం.

5. అభివృద్ధికి సగటు ఆదాయం ముఖ్యమైన ప్రామాణికమని ఎందుకంటున్నారు? వివరించండి.

   సగటు ఆదాయంలో ఆదాయంతో పాటు, జన సంఖ్యను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. కావున జాతీయాదాయంతో పోల్చితే సగటు ఆదాయం అభివృద్ధికి ముఖ్య ప్రామాణికంగా భావించవచ్చు.

6. కొంత కాలంగా ఒక దేశ సగటు ఆదాయం పెరుగుతుందని గణాంకాలు చెబుతున్నాయని అనుకుందాం. సమాజంలో అన్ని వర్గాల ప్రజల జీవితం మెరుగయ్యిందని దీని ఆధారంగా చెప్పగలమా? మీ జవాబుకు ఒక ఉదాహరణ ఇవ్వండి.

కొంత కాలంగా ఒక దేశ సగటు ఆదాయం పెరుగుతుందని సూచించినప్పటికీ, సమాజంలో అన్ని వర్గాల ప్రజల జీవితం మెరుగయ్యిందని చెప్పలేము. ఉదాహరణకు దిగువ పేర్కొన్న ఐదుగురు ప్రజలు గల "ఎ" అనే దేశం సగటు ఆదాయం గత కొద్ది కాలంగా పెరుగుచున్నప్పట్టికి అన్ని వర్గాల జీవితం మెరుగు పడలేదని దిగువ పట్టిక ద్వారా తెలుస్తుంది.

| సంవత్సరం | ప్రజల ఆదాయం రూపాయులలో | | | | | సగటు ఆదాయం |
|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | |
| 2016-17 | 500 | 600 | 500 | 700 | 40000 | 8460 |
| 2017-18 | 600 | 700 | 500 | 700 | 50000 | 10500 |
| 2018-19 | 600 | 700 | 600 | 700 | 60000 | 12520 |

7. ప్రపంచ అభివృద్ధి నివేదిక 2012 ప్రకారం తలసరి ఆదాయం ప్రకారం దేశాల వర్గీకరణను రాయండి.

i. ధనిక దేశాలు: 12600 అమెరికన్ డాలర్లు లేదా అంత కంటే ఎక్కువ తలసరి ఆదాయం గల దేశాలు.

ii. మధ్య ఆదాయ దేశాలు: 1035 అమెరికన్ డాలర్లు నుండి 12599 అమెరికన్ డాలర్లు వరకు తలసరి ఆదాయం గల దేశాలు.

iii. తక్కువ ఆదాయ దేశాలు: 1035 అమెరికన్ డాలర్లు కంటే తక్కువ తలసరి ఆదాయం గల దేశాలు.

8. అభివృద్ధి చెందిన దేశంగా మారటానికి మీకు గల ఆలోచన ప్రకారం ఏం చెయ్యాలో లేదా ఏం సాధించాలో ఒక పేరాలో రాయండి.

i. నాణ్యమైన విద్యా సౌకర్యాలను కల్పించి, అక్షరాస్యత శాతాన్ని పెంచాలి.

ii. నాణ్యమైన ఆరోగ్య సౌకర్యాలను కల్పించి, మానవ వనరులు అభివృద్ధికి తోడ్పడాలి.

iii. రవాణా సౌకర్యాలను అభివృద్ధి పరచాలి.

iv. వ్యవసాయ రంగ అభివృద్ధికి నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలి.

v. అన్ని ప్రాంతాలలో పరిశ్రమలను ఏర్పాటు చేసి, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి తోడ్పడాలి.

9. వ్యక్తులుగా సమకూర్చుకోవటం కంటే సామూహికంగా వస్తువులను, సేవలను సమకూర్చుకోవటానికి తక్కువ ఖర్చు అయ్యే ఉదాహరణలను పేర్కొనండి.

i. దేశ ప్రజల రక్షణకు ప్రభుత్వం రక్షక దళాలను ఏర్పాటుచేయటం.

ii. ఒక గ్రామంలో గ్రామస్థులు అందరు కలిపి తమ పిల్లలకు కావలసిన గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసుకోవటం.

iii. ఒక నివాస గృహ సముదాయానికి సెక్యూరిటీ గార్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవటం.

పైన పేర్కొన్న సౌకర్యాలు వ్యక్తిగతంగా ఏర్పాటుచేసుకుంటే ఎక్కువ ఖర్చు అవుతుంది.

10. ఆరోగ్యం, విద్యపై ప్రభుత్వం ఖర్చుపెట్టే డబ్బుపైనే మెరుగైన సేవలు అందుబాటులో ఉండటం ఆధారపడి ఉందా? ఇంకా ఏయే అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి?

ఆరోగ్యం, విద్యపై ప్రభుత్వం ఖర్చుపెట్టే డబ్బు పైనే కాకుండా దిగువ అనేక అంశాలు మెరుగైన సేవలు అందుబాటులో ఉండటాన్ని ప్రధాన పాత్ర పోషిస్తాయి.

i. ప్రభుత్వం ఖర్చుపెట్టిన డబ్బు సక్రమ వినియోగం.
ii. ఆరోగ్య, విద్యా సౌకర్యాలను చిత్తశుద్ధితో అమలు చేయటం.
iii. ప్రజలు ఆయా పథకాలను వినియోగించుకోవటం.

11. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లలోని గ్రామీణ ప్రాంతంలోని కుటుంబం 2009-10 లో చౌకధరల దుకాణాల నుంచి తమకు అవసరమైన దాంట్లో 53 శాతం, 33 శాతం కొనుక్కున్నాయి. మిగిలిన బియ్యం బజారు నుంచి కొనుక్కుంటారు. పశ్చిమ బెంగాల్, అస్సాంలలో 11 శాతం, 6 శాతం బియ్యం మాత్రమే పౌరసరఫరా దుకాణాలనుంచి కొనుక్కుంటున్నాయి. ఏ రాష్ట్ర ప్రజలు మెరుగ్గా వున్నారు? ఎందుకు?

i. ఇచ్చిన సమాచారం బట్టి పశ్చిమ బెంగాల్, అస్సాం ప్రజలు మెరుగ్గా వున్నారని భావించవచ్చు.
ii. ఎందుకంటే ఆయా రాష్ట్రాలలో ప్రజలు ఎక్కువ మంది బయట బజారు నుండి కొనుక్కుంటున్నారు. అనగా వారు దారిద్ర్య రేఖకు ఎగువన వున్నారని తెలుస్తుంది.

12. వివిధ దేశాలను వర్గీకరించటంలో ప్రపంచ బ్యాంకు ఉపయోగించే ముఖ్యమైన ప్రామాణికాలు ఏమిటి? పై ప్రామాణికాలలో ఏమైనా పరిమితులు ఉంటే వాటిని పేర్కొనండి.

i. వివిధ దేశాలను వర్గీకరించటానికి ప్రపంచ బ్యాంకు ఉపయోగించిన ప్రామాణికం- తలసరి ఆదాయం లేదా సగటు ఆదాయం.
ii. తలసరి ఆదాయం ప్రామాణికంగా ఉపయోగించటం పై పరిమితులు కలవు. తలసరి ఆదాయం కేవలం ప్రజల సగటు ఆదాయాన్ని మాత్రమే తెలుపుతుంది కానీ అది ప్రజల మధ్య ఏ విధంగా పంపిణీ చేయబడిందో తెలపదు.

13. ప్రతి సామాజిక అంశం వెనుక ఒకటి కాక అనేక కారణాలు ఉంటాయి. ఇక్కడ కూడా అది వర్తిస్తుంది. మీ అభిప్రాయంలో హిమాచల్ ప్రదేశ్ లో ఏ ఏ అంశాలు పాఠశాల విద్యకు దోహదం చేసాయి?

హిమాచల్ ప్రదేశ్ లో దిగువ అంశాలు పాఠశాల విద్యకు దోహదం చేసాయి.

i. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం, అక్కడి ప్రజలు విద్యపై ఎంతో ఆసక్తి చూపటం.
ii. పాఠశాలలు తెరిచి చాలా వరకు విద్య ఉచితంగా ఉండేలా లేదా తల్లిదండ్రులకు నామమాత్రపు ఖర్చు అయ్యేలా ప్రభుత్వం చూడటం.

iii. పాఠశాలలో ఉపాధ్యాయులు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి కనీస సదుపాయాలు ఉండేలా ప్రభుత్వం ఏర్పాటు చేయటం.

iv. ఆడపిల్లల పట్ల అంత వివక్షతను తల్లిదండ్రులు చూపకపోవటం.

**14. అభివృద్ధిని కొలవటానికి ప్రపంచ బ్యాంకు ఉపయోగించే ప్రామాణికాలకూ ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ఉపయోగించే వాటికీ తేడా ఏమిటి?**

| ప్రపంచ బ్యాంకు | ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం |
|---|---|
| i. అభివృద్ధిని కొలవటానికి ప్రపంచ బ్యాంకు తలసరి ఆదాయాన్ని ప్రామాణికంగా ఉపయోగించింది.<br>ii. ఇది కేవలం సగటు ఆదాయాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంది. | i. అభివృద్ధిని కొలవటానికి ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం వారు మానవాభివృద్ధి సూచికను ప్రామాణికంగా ఉపయోగించింది.<br>ii. ఇది సగటు ఆదాయంతో పాటు విద్య, ఆయుఃప్రమాణాన్ని కూడా పరిగణలోకి తీసుకుంది. |

**15. మానవాభివృద్ధిని కొలవటానికి మీ దృష్టిలో ఇంకా ఏ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి?**

మానవాభివృద్ధిని కొలవటానికి ఇంకా దిగువ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి

i. విద్యా, ఆరోగ్య సదుపాయాల నాణ్యత.

ii. ప్రజల సంతోష స్థాయి.

**16. సగటును ఎందుకు ఉపయోగిస్తాం? దీనిని ఉపయోగించటంలో ఏమైనా పరిమితులు ఉన్నాయా? అభివృద్ధికి సంబంధించి మీ సొంత ఉదాహరణను తీసుకొని దీనిని వివరించండి.**

i. వివిధ దేశాలను కాని, రాష్ట్రాలను కాని, ఇతర అంశాలను కానీ పోల్చటానికి సగటున ఉపయోగిస్తాం.

ii. సగటును ఉపయోగించటంలో పరిమితులు కలవు. ఇది కేవలం సరాసరి విలువను మాత్రమే చూపుతుంది తప్పా, ఆ విలువ ప్రజల మధ్య ఏ విధంగా పంపిణి కాబడిందో చూపదు.

iii. ఉదాహరణకు దిగువ పేర్కొన్న ఐదుగురు ప్రజలు గల "ఎ" అనే దేశం సగటు ఆదాయం గత కొద్ది కాలంగా పెరుగుచున్నప్పటికి అన్ని వర్గాల జీవితం మెరుగు పడలేదని దిగువ పట్టిక ద్వారా తెలుస్తుంది.

| సంవత్సరం | ప్రజల ఆదాయం రూపాయులలో | | | | | సగటు ఆదాయం |
|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | |
| 2016-17 | 500 | 600 | 500 | 700 | 40000 | 8460 |
| 2017-18 | 600 | 700 | 500 | 700 | 50000 | 10500 |
| 2018-19 | 600 | 700 | 600 | 700 | 60000 | 12520 |

17. హిమాచల్ ప్రదేశ్ లో తలసరి ఆదాయం తక్కువ ఉన్నప్పటికీ పంజాబ్ కంటే మానవ అభివృద్ధి సూచికలో ముందుండటం అన్న వాస్తవం నేపథ్యంలో ఆదాయం యొక్క ప్రాముఖ్యత గురించి ఎటువంటి నిర్ధారణలు చేయవచ్చు?

i. ఆదాయం అనేది మానవాభివృద్ధిని పెంచటానికి తోడ్పడే ఒక కారకం మాత్రమే.

ii. ఆదాయంతో పాటు ప్రభుత్వ పనితీరు, చిత్తశుద్ధి, ప్రణాళికలు కూడా మానవాభివృద్ధిలో ముఖ్య పాత్రను పోషిస్తాయి.

18. హిమాచల్ ప్రదేశ్ లో తలసరి ఆదాయం ఎంత? అధిక ఆదాయం ఉన్నప్పుడు పిల్లల్ని బడికి పంపటం తల్లిదండ్రులకు తేలిక అవుతుందా? హిమాచల్ ప్రదేశ్ లో ప్రభుత్వం పాఠశాలలు నడపటం ఎందుకు అవసరమయ్యింది?

i. 2012 సంవత్సరంలో హిమాచల్ ప్రదేశ్ తలసరి ఆదాయం 74000 రూపాయలు.

ii. అధిక ఆదాయం ఉన్నప్పుడు పిల్లల్ని బడికి పంపటం తల్లిదండ్రులకు తేలిక అవుతుందని నేను భావిస్తున్నాను.

iii. స్వాతంత్ర్యం వచ్చినప్పటికి హిమాచల్ ప్రదేశ్ లో విద్యా స్థాయి తక్కువగా ఉండటం, కొండ ప్రాంతం కావటం వలన ప్రభుత్వం పాఠశాలలను నడపటం అవసరమయ్యింది.

19. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఎందుకు ఇస్తారు?

అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వటానికి కారణాలు:

i. భద్రతా కారణాల రీత్యా అమ్మాయిలను ఉన్నత చదువుల కోసం దూరప్రాంతాలకు పంపించలేకపోవటం.

ii. తమ ముసలితనంలో అబ్బాయిలే తమను బాగా చూసుకుంటారని భ్రమపడటం.

iii. అమ్మాయిలతో పోల్చితే, అబ్బాయిల చదువు ముఖ్యమని భావించటం.

iv. అమ్మాయిలు వివాహం తరువాత ఎలాగు అత్తవారి కుటుంబానికే ఉపయోగపడతారని అనుకోవటం.

20. ఆడవాళ్లు ఇంటి బయటి పని చెయ్యటానికి, లింగ వివక్షతకు మధ్య గల సంబంధం ఏమిటి?

i. ఆడవాళ్లు బయటి పని చెయ్యటానికి, లింగ వివక్షతకు విలోమ సంబంధం కలదని చెప్పవచ్చు.

ii. బయట పని చేసే ఆడవాళ్లు సంఖ్య పెరిగితే, లింగ వివక్షత తగ్గుతుంది. తగ్గితే లింగ వివక్షత పెరుగుతుంది.

iii. ఉదాహరణకు హిమాచల్ ప్రదేశ్ లో ఆడవాళ్లు బయట పని చెయ్యటం పెరగటం వలన అక్కడ లింగ వివక్షత తక్కువుగా వుంది.

21. 6 - 14సంవత్సరాల బాలలకు ఉచిత విద్యకు హక్కు ఉందని విద్యాహక్కు చట్టం తెలుపుతుంది. మీకు తెలిసిన దాన్ని బట్టి బాలలకు, మానవాభివృద్ధికి ఈ చట్టం ఎలాంటి ప్రాధాన్యత కలిగి ఉందో వివరించండి.

విద్యాహక్కు చట్టం బాలలకు, మానవాభివృద్ధికి దిగువ విధంగా ప్రాధాన్యతను కలిగి ఉంది.

i. ఈ చట్టం స్థానికంగా పాఠశాలలను ఏర్పటుచేయాలని తెలుపుతుంది. దీని వలన మారుమూల ప్రాంతాల వారికి కూడా విద్యా సదుపాయాలు అందుబాటులోకి వచ్చి మానవాభివృద్ధి పెరిగే అవకాశం ఏర్పరిచింది.

ii. సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని ఈ చట్టం నిర్ధేశిస్తుంది. దీని వలన మానవ వనరుల నాణ్యత పెరుగుతుంది.

# పాఠం 3 ఉత్పత్తి, ఉపాధి

- ఉత్పత్తి: ఏదైన ఒక వస్తువునకు ప్రయోజనాన్ని కలిగించే ప్రక్రియను "ఉత్పత్తి" అందురు.
- ఉపాధి: ఆదాయాన్ని ఇచ్చే ఉత్పత్తి ప్రక్రియలో పని కలిగియుండటాన్ని "ఉపాధి" గా చెప్పవచ్చు.
- ఆర్థిక వ్యవస్థలోని రంగాలు: వ్యవసాయ రంగం (ప్రాథమిక రంగం), పారిశ్రామిక రంగం (ద్వితీయ రంగం), సేవా రంగం (తృతీయ రంగం)
- వ్యవసాయ రంగం: వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, అటవీ, గనులకు సంబంధించిన పనులను వ్యవసాయ రంగంగా పిలుస్తాము. ఈ రంగం ఉత్పత్తి ప్రక్రియలో ప్రకృతి ప్రధాన పాత్రను పోషిస్తుంది.
- పారిశ్రామిక రంగం: యంత్రాలు, యంత్రపరికరాలను ఉపయోగించి వస్తువులను ఉత్పత్తి చేసే రంగాన్ని పారిశ్రామిక రంగం అందురు.
- సేవా రంగం: కంటికి కనిపించని సేవలను ఉత్పత్తి చేసే రంగాన్ని సేవా రంగం.
- GDP: Gross Domestic Product ( స్థూల దేశీయ ఉత్పత్తి).
- స్థూల దేశీయోత్పత్తి: ఒక సంవత్సర కాలంలో ఒక దేశంలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తుసేవల విలువను స్థూల దేశీయోత్పత్తి అందురు.
- ఒకే వస్తువును రెండు లేదా అంత కంటే ఎక్కువ సార్లు లెక్కకట్టడాన్ని నివారించడానికి స్థూల దేశీయోత్పత్తి లెక్కింపులో అంతిమ వస్తుసేవలను మాత్రమే తీసుకోవడం జరుగుతుంది.
- వ్యవస్థీకృత రంగం: ఉత్పత్తి, ఉపాధి క్రమ పద్ధతిలో గల రంగాన్ని వ్యవస్థీకృత రంగం అందురు. ఈ రంగంలో పని చేసే వారికి వేతనంతో కూడిన సెలవులు ఉంటాయి. ఆరోగ్య, ఉద్యోగ భద్రత ఉంటుంది.
- అవ్యవస్థీకృత రంగం: ఉత్పత్తి, ఉపాధి క్రమ పద్ధతిలో లేని రంగాన్ని అవ్యవస్థీకృత రంగం అందురు. ఈ రంగంలో పని చేసే వారికి వేతనంతో కూడిన సెలవులు ఉండవు. ఆరోగ్య, ఉద్యోగ భద్రత ఉండదు.
- అంతిమ వస్తువులు: వినియోగదారుడు ప్రత్యక్షంగా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉండే వస్తువులను అంతిమ వస్తువులు అందురు. ఉదా: కారు, పుస్తకం
- మాధ్యమిక వస్తువులు: వేరొక వస్తువు ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించే వస్తువులను మాధ్యమిక వస్తువులు అందురు. ఉదా: టైర్, ఇడ్లి పిండి.

1. బ్రాకెట్టులో ఇచ్చిన వాటి నుంచి సరైన వాటితో ఖాళీలు పూరించండి.

i. ఉత్పత్తితో సమానంగా సేవారంగంలో ఉపాధి పెరగలేదు ( పెరిగింది/ పెరగలేదు)

ii. సేవా రంగంలోని కార్మికులు వస్తువులను ఉత్పత్తి చెయ్యరు. ( సేవా / వ్యవసాయం)

iii. వ్యవస్థీకృత రంగంలోని అధిక శాతం కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంది. ( వ్యవస్థీకృత / అవ్యవస్థీకృత)

iv. భారతదేశంలోని కార్మికులలో ఎక్కువ శాతం అవ్యవస్థీకృత రంగంలో పని చేస్తున్నారు. ( ఎక్కువ / తక్కువ)

v. పత్తి సహజ ఉత్పత్తి, గుడ్డ పారిశ్రామిక ఉత్పత్తి. ( సహజ / పారిశ్రామిక)

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

2. వేరుగా ఉన్నదానిని గుర్తించండి, కారణాలను చెప్పండి.

i. టీచరు, డాక్టరు, కూరగాయలు అమ్మే వ్యక్తి, న్యాయవాది.

పై వాటిలో వేరుగా ఉన్నది- కూరగాయలు అమ్మే వ్యక్తి. ఎందుకంటే ఇది ఒక్కటే వ్యవసాయ రంగానికి చెందగా, మిగతా మూడు సేవా రంగానికి చెందినవి.

ii. పోస్టుమాన్, చెప్పులుకుట్టే వ్యక్తి, సైనికుడు, పోలీసు కానిస్టేబుల్.

పై వాటిలో వేరుగా వున్నది- చెప్పులుకుట్టే వ్యక్తి. ఎందుకంటే ఇది ఒక్కటే పారిశ్రామిక రంగానికి చెందగా, మిగతా మూడు సేవా రంగానికి చెందినవి.

3. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించటం ఉపయోగకరమేనా? ఎందుకో వివరించండి.

i. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించటం ఉపయోగకరమేనని నేను భావిస్తున్నాను.

ii. ఏఏ రంగం ఎంత విలువైన ఉత్పత్తులను చేస్తుంది. స్థూల జాతీయోత్పత్తిలో వివిధ రంగాల వాటాను తెలుసుకోవచ్చు

iii. ఏఏ రంగం ఎంతమందికి జీవనోపాధికల్పన చేస్తుందనే విషయం తెలుస్తుంది.

iv. ఏ ఏ రంగాలు వెనుకబడి వున్నాయో తెలుసుకొని, వాటి అభివృద్ధికి తగిన ప్రణాళికలను వేసి కృషిచేయవచ్చు.

v. పారిశ్రామిక రంగం పనితీరు, పురోగతి మరియు అభివృద్ధి అవకాశాలను, ఉపాధి కల్పన సామర్థ్యాలను అంచనా వేయగల్గుతాము.

vi. 'ఉద్యోగుల బదిలీ' ఏఏ రంగంల నుండి తరలిపోతున్నాయి. సేవారంగంలో సృష్టించబడిన నూతన వృత్తులను గురించి అవగతం అవుతుంది.

4. ప్రతి రంగంలో స్థూల జాతీయోత్పత్తి లోనూ, ఉపాధిలోనూ దృష్టి ఎందుకు కేంద్రీకరించాలి? ఇంకా పరిశీలించాల్సిన ఇతర అంశాలు ఏమైనా ఉన్నాయా? వివరించండి.

i. ఆర్థిక వ్యవస్థలోని మూడు రంగాలలో కూడా స్థూల జాతీయోత్పత్తిలోనూ, ఉపాధిలోనూ దృష్టి కేంద్రీకరించటం జరిగింది.

ii. ఎందుకంటే ఆర్థిక వ్యవస్థ నిర్మాణం ఎంత ఉత్పత్తి ఎంత చేయబడింది, ఉపాధి ఎంత కల్పించబడింది అనే దానిపైనే ఆధారపడి ఉంది.

iii. ఉత్పత్తి, ఉపాధి కాకుండా ఇంకా పరిశీలించవలసిన అంశాలు ఆయా రంగాలలో కల్పించబడిన సదుపాయాలు, ఉత్పాదకత మొదలగునవి.

**5. సేవారంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది.? కొన్ని ఉదాహరణలతో వివరించండి.**

సేవారంగం ఇతర రంగాలు అయిన వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు కంటే దిగువ విధంగా భిన్నమైనది.

i. సేవారంగం కంటికి కనిపించని సేవలను ఉత్పత్తి చేయగా, మిగత రెండు రంగాలు కంటికి కనిపించే వస్తువులను ఉత్పత్తి చేస్తున్నాయి.

ii. ఉదాహరణకు వ్యవసాయరంగం కంటికి కనిపించే వివిధ ఆహార ధాన్యాలను పండించగా, ఆ ఆహార ధాన్యాలను ఇతర ప్రాంతాలకు తరలించటానికి కావలసిన కంటికి కనిపించని రవాణా సేవను సేవారంగం అందిస్తుంది.

iii. అదే విధంగా పారిశ్రామిక రంగం కంటికి కనిపించే వివిధ వస్తువులను తయారుచేయగా, వాటికి కావలసిన మార్కెటింగ్ సేవను సేవారంగం అందిస్తుంది.

**6. 'అల్ప ఉపాధి' అంటే ఏమిటి? పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఒక్కొక్క ఉదాహరణతో వివరించండి?**

i. ఒక వ్యక్తికి తన పూర్తి శక్తి మేరకు పని లభించకపోవటాన్ని అల్ప ఉపాధి అందురు. దీనినే ప్రచ్ఛన్న నిరుద్యోగిత అని కూడా పిలుస్తారు.

ii. గ్రామీణ ప్రాంతంలో ఐదుగురు అవసరమైన ఒక వ్యవసాయక పనిలో పది మంది పనిచేసి, ఆ పనిని ఒక పూటలో పూర్తిచేసి రెండవ పూట ఖాళీగా వుండటం.

iii. పట్టణ ప్రాంతంలో బిటెక్ చేసిన ఒక యువకుడు సైకిల్ షాపులో పనిచేయటం.

**7. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు కూలీ, భద్రత, వైద్యం మొదలైన అంశాలలో రక్షణ కావాలి. వివరించండి.**

i. దేశంలో 92% కార్మికులు అవ్యవస్థీకృక రంగంలో పనిచేస్తున్నారు. అవ్యవస్థీకృత రంగంలో సంస్థలు సాధారణంగా ప్రభుత్వ నియంత్రణలో ఉండవు.

ii. అవ్యవస్తీకృత రంగంలో ఉద్యోగులకు జీతాలు తక్కువ, భద్రత ఉండదు. ఎక్కువ పనికి ఎక్కువ వేతనం, ఆర్జిత సెలవులు, అనారోగ్యం సెలవులు ఉండవు.

iii. ఏ కారణం లేకుండానే ఉద్యోగస్తులను మానుకోమన వచ్చును. పని తక్కువగా ఉండే కొన్ని కాలాల్లో కొంత మందిని పని మాన్పించ వచ్చును.

కనుక, ఆర్థిక, సామాజికాభివృద్ధికి అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు రక్షణ, మద్దతు అవసరం

# పాఠం 4 భారతదేశ శీతోష్ణస్థితి

- **వాతావరణం:** ఒక ప్రాంతంలో, ఒక నిర్దిష్ట కాలంలోని వాతావరణ పరిస్థితులను "వాతావరణం" (వెదర్) అందురు. ఇవి తక్కువ సమయంలో కూడా మారుతూ ఉంటాయి.
- **శీతోష్ణస్థితి:** ఒక విశాల ప్రాంతంలో కొన్ని సంవత్సరాల పాటు ఒక క్రమాన్ని కనపరిచే వాతావరణ పరిస్థితులను "శీతోష్ణస్థితి" అందురు. ఇది సుమారు ముప్పై సంవత్సరాల కాలానికి సంబంధించినది. ఇది సంవత్సరానికి సంవత్సరానికి మారదు.
- **వాతావరణస్థితి/ శీతోష్ణస్థితి అంశాలు:** ఉష్ణోగ్రత, వర్షపాతం, పీడనం, గాలిలో తేమ.
- **క్లైమో గ్రాఫ్:** శీతోష్ణస్థితి అంశాలు అయిన ఉష్ణోగ్రత, వర్షపాతాలను చూపు పటాలను "క్లైమో గ్రాఫ్" లు అందురు.
- **శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే కారకాలు:** అక్షాంశం లేదా భూమధ్య రేఖ నుండి దూరం, భూమికి నీటికి గల సంబంధం, భౌగోళిక స్వరూపం, వాతవరణంలోని ఉపరితల గాలి ప్రసరణ.
- **జెట్ ప్రవాహం:** నేల నుంచి 12000 మీటర్ల ఎత్తులో వీచే ఉపరితల వాయు ప్రవహాలను "జెట్ ప్రవాహాలు" అందురు.
- **భారతదేశ కాలాలు:** శీతాకాలం, వేసవి కాలం, నైరుతి ఋతుపవన కాలం, తిరోగమన ఋతుపవన కాలం
- **ఋతుపవనాలు:** కాలాన్ని బట్టి వీచే పవనాల ను "ఋతు పవనాలు" అందురు.
- **AGW :** Anthropogenic Global Warming (మానవ ప్రేరిత భూగోళం వేడెక్కటం)
- **హరిత గృహ వాయువులు:** కార్బన్ డై అక్సైడ్, మీథేన్
- **IPCC:** Inter governmental Panel on Climate Change ( శీతోష్ణస్థితి మార్పుపై అంతర ప్రభుత్వ సంఘం.
- **భూగోళం వేడెక్కటం:** భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగటాన్ని భూగోళం వేడెక్కటం అందురు.
- **భూగోళం వేడెక్కటానికి కారణమైన మానవ చర్యలు:** అడవులను నరకటం, వాహనాలను అధికంగా ఉపయోగించటం, శీతలీకరణ పరికరాలను వాడటం, బొగ్గును మండించటం.
- **భూగోళం వేడెక్కటాన్ని నివారించటానికి సూచనలు:** అడవులను పెంచాలి, విద్యుత్ తో నడిచే వాహనాలను వాడాలి, సౌర విధ్యుత్ ను ఎక్కువుగా ఉపయోగించాలి.
- **సూర్యపుటము:** సూర్యుడు నుంచి విడుదలైన శక్తిలో భూమి గ్రహించే శక్తిని "సూర్య పుటము" అందురు.
- **పీడన మండలాలు:** భూ ఉపరితలంపై గల అల్ప, అధిక పీడన ప్రాంతాలను "పీడన మండలాలు" అందురు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలను వివరించండి.**

i. **శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు:**

**ఎ) అక్షాంశం**

**బి)భూమి-నీటికి మధ్య గల సంబంధం**

**సి)భౌగోళిక స్వరూపం**

**డి) ఉపరితల గాలి ప్రసరణ**

ii. భూమధ్య రేఖ నుంచి ధృవాలవైపు వెళుతున్న కొద్దీ సగటు వార్షిక ఉష్ణోగ్రతలు తగ్గుతూ ఉంటాయి.

iii. భారత దేశంలో దక్షిణాది ప్రాంతం భూమధ్యరేఖకి దగ్గరగా ఉష్ణ మండలంలో ఉంది. ఈ కారణంగా ఈ ప్రాంతంలో సగటు ఉష్ణోగ్రతలు ఉత్తర ప్రాంతం కంటే ఎక్కువగా ఉంటాయి.

iv. భూమితో పోలిస్తే సముద్రం చాలా నిదానంగా వేడెక్కుతుంది. నిదానంగా చల్ల బడుతుంది. దీని వల్ల శీతోష్ణస్థితి అనేక రకాలుగా ప్రభావితం అవుతాయి.

v. మైదాన ప్రాంతాల కంటే పర్వత ప్రాంతాలు తక్కువ ఉష్ణోగ్రతలను కల్గి ఉంటాయి.

vi. భారతదేశ శీతోష్ణస్థితి ఉపరితల వాయు ప్రవాహాల వల్ల కూడా ప్రభావితం అవుతుంది. ఈ ప్రవాహాలను 'జెట్ ప్రవాహం' అంటారు. దీనివల్ల ఉష్ణోగ్రతలు చల్లబడుతాయి.

vii. భారతదేశ శీతోష్ణస్థితి ఋతుపవనాల వల్ల గణనీయంగా ప్రభావితం అవుతుంది. భారతదేశంలో అత్యధిక వర్షపాతం నైరుతి ఋతుపవనాల కాలంలో సంభవిస్తుంది.

**2. కొండ ప్రాంతాలలోని, ఎడారులలోని శీతోష్ణస్థితులను ప్రభావితం చేసే అంశాలను వివరించండి.**

i. సముద్రమట్టం నుంచి ఎత్తుకి వెళుతున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గుతుంది. కనుక పర్వతాలు, కొండల పై ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది.

ii. ఎడారులలో అత్యధిక ఉష్ణోగ్రతలు, అత్యల్ప వర్షపాతం ఉంటుంది. ఋతుపవనాలు వీచే మార్గంలో ఆరావళి పర్వత శ్రేణులవల్ల రాజస్థాన్‌లో థార్ ఎడారి వర్షచ్ఛాయా ప్రాంతంగా మారింది.

**3. భూగోళం వేడెక్కడంలో మానవుని పాత్ర తెలపండి.**

i. పారిశ్రామిక విప్లవం తరువాత వేడెక్కటానికి కారణం మానవచర్యలే. ప్రస్తుతం భూమి వేడెక్కటాన్ని మానవ కారణంగా భూగోళం వేడెక్కటం అంటారు.

ii. శిలాజ ఇంధనాల వినియోగం పెరగటం వల్ల, వాతావరణంలో హరితగృహ వాయువులు పెరగటం వల్ల భూమి వేడెక్కుతుంది.

iii. అడవుల వినాశనం, నరికి వెయ్యటం వల్ల భూగోళం వేడెక్కుతుంది.

iv. ఆటోమొబైల్స్ వాడకం పెరుగుటవల్ల అధిక మొత్తంలో పెట్రోలియం ఉత్పత్తులను వినియోగించటం వల్ల గాలిలోనికి అధికంగా కార్బన్-డై-ఆక్సైడులు విడుదల అవుతూ, భూగోళం వేడెక్కుటకు కారణమౌతున్నాయి.

v. విద్యుత్‌శక్తి ఉత్పత్తికై అధిక మొత్తంలో బొగ్గు వాడకం వల్ల ప్రధానంగా కార్బన్-డై-ఆక్సైడ్ అధికంగా వాతావరణంలో చేరి భూగోళం వేడెక్కుతుంది.

vi. ఆధునిక జీవన విధానంలో ఫ్రిజ్‌లు, ఎయిర్ కండీషన్స్ లాంటి గృహోపకరణాల వాడకం పెరిగింది. ఫలితంగా భూగోళం వేడెక్కుటకు దోహదకారకములైన వాయువులను ఈ ఉపకరణాలు విడుదల చేస్తున్నాయి.

4. **AGW విషయంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలేమిటి?**

i. హరిత గృహ వాయువులను పెంచే బొగ్గు వినియోగం అభివృద్ధి చెందుతున్న దేశాలు తగ్గించుకోవాలి అని అభివృద్ధి చెందిన దేశాలు అంటున్నాయి.

ii. శిలాజ ఇంధనాలు వినియోగించుకోకపోతే తమ ఆర్థిక ప్రగతి తీవ్రంగా కుంటుపడుతుందని అభివృద్ధి చెందుతున్న దేశాలు అంటున్నాయి.

5. **భూగోళం వేడెక్కడం శీతోష్ణస్థితిలో మార్పులు ఏవిధంగా కారణమవుతాయి? భూగోళం వేడెక్కడాన్ని తగ్గించుటకు కొన్ని చర్యలను సూచించండి.**

i. భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగటాన్ని భూగోళం వేడెక్కడం అందురు. దీని వలన అనేక శీతోష్ణస్థితి మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

ii. ఉష్ణ పునః ప్రసరణ గందరగోళం కావటంతో వాతవరణ, శీతోష్ణస్థితి సరళిలో మార్పులు వస్తాయి. స్వల్పకాలిక (వాతావరణ) మార్పులు ఒకదానికొకటి తోడై దీర్ఘకాలికంగా (శీతోష్ణస్థితిలో) మారుతాయి.

**భూగోళం వేడెక్కడాన్ని తగ్గించుటకు కొన్ని చర్యలు:**

i. బొగ్గును ఉపయోగించి ఉత్పత్తి చేసే థర్మల్ విద్యుత్ స్థానంలో సౌర విద్యుత్ ను ఎక్కువుగా ఉత్పత్తి చేసి వినియోగించటం.

ii. శిలాజ ఇందనాల స్థానంలో CNG (Compressed Natural Gas) వంటి వాటిని వినియోగించి వాహనాలను నడపటం.

iii. అడవులను పెంచటం మరియు సంరక్షించటం.

iv. పరిశ్రమల నుండి వెలువడే వాయువులను నియంత్రించుటకు కఠిన చర్యలను తీసుకోవటం.

6. **వివిధ అక్షాంశాల వద్ద సూర్య కిరణాల కోణాలలో ఏ తేడా ఉంటుంది? దీని ప్రభావం ఎలా ఉంటుంది?**

i. కర్కట మకర రేఖల మధ్య సూర్య కిరణాలు నిట్టనిలువుగా పడటం వలన ఆ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు ఎక్కువుగా ఉంటాయి.

ii. కర్కట మకర రేఖల నుండి దృవాలు వైపు వెళ్తున్న కొద్ది సూర్య కిరణాలు ఏట వాలుగా పడటం వలన దృవాలు వైపు వెళ్లే కొద్ది ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.

7. ముంబాయి, నాగపూర్ లలో ఉష్ణోగ్రతలలో పోలిక ఏమిటి? తేడాలు ఏమిటి? సముద్రం దూరాన్ని ఇది ఎలా తెలియజేస్తుంది.

i. ముంబాయిలో సంవత్సరం పొడుగున ఉష్ణోగ్రతలు ఒకే రకంగా ఉన్నాయి. అనగా ఇది సముద్రానికి దగ్గరగా ఉందని తెలుస్తుంది.

ii. నాగపూర్ లో వేశవి కాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువుగాను, శీతా కాలంలో ఉష్ణోగ్రతలు తక్కువుగాను ఉన్నాయి. అనగా ఇది సముద్రానికి దూరంగా ఉందని తెలుస్తుంది.

8. సిమ్లా, ఢిల్లీలు వేరు వేరు అక్షాంశాల మీద ఉన్నాయా? వేశవిలో ఢిల్లీ కంటే సిమ్లాలో చల్లగా ఉంటుందా?

i. సిమ్లా, ఢిల్లీలు వేరు వేరు అక్షాంశాలు పైన ఉన్నాయి.

ii. వేశవిలో ఢిల్లీ కంటే సిమ్లాలో చల్లగా ఉంటుంది. ఎందుకంటే సిమ్లా పర్వత ప్రాంతంలో ఉంది.

9. కింది వాక్యాలను చదివి అవి వాతావరణానికి లేదా శీతోష్ణస్థితికి ఏ అంశానికి ఉదాహరణో చెప్పండి.

అ) హిమాలయాల్లో అనేక మంచు పర్వతాలు గత కొద్ది సంవత్సరాలలో కరిగిపోయాయి.

ఆ) గత కొన్ని దశాబ్దాలలో విదర్భ ప్రాంతంలో కరువులు ఎక్కువగా సంభవించాయి.

జ: అ) శీతోష్ణస్థితి ఆ) శీతోష్ణస్థితి

10. కింది వాటిని జత పరచండి.

అ) తిరువనంత పురం ( 3 ) 1. భూమధ్యరేఖకు దూరంగా ఉండి శీతాకాలంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి.

ఆ) గ్యాంగ్‌టక్ ( 1 ) 2. భూమధ్యరేఖకు దగ్గరగా ఉంది. కాని సముద్రానికి దగ్గరగా లేదు.వర్షపాతం తక్కువ

ఇ) అనంతపురం ( 2 ) 3. సముద్రానికి దగ్గరగా ఉంది. శీతోష్ణస్థితి పై సముద్ర ప్రభావం ఎక్కువ

# పాఠం 5 భారతదేశ నదులు, నీటి వనరులు

- **హిమాలయ నదులు:** సింధు నది, గంగా నది, బ్రహ్మపుత్ర నది.
- **ద్వీపకల్ప నదులు:** గోదావరి, కృష్ణా, మహానది, కావేరి, నర్మద, తపతి.
- **పశ్చిమానికి ప్రవహించు నదులు:** నర్మద, తపతి.
- **అంతర్గత ప్రవాహాలు:** అవపాతం, ఉపరితల ప్రవాహం, భూగర్భ ప్రవాహం
- **బాహ్య ప్రవాహాలు:** భాష్పోత్సేకం, వ్యవసాయానికి నీళ్లు, గృహ అవసరాలకు నీళ్లు, పారిశ్రామిక అవసరాలకు నీటి వినియోగం.
- **తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతంలో నీటి వనరులకు సంబంధించి ఎదుర్కొంటున్న సవాళ్లు:** పూడిక సమస్య, నీటి కాలుష్యం, నీటి పంపిణీ సమస్య.
- **హివ్రే బజారులో నీటి సంరక్షణకు తీసుకున్న చర్యలు:** చెక్ డామ్ ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, కాంటూర్ ట్రెంచ్ ల తవ్వకం.
- **ప్రవాహ వనరులు:** ఉపరితల నీటి ప్రవాహాలు, భూగర్భ నీటి ప్రవాహాలను ప్రవాహ వనరులుగా పిలుస్తారు.
- **అంతర్భూ జలం:** భూగర్భంలో శిలల పొరలలో గల నీటిని అంతర్భూజలం అందురు.
- **పరీవాహక ప్రాంతం:** నదీ నీటిపై ఆధారపడే ప్రాంతాన్ని ఆ నదీ పరీవాహక ప్రాంతం అందురు.
- **కరువు:** వర్షాలు సరిగా కురవక, పంటలు పండని స్థితిని కరువు అందురు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. నీటి వనరుల విషయంలో అంతర్గత, బాహ్య ప్రవాహాల ప్రక్రియలను వివరించండి.**

నీటి వనరులను అంతర్గత, బాహ్య ప్రవాహాలుగా విభజించ వచ్చు.

అంతర్గత ప్రవాహాలు:

i. అవపాతం

ii. ఉపరితల ప్రవాహం (వాగులు, కాలువలు, నదులు వంటి వాటిల్లో నీటి ప్రవాహం)

iii. భూగర్భ ప్రవాహం

బాహ్య ప్రవాహాలు:

i. భాష్పోత్సేకం

ii. ఉపరితల ప్రవాహాల ద్వారా, భూగర్భ ప్రవాహాలు ద్వారా బయటకు పోయే నీళ్లు.

iii. వ్యవసాయానికి నీళ్లు

iv. గృహ అవసరాలకు, పశువులకు నీటి వినియోగం

v. పారిశ్రామిక అవసరాలకు నీటి వినియోగం

**2. వ్యవసాయం, పరిశ్రమలు వంటి వివిధ సందర్భాలలో భూగర్భ జలాల వినియోగాన్ని సమర్థించే, వ్యతిరేకించే వాదనలను పేర్కొనండి.**

i. భారతదేశంలో సుమారు శాతం ప్రజలు వ్యవసాయం పై ఆధారపడి జీవించటమే కాకుండా ప్రజలందరకు కావలసిన ఆహార అవసరాలను తీర్చేది వ్యవసాయ రంగం. కావున వ్యవసాయ కార్యకలాపాలకు భూగర్భ జలాలను వినియోగించటం సరైనదని కొంత మంది సమర్థిస్తున్నారు.

ii. భారత దేశం అభివృద్ధి చెందాలంటే పారిశ్రామిక రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందని, కావున పారిశ్రామిక అవసరాలకు భూగర్భ జలాలను ఉపయోగించటం సమంజసమైనదని మరి కొంత మంది వాదన.

iii. ఏది ఏమైన రెండు రంగాల అవసరాలకు ప్రాదాన్యతనిస్తూ, భూ గర్భ జలాల సంరక్షణకు, వాటి అభివృద్ధికి అందరు కృషి చేయవలసి ఉంది.

**3. భూగర్భ జల వనరులను అంతర్గత, బాహ్య ప్రవాహాలలో ఏ ప్రక్రియ ఎక్కువ ప్రభావితం చేస్తుంది?**

i. భూగర్భ జల వనరులను పెంచటంలో అంతర్గత ప్రక్రియలు అయిన అవపాతం, ఉపరితల ప్రవాహాలు ముఖ్య పాత్రను పోషిస్తున్నాయి.

ii. భూగర్భ జల వనరులను క్షీణింప చేయటంలో బాహ్య ప్రవాహాలు ముఖ్య పాత్రను వహిస్తున్నాయి.

iii. అయితే ఇటీవల కాలంలో భూగర్భ జల వనరులపై అంర్గత ప్రవాహాలు కంటే బాహ్య ప్రవాహాలే ఎక్కువ ప్రభావం చూపటం వలన భూగర్భ జల వనరులు రోజు రోజుకు క్షీణిస్తున్నాయి.

**4. తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతంలో నీటి వనరులకు సంబంధించి ఎదుర్కొంటున్న సవాళ్ల జాబితా తయారు చేయండి.ఈ సమస్యలకు పరిష్కార మార్గాలను పేర్కొనండి.**

తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతంలో నీటి వనరులకు సంబంధించి ఎదుర్కొంటున్న సవాళ్ల:

i. నదీ పరివాహక ప్రాంతంలో చెట్లును నరికి వేయటం వలన, ప్రవాహ ప్రాంతాన్ని ఆక్రమించి సాగు భూమిగా మార్చటం వలన అకస్మాత్తుగా వరదలు సంభవిస్తున్నాయి.

ii. నదీ పరివాహక ప్రాంతంలో గనుల తవ్వకాలు వలన వ్యర్థ పదార్థాలు రిజర్వాయరులో మేటవేయటం వలన, తుంగ భద్ర ఆనకట్ట నిల్వ సామర్థ్యం తగ్గుతోంది.

iii. ఈ నదీ పరివాహక ప్రాంతంలోని పరిశ్రమల నుండి విడుదలయ్యే వ్యర్థ పదార్థాల వలన నదీ నీరు కలుషితం అగుచున్నది.

iv. ఈ నదీ పరివాహక ప్రాంత రాష్ట్రాల మధ్య నీటి తగదాలు.

పై సమస్యలకు పరిష్కార మార్గాలు:

i. నదీ పరివాహక ప్రాంతాలను ఆక్రమించకుండా కఠినమైన చర్యలను తీసుకోవటమే కాకుండా, పరివాహక ప్రాంతంలో చెట్లను సంరక్షించినట్లయితే వరదలను నియంత్రించవచ్చు.

ii. నదీ పరివాహక ప్రాంతంలో గనుల తవ్వకాన్ని నియంత్రించాలి.

iii. పరిశ్రమల నుండి విడుదలయ్యే వ్యర్థ పదార్థాలను శుద్ధి చేసిన తరువాతే నది లోకి విడుదల చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలి.

iv. నది నీటి లభ్యతను బట్టి న్యాయ పరంగా పరివాహక ప్రాంత రాష్ట్రాలు పంచుకునేలా చట్ట పరమైన ఏర్పాట్లు చేయాలి.

**5. నీటి వనరులలో అనేక రకాల మార్పులు సంభవించాయి. ఈ అధ్యాయంలో చర్చించిన సానుకూల ప్రతికూల మార్పులను వివరించండి.**

i. నీటి వినియోగం, దానిని సమర్ధవంతంగా న్యాయంగా వినియోగించుకొనుటకు అంతర్గత, బాహ్య ప్రవాహాలను లెక్కించాల్సి ఉంది.

ii. పట్టణాలకు త్రాగునీరు అందించుటకు సరైన ప్రణాళికలు రూపొందించాలి.

iii. గత కొద్ది దశాబ్దాలుగా భూగర్భజలాలు ప్రత్యేకించి గృహ అవసరాలకు, వ్యవసాయానికి ముఖ్యమైన వనరుగా మారాయి.

iv. నీటిని ప్రజలందరికీ ఉద్దేశించిన ఉమ్మడి వనరుగా పరిగణించాలి. అంతర్భూజలం అందరికీ చెందు 'ప్రజాఆస్తి'గా భావించాలి.

v. త్రాగునీళ్ళకు తొలి ప్రాధాన్యతతో పాటు మానవ హక్కుగా గుర్తించాలి.

vi. చిన్న ప్రాంతంలో సామాజిక చొరవ, సరైన ప్రణాళికల ద్వారా అందరికీ నీటిని అందించుట సాధ్యమౌతుంది.

**6. నీటి సంరక్షణను మెరుగు పరచటానికి 'హివ్రే బజార్'లో వ్యవసాయంలో ఏ పద్ధతులపై నియంత్రణ విధించారు?**

i. హివారె బజారులోని ఉమ్మడి భూములు, వ్యక్తిగత పచ్చిక భూములలో నేల, నీటి సంరక్షణ పనులను అమలు చేసారు.

ii. కొండవాలుల్లో వరస సమతల కందకాలు తవ్వి నేలకోతకు గురికాకుండా చేశారు. ఇవి వాన నీటిని నిల్వ చేసాయి. ఫలితంగా పచ్చ గడ్డి బాగా పెరిగింది.

iii. వీరు నీటిని నిల్వ చేసే అనేక నిర్మాణాలను ఊరిలో అమలు చేశారు. చెక్ డ్యాములు, ఊటకుంటలు, రాతి కట్టడాలు. కార్యక్రమంలో భాగంగా రోడ్ల ప్రక్కన, అటవీ భూములలో చెట్లు నాటారు.

iv. గ్రామంలో కొన్ని నిషేధాలు విధించారు అవి

ఎ) సాగు నీటికి బోరు బావులు తవ్వరాదు.

బి) చెరకు, అరటి సాగు చేయరాదు

సి) బయటి వాళ్లకు భూమిని అమ్మరాదు.

v. **సాగు నీటిని మామూలు బావుల నుంచే తీసుకోవాలి. వర్షపాతం తక్కువగా ఉండే చలికాలంలో సాగు విస్తీర్ణం తగ్గించాలి. నీటి ఆధారంగా తగిన ప్రణాళికలు తయారు చేసుకున్నారు.**

**7. నీటి వనరుల విషయంలో ప్రజల కార్యాచరణ చట్టాల ప్రాముఖ్యత ఏమిటి?**

i. నీళ్ళు ప్రజలందరి ఉమ్మడి వనరు.

ii. గత కొద్ది దశాబ్దాలుగా భూగర్భ జలాలు ప్రత్యేకించి గృహ అవసరాలకు, వ్యవసాయానికి ముఖ్యమైన వనరుగా మారాయి.

iii. భూగర్భ జలాల వినియోగం గణనీయంగా పెరిగిపోవటంతో మొత్తం అందుబాటులో ఉన్న నీరు, అవి ఎవరికి అందుతాయి అన్న వాటిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

iv. అనేక రాష్ట్రాలలో భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవి. ప్రస్తుత పరిస్థితులకు అనువైనవి కావు. భూగర్భ జలాల వినియోగం నామ మాత్రంగా ఉన్న రోజులలో ఈ చట్టాలు రూపొందించబడ్డాయి.

v. **కావున నేటి పరిస్థితులకు అనుగుణంగా చట్టాలను రూపొందించి సక్రమంగా అమలుచేయాలి.**

vi. **దీనితో పాటు హివ్రే బజార్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలు సరైన కార్యచరణను రూపొందించుకొని అమలుచేసుకోవాలి.**

**8. ఆంధ్రప్రదేశ్ నీళ్ళు, భూమి, చెట్ల సంరక్షణ (AP WALTA ACT) గురించి తెల్పండి.**

i. ఏపీలో నీళ్ళు, భూమి చెట్ల సంరక్షణ చట్టాన్ని 2002 లో ఆమోదించారు.

ii. నీటి సంరక్షణ మరియు అడవులను పెంపొందించటం జల వనరులను మెరుగు పర్చుట, భూసార సంరక్షణ దీని లక్ష్యం.

iii. ఉపరితల, భూగర్భజల వనరులను, వాటి వినియోగాన్ని ఇది నియంత్రిస్తుంది.

**9. మీ ప్రాంతంలో ఏఏ అవసరాలకు నీటి కొనుగోలు, అమ్మకాలు జరుగుతుంది? దీనిపై ఏమైనా నియంత్రణలు ఉండాలా? చర్చించండి.**

i. స్థానిక పంచాయితి ప్రజలకు కావలసిన గృహావసరాలకు నీటిని సరఫరా చేస్తున్నాయి.

ii. సేద్యపు అవసరాలకు తగిన నీటిని నీటి వనరులు కల్గి ఉన్న వ్యక్తులకు దాని యజమానులకు కొంత మొత్తం సంవత్సరమునకు చెల్లిస్తారు.

iii. త్రాగు నీరు కోసం'వాటర్ క్యాన్స్' ను (ప్యూరిఫికేషన్ తదుపరి 'మినరల్ వాటర్'గా) పట్టణ ప్రాంత వాసులు కొనుగోలు చేస్తున్నారు.

iv. అయితే నీటి వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై, వ్యాపారం పై తగిన నియంత్రణ చేయాల్సి ఉంది.

# ప్రజలు

## పాఠం 6

- **జన గణన:** జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయటాన్ని "జన గణన" అందురు.
- భారత దేశంలో **సెన్సస్ ఆఫ్ ఇండియా** అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జన గణనను నిర్వహిస్తుంది.
- భారత దేశంలో ప్రతీ **పది** సంవత్సరాలకు జన గణన చేపడుతున్నారు.
- భారత దేశంలో మొదటి జనగణనను **1872** లో చేపట్టారు.
- భారతదేశంలో మొదటి సంపూర్ణ జనగణనను **1881** లో చేపట్టారు.
- **వయస్సువారీ వర్గీకరణ:** పిల్లలు (15 సంవత్సరాలలోపు వాళ్లు), పనిచేసే వయస్సు ( 15-59 సంవత్సరాలు), వృద్ధులు ( 59 సంవత్సరాలు పైబడినవాళ్లు).
- **లింగ నిష్పత్తి:** ప్రతీ వెయ్యి మంది పురుషులకు ఎంత మంది స్త్రీలు కలరో తెలియజేయు భావనను "లింగ నిష్పత్తి" అందురు.
- **అక్షరాస్యతా రేటు:** ఏడేళ్లు పైబడిన వారిలో ఏదైనా భాషలో అర్థవంతంగా చదవగల, రాయగల వారి శాతాన్ని అక్షరాస్యత రేటు అందురు.
- **శ్రామిక జనాభా:** 15 నుండి 59 సంవత్సరాల వయస్సు సమూహాన్ని శ్రామిక జనాభా అందురు.
- **జనాభా మార్పు:** ఒక దేశంలో లేదా ఒక ప్రాంతంలో ప్రజల సంఖ్యలో వచ్చే మార్పుని "జనాభా మార్పు" అందురు.
- **జనాభా మార్పు పై ప్రభావం చూపే అంశాలు:** జననాలు, మరణాలు, వలసలు.
- **ఫెర్టిలిటి రేటు:** సగటున ఒక స్త్రీ తన సంతానోత్పత్తి కాలంలో ఎంత మంది శిశువులకు జన్మనిచ్చిందో తెలియజేయునదే ఫెర్టిలిటి రేటు.
- **జన సాంద్రత:** సగటున ఒక చదరపు కిలో మీటరు విస్తీర్ణంలో నివసించే జనాభాను "జన సాంద్రత" అందురు.
- **జనాభా పెరుగుదల:** గత జన గణనతో పోల్చితే ప్రస్తుత జన గణనలో ప్రజల సంఖ్య పెరగటాన్ని "జనాభా పెరుగుదల" అందురు.
- **భ్రూణ హత్య:** తల్లి గర్భంలోనే శిశువును హత్య చేయటాన్ని "భ్రూణ హత్య" అందురు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

1. **నమూనా సేకరణ, జనగణన ద్వారా సమాచారం సేకరించటంలో తేడాలు ఏమిటి? కొన్ని ఉదాహరణలు రాయండి.**

   i. నమూనా సేకరణ: ఎంపిక చేసిన అంశాల నుండి సమాచారాన్ని సేకరించటాన్ని "నమూనా సేకరణ" అందురు.

   ఉదా: ఒక రాష్ట్రంలో ఎంపిక చేసిన గ్రామాల నుండి సమాచారాన్ని సేకరించి, రాష్ట్రంలో మొత్తం గ్రామీణ పరిస్థితులను అంచనా వేయటం.

   ii. జనగణన మొత్తం అంశాల నుండి సమాచారం సేకరించగా, నమూనా సేకరణ లో కొన్ని ఎంపిక చేసిన అంశాల నుండి మాత్రమే సమాచారాన్ని సేకరించటం జరుగుతుంది.

2. **వ్యవసాయ భూమిని సాగుచేసే వ్యక్తికి, వ్యవసాయ కూలీకి మధ్య గల తేడాలేమిటి?**

   i. తన సొంత భూమిలో కాని, ఇతరల భూమిని కౌలుకు తీసుకొని గాని పంటలును సాగుచేసే వ్యక్తిని వ్యవసాయ భూమిని సాగుచేసే వ్యక్తిగా చెప్పవచ్చు.

   ii. ఇతరుల భూమిలో రోజువారీ కూలీ కోసం పనిచేసే వ్యక్తిని వ్యవసాయ కూలీగా చెప్పవచ్చు.

3. **అభివృద్ధిని అక్షరాస్యత ఎలా ప్రభావితం చేస్తుంది?**

   i. అభివృద్ధిని అక్షరాస్యత అనుకూలంగా ప్రభావితం చేస్తుంది.

   ii. నిరక్షరాశ్యులు కంటే అక్షరాశ్యులు అభివృద్ధికి ఎక్కువ దోహదపడతారని అనేక సర్వేలు తెలుపుతున్నాయి.

4. **భారత దేశ అక్షరాస్యతను ఇతర దేశాలతో పోల్చండి. బ్రెజిల్, శ్రీలంక, దక్షిణ ఆఫ్రికా, నేపాల్, బంగ్లాదేశ్, నార్వే, చిలీ, ఇండోనేసియా, ఎటువంటి సారూప్యాలు తేడాలు మీరు గమనించారు?**

   i. 2011 జనాభాలెక్కల ప్రకారం భారతదేశంలో అక్షరాస్యత రేటు 74.04%.

   ii. పైన ఉన్న అన్ని దేశాల అక్షరాస్యత రేట్లు భిన్నంగా ఉన్నాయి. నేపాల్ ( 66% ) మరియు బంగ్లాదేశ్ ( 57.7% ) లలో అక్షరాస్యత భారతదేశం కన్నా తక్కువగా ఉంది.

   iii. బ్రెజిల్ - 90.4%, దక్షిణాఫ్రికా - 93%, చిలీ - 98.6%, శ్రీలంక - 91.2% నార్వే - 100% ఇండోనేషియా - 90.4%, అక్షరాస్యత రేట్లుగా కలవు. అన్ని, భారతదేశ అక్షరాస్యత కన్నా ఎక్కువ గా కలవు.

5. **ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతాలలో జన సాంద్రత ఎక్కువగా ఉంది? దాని కారణాలు ఏమిటి?**

   i. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సామాజికంగా, ఆర్థికంగా రెండు ప్రధానమైన ప్రాంతాలుగా వర్గీకరించవచ్చు. అవి కోస్తా ఆంధ్ర, రాయలసీమ.

   ii. 2011 జనాభా లెక్కల ప్రకారం కోస్తా ఆంధ్ర ప్రాంతంలో ఎక్కువ జన సాంద్రత ఉంది.

   iii. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో అధికభాగం అత్యధికంగా సారవంతమైన నేలలు, డెల్టా ప్రాంతం. సేద్యంనకు అత్యంత అనుకూలమైన ప్రాంతాలు. అందువల్ల వ్యవసాయం ఈ ప్రాంతంలో అభివృద్ధి చెంది ఉంది.

iv. వ్యవసాయ రంగం వృద్ధి చెందుట వల్ల ఈ ప్రాంతంలో ప్రజలకు ఎక్కువ ఉపాధి అవకాశాలు కలవు.

v. అనుకూలమైన వాతావరణం, సారవంతమైన నేలలు, వ్యవసాయం వృద్ధి ఉపాధి కల్పన అవకాశాలు పుష్కలంగా ఉండటం వల్ల కోస్తా ఆంధ్ర ప్రాంతంలో అధిక జన సాంద్రత కలదు.

**6. లింగనిష్పత్తి చాలా ఎక్కువగాని, లేదా చాలా తక్కువగాని ఉంటే సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి.**

లింగనిష్పత్తి ఎక్కువుగా వుంటే సమాజంపై పడే ప్రభావం:

i. లింగ వివక్షత తక్కువగా ఉంటుంది.

ii. సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా సమాన అవకాశాలు ఉంటాయి.

iii. బాల్య వివాహాలు అరికట్ట బడతాయి.

iv. స్త్రీలు కూడా సమాజాభివృద్ధిలో కీలక ప్రాత్రను పోషిస్తారు.

లింగనిష్పత్తి తక్కువుగా వుంటే సమాజంపై పడే ప్రభావం:

i. లింగ నిష్పత్తి తక్కువగా ఉండుట వల్ల స్త్రీల పట్ల వివక్షత కొనసాగుతోంది.

ii. దీనివల్ల మహిళలకు అభివృద్ధిలో సమాన అవకాశాలు లభించటంలేదు.

iii. అత్యంత మౌలికమైన పోషకాహారం, శిశుసంరక్షణ, వైద్యం వంటి వాటిల్లో కూడా మహిళలు, బాలికల పట్ల వివక్షత కొనసాగుతోంది.

iv. బాల్య వివాహాలు ఎక్కువుగా జరిగే అవకాశం వుంటుంది.

**7. జనాభా పెరుగుదల, జనాభా మార్పు మధ్య గల తేడాలను పేర్కొనండి.**

| జనాభా పెరుగుదల | జనాభా మార్పు |
|---|---|
| i. ఒక ప్రాంతంలో నిర్దిష్ట కాలంలో ఎంత జనాభా పెరిగిందో ఇది తెలియజేస్తుంది.<br>ii. ఇది కేవలం జన సంఖ్యలో పెరుగుదలను మాత్రమే తెలుపుతుంది. | i. ఒక ప్రాంతంలో నిర్దిష్ట కాల వ్యవధిలో జనసంఖ్యలో వచ్చిన మార్పును జనాభా మార్పు అందురు.<br>ii. ఇది జన సంఖ్య పెరిగిందా, తగ్గిందా, స్థిరంగా ఉందా అనేది తెలియజేస్తుంది. |

# ప్రజలు - నివాసప్రాంతాలు
పాఠం 7

- **నివాస ప్రాంతం:** ఒక ప్రదేశంలో మన నివాస స్థలాన్ని, మన జీవితాలను ఏర్పరచుకున్న పద్ధతిని "నివాస ప్రాంతం" అందురు.
- **నివాస ప్రాంతాన్ని ఏర్పాటు చేసుకోవటానికి చూడవలసిన మౌలిక విషయాలు:** ప్రదేశం, పరిస్థితి, ఆ ప్రదేశం చరిత్ర.
- **ప్రదేశం:** ఇది ఒక ప్రాంతం యొక్క లక్షణాలును అనగా మిట్ట పల్లాలు, నీటి అంశాలు, నేల రకాలు, భద్రత, ప్రకృతి శక్తుల నుంచి రక్షణ వంటి అంశాలను తెలుపుతుంది.
- **పరిస్థితి:** ఒక ప్రదేశానికి, వేరొక ప్రదేశంతో ఉన్న సంబంధాలను ఇది తెలియజేస్తుంది.
- **చరిత్ర:** ఒక ప్రదేశం యొక్క గత కాలాన్ని గురించి ఇది తెలియజేస్తుంది.
- **మహా నగరాలు:** కోటి జనాభాకు మించి వున్న నగరాలు.
- **మెట్రోపాలిటన్ నగరాలు:** పది లక్షలు — కోటి మధ్య జనాభా గల నగరాలు.
- **క్లాస్ 1 నగరాలు:** ఒక లక్ష — పది లక్షల మధ్య జనాభా గల పట్టణాలు.
- **పట్టణాలు:** 5000 నుంచి ఒక లక్ష మధ్య జనాభా వున్న పట్టణ ప్రాంతాలు.
- **రెవెన్యూ గ్రామాలు:** నిర్దిష్ట సరిహద్దులు ఉన్న గ్రామాలు.
- **ఆవాస ప్రాంతాలు (హామ్లెట్):** రెవిన్యూ గ్రామం లోపల గల కొన్ని ఇళ్ల సముదాయం.
- **విమానాశ్రయ నగరాలు (ఏరోట్రొపాలిస్) — జెట్ యుగపు నగరాలు:** ఒక పెద్ద విమానాశ్రయం కేంద్రంగా అభివృద్ధి చెందిన నగరాలను "విమానాశ్రయ నగరాలు" అందురు.
- **పట్టణీకరణ:** పట్టణ జనాభా పెరగటాన్ని పట్టణీకరణ అందురు.
- **పట్టణీకరణ సమస్యలు:** గృహ వసతి కొరత, కాలుష్యం పెరుగుతుంది, ఘన వ్యర్థ పదార్థాలు, మురుగునీరు పెరుగుతాయి, ప్లాస్టిక్ వినియోగం పెరిగి భూ కాలుష్యం ఏర్పడుతుంది, తాగు నీటి కొరత ఏర్పడుతుంది.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడంతో మానవ జీవన శైలి ఎలా మారింది?**

i. స్థిర నివాసంవలన మానవ జీవన శైలిలో ఎన్నో మార్పులు వచ్చాయి.

ii. ఆహారం సంపాదించుకోవడం కోసం వాళ్లు చాలా దూరం తిరగాల్సిన పని తప్పింది.

iii. ఒకే ప్రదేశంలో ఎక్కువ కాలం నివసించడానికి వీలు కలిగింది.

iv. సేకరణ నుంచి ఆహారోత్పత్తి దశకు రావడం వల్ల స్థిర నివాసం అవసరం కలిగింది.

v. వ్యవసాయాభివృద్ధి వల్ల వీరు ప్రకృతిలోని రీతులను అవగాహన చేసుకున్నారు.

vi. నేత, కుండల తయారీ, లోహ పనిముట్ల తయారీ లాంటి వివిధ వృత్తులు పెరిగాయి.

vii. ఉత్పత్తి చేసే వస్తువుల రవాణా సంఖ్య పెరిగి వర్తకం పెరిగింది.

**2. ప్రదేశం, పరిస్థితి అంశాలను నిర్వచించండి. మీరు ఉంటున్న ప్రాంతం నుంచి ఒక్కొక్క ఉదాహరణ ఇవ్వండి.**

ఎటువంటి ప్రదేశాలు నివాస ప్రాంతాలుగా మారుతాయి అనే విషయాన్ని అర్థం చేసుకోవడానికి మూడు మౌలిక విషయాలు పరిశీలించాలి.

a) ప్రదేశం: ప్రదేశం ఒక ప్రాంత లక్షణాలను తెలియ చేస్తుంది-మిట్ట పల్లాలు, సముద్రానికి ఎంత ఎత్తులో ఉంది, నీటి వనరులు, నేల స్వభావం, భద్రత, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ మొదలైనవి.

ఉదాహరణ: మా గ్రామం దక్కన్ పీఠభూమి ప్రాంతంలో కలదు. ఎక్కువ ఎర్ర నేలలు కలవు

b) పరిస్థితి: ప్రాంతాలు ఒంటరిగా ఉండవు. ఏదో ఒక విధంగా వాటికి ఇతర ప్రదేశాలతో సంబంధం ఉంటుంది. 'పరిస్థితి' ఇతర ప్రదేశాలతో కలిగివున్న సంబంధాలను తెలియ చేస్తుంది.

ఉదాహరణ: మా గ్రామం సమీపంలోని విజయనగర పట్నంతో రోడ్డు, రైలు మార్గాలు ద్వారా కలపబడింది.

c) ఆ ప్రదేశం చరిత్ర - ప్రతి ప్రదేశానికి ఒక చరిత్ర, సంస్కృతులు వుంటాయి.

**3. విమానాశ్రయ నగరం అంటే ఏమిటి? దాని నిర్మాణ స్వరూపం ఏమిటి?**

i. పట్టణ ప్రాంతంలో విమానాశ్రయాల వల్ల ఏర్పడే సౌకర్యాలు, సదుపాయాలు వల్ల ప్రజలు విమానాశ్రయం చుట్టు పక్కల స్థిర నివాసాలు ఏర్పర్చుకోనేవారు. ఇలా అభివృద్ధి చెందిన ప్రాంతాలను ''విమానాశ్రయ నగరాలు'' గా వ వ్యవహరిస్తారు.

ii. ఈ ప్రాంతాలలో రవాణా, కమ్యూనికేషన్, విద్య, ఆరోగ్య, వైద్య ఇతర సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో వుంటాయి. హోటల్స్, షాపింగ్ మాల్స్, వినోదం, వ్యాపారం కొరకు సమావేశపు గ దులు మొదలైనవి కలిగి వుంటాయి.

**4. వివిధ ప్రాంతాలను భారతదేశ జనాభా గణన విభాగం ఎలా నిర్వచిస్తోంది? పరిమాణం, అంశాలరీత్యా వాటిని ఎలా వ్యవస్థీకరిస్తోంది?**

భారతదేశ జనాభా గణన కొన్ని ప్రామాణికాల ఆధారంగా నివాస ప్రాంతాలను వర్గీకరిస్తుంది. అవి:

*పట్టిక 3 : స్థాయీ క్రమంలో భారతదేశ నివాస ప్రాంతాలు*

| నివాస ప్రాంత రకం | ఉపయోగించిన ప్రామాణికాలు | ఉదాహరణలు |
|---|---|---|
| మహానగరాలు (Mega cities) | కోటి జనాభాకి మించి ఉన్న నగరాలు | ● ముంబయి మహానగర ప్రాంతం (1.84 కోట్లు)<br>● ఢిల్లీ మహా నగరం (1.63 కోట్లు)<br>● కోల్‌కతా మహా నగరం (1.41 కోట్లు) |
| మెట్రోపాలిటన్ నగరాలు/పదిలక్షలు దాటిన నగరాలు | పది లక్షలు - కోటి మధ్య జనాభా ఉన్న నగరాలు | ● చెన్నై (86 లక్షలు)<br>● హైదరాబాదు (78 లక్షలు)<br>● అహ్మదాబాదు (62 లక్షలు) |
| క్లాస్ 1 నగరాలు | ఒక లక్ష- పది లక్షల మధ్య ఉన్న పట్టణ ప్రాంతాలు | ● మీ టీచరు సహాయంతో ఈ కోవలో ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు నగరాలను గుర్తించి వాటి జనాభా ఇవ్వండి. |
| పట్టణాలు | 5000 నుంచి ఒక లక్ష మధ్య గల జనాభా ఉన్న పట్టణ ప్రాంతాలు | ● మీ టీచరు సహాయంతో మీ చుట్టుపక్కల ప్రాంతంలో ఇటువంటి 3 పట్టణాలను పేర్కొని వాటి జనాభా ఇవ్వండి. |
| రెవెన్యూ గ్రామాలు | నిర్దిష్ట సరిహద్దులు ఉన్న గ్రామం | ● మీ టీచరు సహాయంతో మీ చుట్టుపక్కల ప్రాంతంలో ఇటువంటి 3 గ్రామాలను పేర్కొని వాటి జనాభా ఇవ్వండి. |
| ఆవాస ప్రాంతాలు | రెవెన్యూ గ్రామం లోపల కొన్ని (హామ్లెట్) ఇళ్ల సముదాయం | ● మీ రెవెన్యూ గ్రామాలు లేదా చుట్టుపక్కల ఉన్న రెవెన్యూ గ్రామాలలో ఒకటి, రెండు హామ్లెట్లను మీ టీచరు సహాయంతో గుర్తించండి. |

# పాఠం 8 ప్రజలు, వలసలు

- **వలస:** ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి ప్రజలు వెళ్లటాన్ని వలస అందురు.
- **అంతర్గత వలసలు:** ఒక దేశంలోనే ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి వలస వెళ్లటాన్ని "అంతర్గత వలసలు" అంటారు.

  ఉదాహరణ: భవననిర్మాణ పనులలో ఉపాధి కోసం ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రానికి వలస వెళ్లటం.
- **అంతర్జాతీయ వలసలు:** ఒక దేశం నుండి వేరొక దేశానికి వలస వెళ్లటాన్ని "అంతర్జాతీయ వలసలు" అంటారు.

  ఉదాహరణ: నూనె బావులలో పనిచెయ్యటానికి తమిళనాడు నుండి సౌదీ అరేబియాకు వలస వెళ్లటం.
- **శాస్వత వలసలు:** ఆరు నెలల లేదా అంతకు మించి ఎక్కువ కాలం పాటు, తమ నివాస ప్రాంతాన్ని విడిచిపెట్టి వేరొక ప్రాంతంలో నివసించే పరిస్థితిని "శాస్వత వలస"గా నిర్వచించడం జరిగింది.

  ఉదాహరణ: వివాహ కారణంగా తల్లిదండ్రుల ఇంటి నుంచి భర్త ఇంటికి స్త్రీ వెళ్లటం.
- **కాలానుగుణ వలసలు:** ఆరు నెలలు కంటే తక్కువ కాలానికి వలస వెళ్లటాన్ని "కాలానుగుణ వలసలు" తాత్కాలిక వలసలు అంటారు.

  ఉదాహరణ: చెఱకు నరకటానికి ఆంధ్రప్రదేశ్ నుండి మహారాష్ట్రకు రెండు నెలల కాలం పాటు కార్మికులు వలస వెళ్లటం.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

1. **పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు దొరకటానికి పరిచయాలు, సంబంధాలు ఎందుకు అవసరం?**
    i. పట్టణ ప్రాంతాలు విశాలంగా ఉంటాయి. ఈ విశాల ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవటం కష్టం.
    ii. కావున పట్టణంలో ఇదివరకే నివసిస్తున్న వారితో పరిచయాలు సంబంధాలు వలన ఉద్యోగ అవకాశాలు ఎక్కడ కలవో తెలుసుకొనుటకు ఉపయోగపడుతుంది.
2. **గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్లినప్పుడు గ్రామీణ రంగంలోని ఏ ఆర్థిక రంగం ఎక్కువ మందిని కోల్పోతుంది? ఎందుకు?**
    i. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్లినప్పుడు గ్రామీణ రంగంలోని వ్యవసాయ రంగం ఎక్కువ మందిని కోల్పోతుంది.
    ii. ఎందుకంటే గ్రామీణ ప్రాంతంలో ఎక్కువ మంది వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ రంగంలో ఉపాధి గణనీయంగా తగ్గుతుంది.
3. **గ్రామీణ ప్రాంతాల నుంచి వలస వచ్చిన వాళ్లు పట్టణ ప్రాంతంలో ఉపాధి పొందే ఆర్థిక రంగాలు ఏవి? దీనికి కారణాలను పేర్కొనండి.**
    i. గ్రామీణ ప్రాంతాల నుంచి వలస వచ్చిన వాళ్లు పట్టణ ప్రాంతంలో ఉపాధి పొందే ఆర్థిక రంగాలు- పారిశ్రామిక, సేవా రంగాలు.
    ii. ఎందుకంటే పట్టణ ప్రాంతాలలో భవన నిర్మాణం, రవాణా రంగం వంటి పనులలోనే ఎక్కువ ఉపాధి ఉంటుంది.
4. **పశ్చిమ మహారాష్ట్రలో చెరుకు కొట్టేవాళ్ల కొరత ఎందుకుంది?**
    i. పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతంలో ఎక్కువుగా చెరుకును సాగుచేస్తున్నారు.
    ii. ఈ ప్రాంతంలో కావలసిన వారు కంటే తక్కువుగా కూలీలు వుండటం వలన చెరుకు కొట్టేవాళ్ల కొరత ఏర్పడింది.
5. **తల్లిదండ్రులతో పాటు వలస వచ్చిన వాళ్ల పరిస్థితి ఏమిటి? వీళ్లను బడిలో చేర్పించవచ్చా? ఇటువంటి పిల్లలకు చదువు చెప్పటానికి ప్రభుత్వ చట్టాలలో ఏమైనా అంశాలు ఉన్నాయి?**
    i. తల్లిదండ్రులతో పాటు వలస వచ్చిన పిల్లలను ఆ ప్రాంత స్థానిక పాఠశాలలో చేర్పించవచ్చు.
    ii. విద్యాహక్కు చట్టం ఇటువంటి అవకాశాన్ని కల్పించింది.
6. **చెరుకు నరికే వాళ్లకు ఆ పనిలో ఆరు నెలలు మాత్రమే ఎందుకు ఉపాధి లభిస్తుంది? మిగిలిన ఆరు నెలల్లో వాళ్లు ఏ పనులు చేస్తూ ఉంటారు? ఇటువంటి కూలీల జీవన పరిస్థితులను ఏ విధంగా మెరుగుపరచవచ్చు?**

i. చెరుకు పండే ఆరు నెలలు మాత్రమే వారికి ఉపాధి ఉంటుంది.

ii. మిగత ఆరు నెలలు తమ ప్రాంతాలలో వ్యవసాయక పనులలో కాని, సమీప పట్టణాలలో భవన నిర్మాణ పనులలో గాని పనిచేస్తుంటారు.

iii. ప్రభుత్వం వారు ఇటువంటి కూలీలకు తమ ప్రాంతంలోనే స్వయం ఉపాధి లేదా ఇతర ఉపాధి అవకాశాలను కల్పించినట్లయితే వారి జీవన పరిస్థితులను మెరుగుపరచవచ్చు.

**7. మీ ప్రాంతంలో కాలానుగుణ వలస వెళ్లే వాళ్ల పరిస్థితిని వివరించండి.**

i. మా ప్రాంతం నుండి వరి కోతల కాలంలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు వలస వెళ్తుంటారు.

ii. వీరు తమ పిల్లలను కూడా తమ వెంట తీసుకుపోవటం వలన చాలా మంది పిల్లల చదువు ఇబ్బందికరంగా తయారవుతుంది.

iii. వీరు ఆయా ప్రాంతాలలో గుడెసెలు వేసుకొని నివసిస్తుంటారు.

**8. వలస వెళ్లిన వాళ్లకు ఆహారం, వైద్య, కుటుంబ సంరక్షణ కార్యక్రమాలు అందటానికి ఏం చెయ్యాలి?**

i. వలస వెళ్లిన వారికి ఆ ప్రాంతంలోనే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర వస్తువులు అందేలా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

ii. అదే విధంగా వైద్య సదుపాయాలు, పింఛను సదుపాయాన్ని ఆ ప్రాంతంలోనే పొందే వెసులుబాటును కల్పించాలి.

**9. ''వలస కుటుంబాలలోని అధిక శాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తారు'' దీనితో మీరు ఏకీభవిస్తారా? మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి.**

i. ఇచ్చిన వాక్యంతో నేను ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే ---

ii. కుటుంబాలు వలస వెళ్లినప్పుడు తల్లిదండ్రులతో పాటు వెళ్లే చిన్న పిల్లలకు శిశు సంక్షేమ/ సంరక్షణ కేంద్రాలు ఉండవు.

iii. పెద్ద పిల్లలు కొత్త ప్రదేశంలో చదువు కొనసాగించే వీలు ఉండదు.

iv. వాళ్లు స్వగ్రామాలకు తిరిగి వెళ్లినప్పుడు అక్కడి పాఠశాలలు కూడా వాళ్లని మళ్లీ చేర్చుకోవు.

v. ఫలితంగా వలస కుటుంబాలలోని అధికశాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తారు.

vi. కుటుంబంలో కేవలం మగవాళ్లే వలసకి వెళ్లినప్పుడు కుటుంబ బాధ్యతలు, వృద్ధుల సంరక్షణ భారం ఆడవాళ్ల మీద పడుతుంది. ఇలాంటి కుటుంబాలలోని ఆడ పిల్లల మీద తమ్ముళ్లు, చెల్లెళ్లను చూసుకోవాల్సిన భారం ఉండి చివరకు చాలా మంది బడి మానేస్తారు.

vii. మహారాష్ట్ర నుంచి ప్రతి సంవత్సరం చెరుకు నరకటానికి కూలీలు వలస వెళ్తారు. వారితో పాటు 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలు 2,00,000 దాకా ఉంటారు. తమ కుటుంబాలతో పాటు వీళ్లు కూడా వలస వస్తారు. పిల్లలు కూడా చెరుకు కుప్పగా చేరుస్తూ, గడ్డలను కట్టలుగా బళ్ల దగ్గరకు చేరుస్తారు. పై కారణాల వల్ల వలస కుటుంబాలలో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు.

**10. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజల కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుంది?**

i. వలస వెళ్లే వాళ్లలో చాలా మంది, ప్రత్యేకించి దీర్ఘకాలం వలస వెళ్లేవాళ్లు ఊరిలో ఉన్న తమ కుటుంబాలకు డబ్బులు పంపిస్తారు.

ii. భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో మూడింట ఒక వంతు కుటుంబాలు వలస సభ్యులు పంపించే డబ్బుపై ఆధారపడి ఉన్నారు.

iii. వలస వెళ్లిన కుటుంబాలు ఇల్లు, భూమి, వ్యవసాయ పరికరాలు, వినియోగ వస్తువులు కొనడం సాధారణంగా చూస్తూ ఉంటాం. వలసల వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజల కొనుగోలు శక్తి చాలా పెరుగుతుంది.

**11. వృత్తి నైపుణ్యం ఉన్న వాళ్లే అభివృద్ధి చెందిన దేశాలకు ఎందుకు వలస వెళ్లగలుగుతున్నారు? నైపుణ్యం లేని కార్మికులు ఈ దేశాలకు ఎందుకు వెళ్లలేరు?**

i. సాంకేతిక నైపుణ్యం, వృత్తి అనుభవం ఉన్న వ్యక్తులు అమెరికా, కెనడా, ఇంగ్లాండు, ఆస్ట్రేలియా వంటి అభివృద్ధి చెందిన దేశాలకు వలస వెళుతున్నారు. ఐటి నిపుణులు, డాక్టర్లు, మేనేజ్‌మెంట్ నిపుణులు ఈ రకానికి ఉదాహరణ.

ii. అభివృద్ధి చెందిన దేశాలలో సాంకేతిక వృత్తి నైపుణ్యం గల వ్యక్తుల అవసరం ఎక్కువగా ఉండడంతో ఆయా దేశాలకు వృత్తి నైపుణ్యం గల వాళ్లు ఎక్కువగా వలస వెళుతున్నారు.

iii. నైపుణ్యం లేని కార్మికులకు అభివృద్ధి చెందిన దేశాలలో ఉపాధి అవకాశాలు లేకపోవటం వలన వీరు ఈ దేశాలకు వలస వెళ్ళలేరు.

**12. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు, గ్రామీణ ప్రాంతాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు వలసల మధ్య పోలికలు, తేడాలు రాయండి.**

పోలికలు:

i. రెండు రకాల వలసలలో కూడా ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి ప్రజలు కదులుతారు.

ii. రెండు రకాల వలసలు కూడా గ్రామీణ ప్రాంతాల నుండే జరుగుతున్నాయి.

తేడాలు:

| గ్రామీణ ప్రాంతం నుండి గ్రామీణ ప్రాంతానికి వలసలు | గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాలకు వలసలు |
|---|---|
| i. ఈ వలసలకు ప్రధాన కారణాలు- వివాహం, ఉపాధి, రాజకీయ కారణాలు.<br>ii. వ్యవసాయ రంగం నుండి వ్యవసాయ రంగానికే మార్పు జరుగుతుంది. | i. ఈ వలసలకు ప్రధాన కారణం- ఉపాధి.<br>ii. ఇక్కడ వ్యవసాయ రంగం నుండి పారిశ్రామిక, సేవారంగాలకు శ్రామికుల మార్పు జరుగుతుంది. |

**13. మూడు రాష్ట్రాల ప్రజలు చాలా దూరంలోని పశ్చిమ ఆసియాకు ఎలా వెళ్లగలుగుతున్నారు?**

i. పశ్చిమ ఆసియాకి వలస వెళుతున్న కార్మికుల్లో అయిదింట ముగ్గురు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందినవారు.

ii. వీరు ఆయా దేశాలలో ఇదివరకే పనిచేస్తున్న బంధువుల ద్వారా వెళ్ళగలుగుతున్నారు.

**14. పశ్చిమ ఆసియా దేశాలలో భారతదేశం నుంచి నైపుణ్యంలేని కార్మికులనే ఎందుకు కోరుకుంటున్నారు?**

i. పశ్చిమాసియాలో ప్రధానంగా భవన నిర్మాణం, మరమత్తుల నిర్వహణ వంటి కార్యకలాపాలలో ఉపాధి అవకాశాలు ఎక్కువ.

ii. ఈ పనులలో పనిచేయటానికి ఎటువంటి నైపుణ్యం అవసరం లేదు. కావున పశ్చిమాసియా దేశాలలో భారతదేశం నుంచి నైపుణ్యం లేని కార్మికులనే కోరుకుంటున్నారు.

**15. వలస వెళ్లిన వాళ్లు ఆ ప్రాంతాలలో సమస్యలను సృష్టిస్తారా? సమస్యలను ఎదుర్కొంటారా? మీ సమాధానానికి కారణాలు రాయండి.**

వలస వెళ్లిన వాళ్లు ఆ ప్రాంతంలో సమస్యలను ఎదుర్కొంటారు. ఎందుకంటే...

i. వలస వెళ్లిన వారికి ఆ ప్రాంతం కొత్తది కావటం వలన అక్కడ నివాసం ఏర్పరుచుకోవటానికి అనేక సమస్యలను ఎదుర్కొవలసి వస్తుంది.

ii. ఉపాధి అవకాశాలను చూసుకోవటంలో ఇబ్బందులు ఎదురౌతాయి.

iii. అదే విధంగా తమ పిల్లల చదువు కొరకు ఏర్పట్లుచేసుకోవటంలో కూడా అనేక సమస్యలను ఎదుర్కొవలసి వస్తుంది.

**16. అంతర్గత, అంతర్జాతీయ వలసల ప్రభావాల మధ్య పోలికలను, తేడాలను పేర్కొనండి.**

పోలికలు:

i. రెండు రకాల వలసల వలన కూడ ప్రజల ఆర్థిక పరిస్థితులలో మార్పులు వస్తాయి.

ii. రెండు రకాల వలసలలో కూడా ప్రజలు తమ నివాస స్థానం నుండి వేరొక ప్రాంతానికి కదులుతారు.

తేడాలు:

| అంతర్గత వలసలు | అంతర్జాతీయ వలసలు |
|---|---|
| i. విదేశీ మారక ద్రవ్యం పై ప్రభావం ఉండదు. | i. విదేశీ మారక ద్రవ్యం పై ప్రభావాన్ని కలగజేస్తాయి. |
| ii. జనాభా మార్పు పై ప్రభావం ఉంటుంది. | ii. జనాభా మార్పుపై ప్రభావం ఉంటుంది. అది పెరగవచ్చు, తగ్గవచ్చు. |

# రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ

పాఠం 9

- **వ్యవసాయ కార్యకలాపాలు:** పంటలు పండించటం.
- **వ్యవసాయేతర కార్యకలాపాలు:** చిన్న చిన్న వస్తువుల ఉత్పత్తి, రవాణా, దుకాణాల నిర్వహణ.
- **ఉత్పత్తి కారకాలు:** భూమి, శ్రమ, పెట్టుబడి, వ్యవస్థాపన, సాంకేతిక పరిజ్ఞానం
- **నిర్వహక పెట్టుబడి:** రోజువారీ ఖర్చులు, ముడిసరుకు కొనుగోలు మొదలగు వాటిపై చేసే పెట్టుబడిని నిర్వహక పెట్టుబడి అందురు.
- **భౌతిక పెట్టుబడి (స్థిర పెట్టుబడి):** యంత్రాలు, పరికరాలు, భవన నిర్మాణంపై చేసే పెట్టుబడిని "భౌతిక పెట్టుబడి" అందురు.
- **బహుళ పంటల సాగు:** ఒకే విస్థీర్ణంలో సంవత్సర కాలంలో ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగుచేయటాన్ని "బహుళ పంటల సాగు" అందురు.
- **హెక్టారు:** పది వేల చదరపు మీటర్లు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కంటే తక్కువ కూలి ఎందుకు లభిస్తుంది?**

రాంపురంలో వ్యవసాయ కూలీలు అవసరమైన వారి కంటే ఎక్కువగా ఉండటం వలన తక్కువ కూలికే పనిచేయటానికి సిద్ధంగా ఉండటం వలన తక్కువ కూలీ రేటు లభిస్తుంది.

**౨. ఒకే విస్తీర్ణం ఉన్న భూమి నుంచి ఉత్పత్తిని పెంచటానికి ఉన్న వివిధ పద్ధతులు ఏమిటి? కొన్ని ఉదాహరణలతో వివరించండి.**

ఒకే విస్తీర్ణం ఉన్న భూమి నుంచి ఉత్పత్తిని పెంచటానికి ఉన్న వివిధ పద్ధతులు: i. బహుళ పంటల సాగు

ii. హరిత విప్లవం

ఉదాహరణ:

రాంపురంలో బాగా అభివృద్ధి చెందిన నీటి పారుదల వ్యవస్థ ఉన్నందు వల్ల రైతులు సంవత్సరంలో ఒకే విస్తీర్ణం ఉన్న భూమిపై మూడు పంటలు సాగు చేస్తున్నారు.

మా గ్రామంలో రసాయనిక ఎరువులను వాడి ఎక్కువ దిగుబడిని సాధిస్తున్నారు.

3. మధ్యతరగతి, పెద్ద రైతులకు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడి ఎలా సమకూరుతుంది? చిన్న రైతులకూ వీళ్ళకు మధ్య ఉన్న తేడా ఏమిటి?

 i. మధ్య తరగతి, పెద్ద రైతులకు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడి తమ పొదుపు నుండి గానీ, బ్యాంకుల నుండి గాని సమకూరుతుంది.

 ii. కానీ చిన్న రైతులుకు వ్యవసాయానికి కావలసిన పెట్టుబడి కోసం పెద్ద రైతులు లేదా వడ్డీ వ్యాపారస్థులపైన ఆధారపడతారు.

4. ఏ షరతులు మీద తేజ్‌పాల్ నుంచి సవిత అప్పు పొందింది? తక్కువ వడ్డీకి బ్యాంకు నుంచి రుణం లభిస్తే సవిత పరిస్థితి భిన్నంగా ఉండేదా?

 i. సవిత ఒక చిన్న రైతు. ఆమె దగ్గర డబ్బులేకపోవడం వల్ల తేజ్‌పాల్ అనే పెద్ద రైతు దగ్గర నాలుగు నెలల్లో తిరిగి ఇవ్వాలన్న షరతు మీద ఎక్కువ వడ్డీకి(36%) రూ.6000 అప్పుగా పొందింది.

 ii. సవిత కోత సమయంలో రోజుకు వంద రూపాయల కూలీకి తేజ్‌పాల్ పొలంలో పని చేయడానికి అంగీకరించాల్సి వచ్చింది.

 iii. అదే వ్యవసాయ రుణం బ్యాంకుల నుంచి లభిస్తే సవితకు వడ్డీ చాలా స్వల్పంగా (10%) నకు రూ.6000 అప్పుగా లభించేది. తక్కువ కూలీ రేటుకు కోతల సమయంలో పని ఒత్తిడితో తేజ్‌పాల్ పొలంలో పని చేయాల్సిన అవసరం వుండేది కాదు.

5. మీ ప్రాంతంలోని పెద్ద వాళ్లతో మాట్లాడి గత 30 సంవత్సరాలలో సాగు నీటి విధానంలోనూ, వ్యవసాయ పద్ధతులలోనూ వచ్చిన మార్పుల గురించి ఒక నివేదిక రాయండి.

 i. గతంలో సాగునీటి కోసం బావులు, చెరువులు మీద ఎక్కువ ఆధారపడేవారు. కాని ప్రస్తుతం బోరు బావులు పైన ఎక్కువగా ఆధారపడుతున్నారు.

 ii. గతంలో సాంప్రదాయ పద్దతులను అనుసరించి వ్యవసాయం చేయగా, ప్రస్తుతం ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ వ్యవసాయాన్ని చేస్తున్నారు.

6. ఉత్పత్తికి భూమి కాకుండా శ్రమ కొరతగా ఉండే పరిస్థితిని ఊహించుకోండి. అప్పుడు రాంపురం కథ ఇందుకు భిన్నంగా ఉండేదా? ఎలా?

 i. ఉత్పత్తికి భూమి కాకుండా శ్రమ కొరతగా ఉంటే అప్పుడు రాంపురం కథ భిన్నంగా ఉండేది.

 ii. ఏ విధంగా అంటే — శ్రామికులకు కూలీ ఎక్కువ లభించేది. ఆధునిక పద్ధతులతో వ్యవసాయం ఎక్కువగా చేయవలసి వచ్చేది.

7. **సాయిపూర్, మజాలి అనేవి ఉత్తర బీహార్‌లోని రెండు గ్రామాలు. రెండు గ్రామాలలోని 850 కుటుంబాల నుంచి 250 కంటే ఎక్కువ మగవాళ్లు పంజాబ్, హర్యానా గ్రామీణ ప్రాంతాలలో, ఢిల్లీ, ముంబై, సూరత్, హైదరాబాద్, నాగపూర్ వంటి నగరాలలో పనిచేస్తున్నారు. గోసాయిపూర్, మజాలి గ్రామాల నుంచి వలస వెళ్లిన వాళ్లు ఆయా ప్రాంతాలలో ఏ పని చేస్తారో రాయండి.**

i. సాధారణంగా గ్రామ ప్రాంతాల నుంచి ఎక్కువగా మగవాళ్లు నగరాలకు పనికోసం వలస పోతుంటారు. గ్రామీణ ప్రాంతంలో కేవలం పరిమిత కాలంలో మాత్రమే వ్యవసాయ పనులు లభ్యం అవుతాయి. ఉపాధి కోసం శ్రామికులు సమీప నగరాలకు ఎక్కువగా వలస పోతారు.

ii.వారు అక్కడ భవన నిర్మాణ కార్మికులుగా, చిన్న వర్తకులుగా పనిని పొందుతుంటారు.

8. **ఉత్పత్తి ప్రక్రియలో ''భూమి'' అన్న దానిని అర్థం మరొకసారి చదవండి. వ్యవసాయం కాకుండా ఇతర ఉత్పత్తి ప్రక్రియలలో భూమి ముఖ్యమైన అవసరంగా ఉన్న మరొక మూడు ఉదాహరణలు ఇవ్వండి.**

i. ప్రజలకు అవసరమైన వస్తువులు, సేవలను అందించడమే ఉత్పత్తి ఉద్దేశం.

ii. వస్తూత్పత్తికి మొదటిగా భూమి, నీళ్లు, అడవులు, ఖనిజాలు వంటి సహజ వనరులు కావాలి.

iii. ఉత్పత్తి పెంచడంతో భూమి మీద సహజ వనరులపై ఒత్తిడి పెరిగింది. ఉత్పత్తి పద్ధతులను సమీక్షించి వనరులను సుస్థిర విధానంలో ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

iv. మార్కెట్ల నిర్మాణం కోసం, రోడ్లు, రవాణా మొదలైన మౌలిక సదుపాయాల కల్పనకు ఉత్పత్తి తప్పని సరి. వీటి కోసం పట్టణ ప్రాంతంలో అవసరం ఏర్పడుతుంది.

9. **ఉత్పత్తికి, ప్రత్యేకించి వ్యవసాయానికి అవసరమైన నీరు ఒక సహజ వనరు. ఇప్పుడు నీటిని పొందటానికి, దీని వినియోగానికి ఎక్కువ పెట్టుబడి అవసరమవుతుంది. ఈ వాక్యాలను వివరించండి.**

i. విద్యుత్ శక్తితో నడిచే బోరు బావుల ద్వారా తేలికగా ఎక్కువ విస్తీర్ణానికి సాగునీటిని అందించవచ్చు.

ii. భారతదేశంలో అన్ని గ్రామాలకు సాగునీటి సదుపాయం లేదు. సాగు నీటి విస్తీర్ణంలో 40 శాతం కంటే తక్కువ విస్తీర్ణానికి సాగు నీటి సదుపాయం ఉంది.

iii. భారతదేశం అంతటా సాగునీటికి ముఖ్యంగా భూగర్భ జలాల మీదే ఆధారపడి ఉన్నారు. ఫలితంగా దేశవ్యాప్తంగా భూగర్భజలాలు గణనీయంగా పడిపోతున్నాయి.

iv. సాగునీటికై రైతులు డీజిలు, విద్యుత్తు కై ఎక్కువగా పెట్టుబడులు పెట్టాల్సి వస్తుంది.

10. **పట్టణ ప్రాంతాలలో వస్తువుల ఉత్పత్తికి కూడా భూమి అవసరం. గ్రామీణ ప్రాంతంలో భూవినియోగానికి, దీనికి తేడా ఏమిటి?**

పట్టణ ప్రాంతాల్లో వస్తువుల ఉత్పత్తికి కూడా భూమి అవసరం కానీ ఇది గ్రామీణ ప్రాంత అవసరాలకు భిన్నంగా వుంది. పరిశ్రమ స్థాపనకు, రవాణా కోసం భూమి అవసరమవుతుంది.

# పాఠం 10 ప్రపంచీకరణ

- **ప్రపంచీకరణ:** ప్రపంచంలోని దేశాల మధ్య ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సంబంధాలు కలిగిఉండటాన్ని "ప్రపంచీకరణ" అందురు.
- **అంతర్జాతీయ ఆర్థిక ప్రవాహాలు:** 1. వస్తువులు, సేవల ప్రవాహం, 2. శ్రమ ప్రవాహం, 3. పెట్టుబడి ప్రవాహం
- **అరబ్ వసంతం:** అరబ్ దేశాలు అయిన పశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలలో ట్యునీషియా, ఈజిప్టు వంటి అనేక దేశాలు ఒక దానితో ఒకటి ప్రభావితమై నియంతలను తొలగించటానికి విప్లవాలు చోటు చేసుకొవటాన్ని "అరబ్ వసంతంగా" ప్రసార మాధ్యమాలు పేర్కొన్నాయి.
- **MNC:** Multi National Company ( బహుళ జాతి సంస్థ )
- **బహుళ జాతి సంస్థ:** ఒకటి కంటే ఎక్కువ దేశాలలో తమ కార్యకలాపాలను నిర్వహించు సంస్థను బహుళ జాతి సంస్థ అందురు.
- **జాయింట్ వెంచర్లు:** బహుళ జాతి సంస్థలు ఆయా దేశాల స్థానిక కంపెనీలతో కలిసి ఉత్పత్తి చేపట్టడాన్ని "జాయింట్ వెంచర్లు" అందురు.
- **విదేశీ వాణిజ్యం:** ఒక దేశం వేరొక దేశం తో చేసే వ్యాపారాన్ని విదేశీ వాణిజ్యం అందురు.
- **విదేశీ పెట్టుబడి:** ఇతర దేశ కంపెనీలు గాని, వ్యక్తులు గాని, ప్రభుత్వాలు గాని ఒక దేశంలో పెట్టే పెట్టుబడిని విదేశీ పెట్టుబడి అందురు.
- **ప్రపంచీకరణకు దోహదం చేసిన అంశాలు:** సాంకేతిక పరిజ్ఞానం, సరళీకరణ, వాణిజ్య అవరోధాలు తొలగింపు.
- **E-mail:** ఎలక్ట్రానిక్ మెయిల్.
- **సరళీకరణ (ఆర్థిక సరళీకరణ):** విదేశీ వాణిజ్యం పై ఎటువంటి నియంత్రణలు లేకపోవటాన్ని సరళీకరణ అందురు. మనదేశంలో ఈ విధానాన్ని 1991 నుండి అమలుచేస్తున్నారు.
- **వాణిజ్య అవరోధాలు:** విదేశీ వాణిజ్యంపై నియంత్రణలను విధించే అంశాలను వాణిజ్య అవరోధాలు అందురు. ఉదా: దిగుమతి సుంకం.
- **WTO:** World Trade Organisation ( ప్రపంచ వాణిజ్య సంస్థ).

- **భారత దేశం ప్రపంచీకరణ ప్రభావం:** 1. వినియోగదారులకు ముఖ్యంగా పట్టణంలోని సంపన్నులకు మేలు జరిగింది. వీళ్ల ఎంచుకోవడానికి అనేక వస్తువులు లభించాయి. 2. ఉత్పత్తులలో నాణ్యత పెరిగి, ధరలు తగ్గాయి. 3. కొత్త ఉద్యోగ అవకాశాలు ఏర్పడ్డాయి. 4.చిన్న ఉత్పత్తిదారులు అధికంగా నష్ట పోయారు.
- **WB:** World Bank (ప్రపంచ బ్యాంక్)
- **IMF:** International Monetary Fund (అంతర్జాతీయ ద్రవ్య నిధి)
- **జాతీయ రాజ్యం:** ఒకే భాష, ఒకే జాతి ప్రాతిపదికన ఏర్పడిన దేశాన్ని జాతీయ రాజ్యం అందురు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. విదేశీ పెట్టుబడి, వాణిజ్యాలపై భారత ప్రభుత్వం అవరోధాలు కల్పించటానికి గల కారణాలు ఏమిటి? ఈ అవరోధాలను తొలగించాలని అది ఎందుకు అనుకుంది?**

i. స్వాతంత్ర్యం పొందిన తరువాత భారత ప్రభుత్వం విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడులకు అవరోధాలు విధించింది. దేశంలోనే ఉత్పత్తి దారులకు విదేశీ పోటీ నుంచి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని భావించింది.

ii. అత్యవసర వస్తువులు యంత్రాలు, రసాయనిక ఎరువులు, ముడి చమురు వంటి వాటి దిగుమతిని మాత్రమే ప్రభుత్వం అనుమతించింది.

iii. అయితే, 1991 నుంచి మొదలుకొని దీర్ఘకాల ప్రభావం చూపించేలా భారతదేశ విధానాలలో మార్పులు చేశారు.

iv. భారతీయ ఉత్పత్తి దారులు ప్రపంచ వ్యాప్త ఉత్పత్తి దారులతో పోటీ పడాల్సిన సమయం వచ్చిందని ప్రభుత్వం నిర్ణయించింది.

v. పోటీ ఫలితంగా దేశంలోని ఉత్పత్తి దారులు తమ నాణ్యతను మెరుగుపరుచుకోవలసి ఉంటుంది కాబట్టి వాటి పనితీరు మెరుగు అవుతుంది అని భావించారు.

**2. కార్మిక చట్టాల సడలింపు కంపెనీలకు ఏ విధంగా సహాయపడుతుంది?**

i. కార్మిక చట్టాల సడలింపు వల్ల కంపెనీలు తక్కువ వేతనాలకు పనిచేయించుకోడానికి తగినంత మంది కార్మికులు లభ్యమవుతుండడం వల్ల ఎక్కువ పని గంటలు వారిచే పనిచేయించుకొని అవి లాభించాయి.

ii. కార్మిక చట్టాల సడలింపు కంపెనీలకు ఉత్పత్తి పెంచుకోవడంలో సహాయపడ్డాయి.

**3. ఉత్పత్తిని చేపట్టడానికి, దానిని నియంత్రించడానికి, ఇతర దేశాలలో స్థిరపడడానికి బహుళజాతి సంస్థలు అవలంబించే విధానాలు ఏమిటి?**

i. బహుళజాతి సంస్థలు చౌకగా లభ్యమగు శ్రామికులు, ఇతర సహజ వనరులు పుష్కలంగా వున్న దేశాలలో వస్తూత్పత్తి చేయడానికి తమ సంస్థలను నెలకొల్పడం.

ii. బహుళజాతి సంస్థలు తమ వస్తువులను ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి చేస్తున్నాయి.

iii. స్థానిక కంపెనీలతో బహుళజాతి సంస్థలు భాగస్వామ్యం ఏర్పరుచుకోవటం.

**5. అభివృద్ధి చెందుతున్న దేశాలు వాణిజ్యం, పెట్టుబడులలో సరళీకృత విధానాలను అవలంబించాలని అభివృద్ధి చెందిన దేశాలు ఎందుకు కోరుకుంటున్నాయి? దీనికి ప్రతిగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏ షరతులను కోరాలి?**

i. సరళీకృత విధానాలను అభివృద్ధి చెందుతున్న దేశాలు అవలంబించడం వల్ల అభివృద్ధి చెందిన దేశాల బహుళజాతి సంస్థలు తమ ఉత్పత్తి కంపెనీలను ఆయా దేశాలలో నెలకొల్పగలుగుతున్నాయి.

ii. అంతర్జాతీయ వ్యాపారం అనగా ఎగుమతులు, దిగుమతుల పరిమాణం పెరగడం వల్ల అభివృద్ధి చెందిన దేశాలు లాభాలను సాధిస్తున్నాయి.

iii. తక్కువ వేతనానికి పని చేసే కార్మికుల లభ్యత అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉండడం వల్ల, బహుళజాతి సంస్థలకు ఉత్పత్తి వ్యయం తగ్గి వస్తువు ధరను సరసమైన విధంగా వుంచడం వల్ల లాభాలు చేకూర్చుకుంటున్నాయి.

iv. ప్రతిఫలంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు బహుళజాతి సంస్థల నుంచి దిగుమతి చేస్తున్న వస్తువులపై దిగుమతి సుంకాలు విధించరాదని, ఆయా దేశాల నుంచి వస్తువుల దిగుమతి పై ఎలాంటి షరతులు, అడ్డంకులు విధించరాదని కోరాలి.

**6. ''ప్రపంచీకరణ ప్రభావం ఒకే రకంగా లేదు'' ఈ వాక్యాన్ని వివరించండి.**

i. ప్రపంచీకరణ వల్ల వినియోగదారులకు, ప్రత్యేకించి పట్టణాలలోని సంపన్నులకు మేలు జరిగింది.

ii. అనేక ఉత్పత్తులలో నాణ్యత పెరిగి, ధరలు తగ్గాయి. ఫలితంగా ప్రజలు మెరుగైన జీవన ప్రమాణాలు అనుభవిస్తున్నారు.

iii. భారతదేశ అతిపెద్ద కంపెనీలలో అనేకం పెరిగిన పోటీ వల్ల ప్రయోజనం పొందాయి.

iv. ప్రపంచీకరణ ప్రయోజనాలు సమానంగా పంపిణీ కాలేదు. సంపన్న వినియోగదారులకు, నైపుణ్యం, విద్య, అపార సంపద ఉన్న ఉత్పత్తి దారులకు అది ప్రయోజనకరంగా ఉంది.

v. వేలాది మంది చిన్న ఉత్పత్తి దారులకు, కార్మికులకు వాళ్ల ఉపాధికి, హక్కులకు భంగం కలుగుతోంది.

vi. వాణిజ్యం,పెట్టుబడులు, వలస వంటి అంతర్జాతీయ ఆర్థిక విధానాలలో ధనిక పాశ్చాత్య దేశాలు మిగిలిన ప్రపంచాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.

vii. పేద దేశాలలో దీని వల్ల ప్రజాస్వామ్యం, కార్మికుల హక్కులు, పర్యావరణానికి భంగం కలుగుతుంది అని విమర్శకులు వాదిస్తున్నారు.

**7. వాణిజ్య, పెట్టుబడి విధానాలను సరళీకరించడం వల్ల ప్రపంచీకరణ ప్రక్రియకు మేలు ఎలా జరిగింది?**

i. సరళీకృత ఆర్థిక విధానం వల్ల అనేక బహుళజాతి సంస్థలు తమ వస్తు ఉత్పత్తి కార్యక్రమాలను, వాణిజ్య లావాదేవీలను అభివృద్ధి చెందిన దేశాలలో విస్తరించాయి.

ii. బహుళజాతి సంస్థలు స్థానిక సంస్థలతో సంబంధాలు ఏర్పర్చుకుని వాణిజ్యాన్ని విస్తరించాయి.

iii. నేరుగా విదేశీ పెట్టుబడులు పెరగడం వల్ల దేశీయ ఉపాధి కల్పనకు అవకాశాలు పెరిగాయి.

**8. దేశాల మధ్య మార్కెట్ అనుసంధానానికి విదేశీ వాణిజ్యం ఎలా దోహదం చేస్తుంది? ఇక్కడ ఇచ్చినవి కాకుండా కొత్త ఉదాహరణలతో దీనిని వివరించండి.**

i. అధిక విదేశీ పెట్టుబడులు, అధిక విదేశీ వాణిజ్యం వల్ల వివిధ దేశాల ఉత్పత్తి, మార్కెట్ల మధ్య అనుసంధానం పెరిగింది.

ii. ప్రపంచీకరణ ప్రక్రియలో బహుళజాతి సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

iii. దేశాల మధ్య వస్తు సేవలు పెట్టుబడులు, సాంకేతిక విజ్ఞానం పెరుగుతున్నాయి.

iv. కొన్ని దశాబ్దాల క్రితంతో పోలిస్తే ప్రపంచంలోని ప్రాంతాల మధ్య దగ్గర సంబంధాలు ఏర్పడ్డాయి.

v. ఉదాహరణకు భారతదేశం గల్ఫ్ దేశాలకు కావాల్సిన ఆహార పదార్థాలను ఎగుమతి చేసి, దేశానికి కావలసిన పెట్రోలియం ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటుంది.

**9. ఇద్దరు వ్యక్తులు వాదించుకోవడం మీరు వింటున్నారు. ఒకరు ప్రపంచీకరణ మన దేశ అభివృద్ధిని కుంటుపరిచిందని అంటున్నారు. మరొకరు భారతదేశం అభివృద్ధి చెందడానికి ప్రపంచీకరణ సహాయపడుతోందని అంటున్నారు. వాదనలకు మీరు ఎలా స్పందిస్తారు?**

ప్రపంచీకరణ భారతదేశం అభివృద్ధి చెందడానికి సహాయపడుతోందని నేను భావిస్తున్నాను. దీని వల్ల మన దేశంలో వాణిజ్యంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందని అభిప్రాయపడుతున్నాను.

**10. ప్రపంచీకరణ భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది, ఇప్పటి నుంచి ఇరవై ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో మీ ఊహలకు కారణాలను పేర్కొనండి.**

i. ప్రపంచీకరణ వల్ల ప్రజాస్వామ్యం, కార్మికుల హక్కులు, పర్యావరణానికి భంగం కలుగుతుంది.

ii. అయితే, ప్రపంచీకరణ వల్ల సాంకేతిక పరిజ్ఞానం వృద్ధి చెందినది. బహుళజాతి సంస్థలు విస్తరిస్తాయి.

iii. చిన్న ఉత్పత్తి దారులు పోటీకి నిలబడలేక కనుమరుగైపోతారు. అయితే, అన్ని వినియోగ వస్తువుల ధరలు క్రమంగా తగ్గుతున్నాయి.

iv. విదేశీ వాణిజ్యం,పెట్టుబడులలో ఎక్కువ స్థాయిలో పోటీ పెరిగిపోతుంది.

v. ప్రపంచీకరణ వల్ల జాతీయ భావన, జాతీయ రాజ్యాలు అంతరించిపోతాయి.

vi. ప్రస్తుత ప్రపంచ పరిణామాలే నా ఊహకు కారణం.

**11. ఖాళీలను పూరించండి**

భారతీయ కొనుగోలుదారులకు రెండు దశాబ్దాల క్రితంతో పోలిస్తే ఇప్పుడు సరుకుల ఎంపికకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. **(ప్రపంచీకరణ)** ప్రక్రియ వల్ల ఇది సాధ్యమయ్యింది. అనేక ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన సరుకులను భారతదేశ మార్కెట్లలో అమ్ముతున్నారు. దీని అర్థం ఇతర దేశాలతో **(వాణిజ్యం)** పెరుగుతోంది. అంతేకాకుండా మనం మార్కెట్లో చూస్తున్న అనేక బ్రాండ్లను బహుళజాతి సంస్థలు భారతదేశంలోనే ఉత్పత్తి చేసి ఉండవచ్చు. బహుళజాతి సంస్థలు **(చౌకగా దొరకు శ్రామికులు, వనరులు)** కారణంగా భారతదేశంలో పెట్టుబడులు పెడుతున్నాయి. మార్కెట్లో వినియోగదారుల ఎంపికకు అవకాశాలు పెరిగాయి **కానీ (నాణ్యత, ధరల)** వల్ల ఉత్పత్తిదారుల మధ్య **(పోటీ)** తీవ్రతరం అయ్యింది.

**12. కిందివాటిని జతపరచండి**

| | | |
|---|---|---|
| 1. బహుళజాతి సంస్థలు తక్కువ ధరకు చిన్న ఉత్పత్తిదారుల నుంచి కొంటాయి. | ( ఆ ) | (అ) వాహనాలు |
| 2. వస్తువుల వాణిజ్యాన్ని నియంత్రించడానికి కోటాలు, పన్నులు ఉపయోగిస్తారు. | ( ఉ ) | (ఆ) దుస్తులు, పాదరక్షలు, కీడాపరికరాలు |
| 3. విదేశాలలో పెట్టుబడులు పెట్టిన భారతీయ కంపెనీలు | ( ఈ ) | (ఇ) కాల్ సెంటర్లు |
| 4. సేవల ఉత్పత్తి విస్తరించడానికి సమాచార సాంకేతిక రంగం (IT) దోహదపడింది | ( ఇ ) | (ఈ) టాటా మోటర్స్, ఇన్ఫోసిస్, రాన్‌బాక్సి |
| 5. భారతదేశంలో ఉత్పత్తి చేయడానికి అనేక బహుళజాతి సంస్థలు కర్మాగారాల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టాయి. | ( అ ) | (ఉ) వాణిజ్య అవరోధాలు |

## పాఠం 11 ఆహార భద్రత

- **ఆహార భద్రత:** ప్రజలందరకు ఆహారం అందుబాటులో వుండే పరిస్థితిని ఆహార భద్రత అందురు.
- **ఆహార ఉత్పతి:** ఆహార ధాన్యాలను ఉత్పత్తిచేయటాన్ని ఆహార ఉత్పత్తి అందురు.
- ఆహార ఉత్పత్తి పెరిగితే ఆహార భద్రతను కల్పించటానికి అవకాశం ఏర్పడుతుంది.
- **ఆహార అందుబాటు:** ఉత్పత్తి చేయబడిన ఆహార ధాన్యాలను ప్రజలు వినియోగానికి లభించేటట్లు చేయటాన్ని ఆహార అందుబాటు అందురు.
- ఆహార ఉత్పత్తి తో పాటు ఆహార అందుబాటు అనేది ఆహార భద్రతలో ముఖ్య భావన.
- పట్టణ ప్రాంతంలో ఒక వ్యక్తికి రోజు వారీ కావల్సిన ఆహారం **2100 కాలరీలు**
- గ్రామీణ ప్రాంతంలో ఒక వ్యక్తికి రోజు వారీ కావల్సిన ఆహారం **2400 కాలరీలు**
- **PDS:** Public Distribution System (ప్రజా పంపిణీ వ్యవస్థ)
- **ప్రజా పంపిణీ వ్యవస్థ:** ప్రజలందరికి ముఖ్యంగా పేదవారికి ఆహార ధాన్యాలను చౌక ధరలకే సరఫరా చేసే వ్యవస్థే ప్రజాపంపిణీ వ్యవస్థ.
- **FCI:** Food Corporation of India ( భారత ఆహార సంస్థ)
- **MSP:** Minimum Support Price (కనీస మద్దతు ధర)

- **బఫర్ నిల్వలు:** భారత ప్రభుత్వం భారత ఆహార సంస్థ ద్వారా కొని నిల్వ చేసే ఆహార ధాన్యాలను బఫర్ నిల్వలు అందురు.
- **కనీస మద్దతు ధర:** ఆహార ధాన్యాలకు , వాటి ఉత్పత్తి చేయటానికి అగు ఖర్చు ఆధారంగా ప్రభుత్వం ప్రకటించిన ధరను కనీస మద్దతు ధర అందురు.
- **ఆహార భద్రతను సాధించటానికి మన రాష్ట్రంలో అమలు చేయబడుతున్న కార్యక్రమాలు:** పాఠశాలలో మధ్యాహ్న భోజనం, అంగనవాడి కేంద్రాలలో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహార సరఫరా, రేషన్ షాపులు ద్వారా ఆహార ధాన్యాల సరఫరా.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. ప్రకృతి వైపరీత్యం వల్ల ఒక సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిందని అనుకుందాం. ఆ సంవత్సరంలో ఆహార ధాన్యాల లభ్యత పెరగడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలి?**

ప్రకృతి వైపరీత్యం వల్ల ఒక సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గితే ప్రభుత్వం దిగువ చర్యలు తీసుకోవాలి.

i. ఆహార లభ్యత పెంచడానికి ప్రభుత్వం నుంచి బఫర్‌నిల్వలు ఉపయోగించుకోవడం ముఖ్యమైన మార్గం.

ii. ప్రభుత్వం తన దగ్గర ఉన్న నిల్వల నుంచి ప్రజలకు కావలసిన బియ్యం అమ్మడం ద్వారా దాని లభ్యతను పెంచవచ్చు.

iii. ఆహార ధాన్యాల లభ్యత పెంచడానికి దిగుమతులు మరొక మార్గం.

**2. ఆహార ఉత్పత్తి పెరగడానికి ఆహార భద్రతకు మధ్య గల సంబంధాన్ని వివరించండి**

i. ఆహార భద్రతకుసరిపోయేటంత ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడం ముఖ్యమైన అవసరం. దీని అర్థం అధిక మొత్తంలో ఆహార పదార్థాలను రైతులు పండించగల పరిస్థితులను భారతదేశ ప్రభుత్వం కల్పించాలి.

ii. గత కొద్ది దశాబ్దాలుగా సాగు కింద ఉన్న భూమి ఇంచుమించు స్థిరంగా ఉంది. కనుక, ఆహార ఉత్పత్తి పెరగడానికి దిగుబడులు ముఖ్యమవుతాయి.

iii. ఆహార ఉత్పత్తి పెరగడానికి, ఆహార భద్రతకు మధ్య అనులోమ సంబంధం కలదు.

iv. ఆహార ఉత్పత్తి పెరిగితే ఆహార భద్రత పెరుగుతుంది. ఆహార ఉత్పత్తి తగ్గితే ఆహార భద్రత కూడా తగ్గుతుంది.

**3. బరువు తక్కువగా ఉండడానికి, ఆహార అందుబాటుకు మధ్య గల సంబంధాన్ని తెలియజేయడానికి మీ ప్రాంతం నుంచి ఒక ఊహాజనిత ఉదాహరణ ఇవ్వండి**

i. జాతీయ పోషకాహార సంస్థ చేసిన సర్వే ప్రకారం దే శంలోని పలు రాష్ట్రాలలో 1 నుంచి 5 సంవత్సరాల వయసున్న పిల్లల్లో 45% మంది తక్కువ బరువు ఉన్నారు.

ii. బరువుకు, ఆహార అందుబాటుకు మధ్య ప్రత్యక్ష సంబంధం కలదు.

iii. ఉదాహరణకు మా ప్రాంతంలో రాము అనే అబ్బాయికి సరైనా ఆహారం అందుబాటులో లేకపోవటం వలన బరువు తక్కువగా ఉన్నాడు.

**5. ''ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదు''. ఈ వ్యాఖ్యానానికి వాదనలు పేర్కొనండి.**

i. భారతదేశంలో ఆహార ధాన్యాలు అందుబాటులో ఉండడానికి ప్రజలకు చౌక ధరల దుకాణాలు ఎంతో ముఖ్యమైనవి.

ii. చౌక ధరల దుకాణాలు అందరికీ తక్కువ ధరలతో ఆహార ధాన్యాలు అందిస్తున్నాయి.

iii. 2013లో భారత ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టం అనే ఒక కొత్త చట్టం చేసింది. ఇది ప్రజలకు ఉన్న ఆహారాన్ని పొందే హక్కుకు చట్టబద్ధత నిచ్చింది.

iv. ఈ చట్టం ప్రకారం తక్కువ ఆదాయం ఉన్న కుటుంబంలోని ప్రతి వ్యక్తికి సబ్సిడీ ధరకు 5 కిలోల ఆహార ధాన్యాలు అందుతాయి.

v. పై విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదు.

**6. తప్పు వాక్యాలను సరి చేయండి.**

i. ఆహార భద్రత సాధించడానికి ఆహార ఉత్పత్తిని మాత్రమే పెంచితే సరిపోతుంది. (తప్పు)

ఆహార భద్రత సాధించడానికి ఆహార ఉత్పత్తి ఆహార లభ్యతఆహార సక్రమ పంపిణీ సమర్థవంతమైన ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపుల ద్వారా చౌకగా అందించుట మొదలైనవి కావాలి.

ii. ఆహార భద్రత సాధించడానికిఒకే పంటసాగును ప్రోత్సహించాలి. (తప్పు)

ఆహార భద్రతకు బహుళ పంటల నమునా తప్పని సరి. పంట మార్పిడి చేయాలి.

iii. తక్కువ ఆదాయం ఉన్న ప్రజలలో తక్కువ కాలరీల వినియోగం ఎక్కువగా ఉంటుంది. (అవును)

iv. ఆహార భద్రత సాధించడంలో చట్ట సభల ప్రాధాన్యత ఎక్కువ. (అవును)

v. పిల్లల్లో పోషకాహార లోపాన్ని సరిచేయడానికి ప్రజా పంపిణీ వ్యవస్థ ఉపయోగించవచ్చు. (అవును)

**7.** గ్రామీణ ప్రాంతాలలో కాలరీల వినియోగం గత కొద్ది కాలంగా **(తగ్గింది)**. 2004-05లో తలసరి సగటు కాలరీల వినియోగం అవసరమైన దానికంటే **(తక్కువగా)** ఉంది. పట్టణ ప్రాంతంలో ఉంటున్న వ్యక్తికి రోజుకు కనీసం 2100 కాలరీలు అవసరం. పట్టణ ప్రాంతంలో 2004-05లో కాలరీల అవసరం వినియోగం మధ్య అంతరం **(ఎక్కువ)**.

## పాఠం 12 సమానత - సుస్థిర అభివృద్ధి

- **పర్యావరణం:** నేల, నీరు, గాలి మొదలకు అంశాలను కలిపి పర్యావరణం అందురు.
- **పర్యావరణ వనరుల సరఫరా విధి:** వనరులను అందించటంలో పర్యావరణ సామర్థ్యాన్ని ''పర్యావరణ వనరుల సరఫరా విధి'' అందురు.

- **పర్యావరణ శుద్ధి చేసే విధి:** కాలుష్యాన్ని పర్యావరణం గ్రహించి ప్రమాదరహితంగా మార్చే శక్తిని "పర్యావరణం శుద్ధి చేసే విధి" అందురు.
- **రాచెల్ కార్సన్** అన్న మహిళా 1962 లో **"సైలెంట్ స్ప్రింగ్"** అనే పుస్తకంలో మనుషులు, పక్షులుపై **డిడిటి** ప్రభావాన్ని వివరించారు.
- **నర్మద బచావో ఆందోళన్:** నర్మద నదిపై సర్దార్ సరోవర్ ఆనకట్ట నిర్మాణానికి వ్యతిరేకంగా మేధా పాట్కర్ నాయకత్వంలో ఈ ఉద్యమం జరిగింది.
- **చిప్కో ఉద్యమం:** ఉత్తరాఖండ్ లో చెట్ల సంరక్షణ కొరకు ఈ ఉద్యమం జరిగింది.
- **సుస్థిర అభివృద్ధి:** భవిష్యత్ తరాల వారి అవకాశాలను దెబ్బ తీయకుండా వనరులను మిగుల్చుతూ సాధించిన అభివృద్ధినే సుస్థిర అభివృద్ధి అందురు.
- **ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ:** తెలంగాణలోని మెదక్ జిల్లా జహీరాబాద్ మండలంలోని గ్రామస్తులు చిరు ధాన్యాలను ఉత్పత్తి చేసి సమీప గ్రామాలకు కూడా సరఫరా చేయడాన్ని "ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ" గా పిలవటం జరుగుతుంది.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. జల సింధి గ్రామ ప్రజలు తమ ఊరి నుంచి తరలి వెళ్లడాన్ని ఎందుకు తిరస్కరించారు?**

i. జలసింధి గ్రామ ప్రజలు వారి భూములను నర్మదా నది తీరాన ఎన్నో తరాల నుంచి సేద్యం చేస్తూ జీవిస్తున్నారు. వారి శ్రమతో అనేక రకాల ఆహార ధాన్యాలు వారు పండిస్తారు. వారికి డబ్బుతో పని లేదు. వారు వాగులకు కాలువలు చేసి వారి పంటలకు నీళ్లు పెట్టుకుంటారు.

ii. వారికి వ్యవసాయంతో పాటు పశు సంపద ఎంతో ముఖ్యమైనది. వారి పశువులను మేపుటకు కావలసినంత మేత, నీళ్లు సంవృద్ధిగా అక్కడ దొరుకుతున్నాయి.

iii.వారికి అనారోగ్యం కలిగితే, స్థానికంగా అడవిలో దొరుకు ఔషధాలను వైద్యులు తెచ్చినయం చేస్తారు. వారు నర్మదా నది తల్లి చల్లని కడుపులో సంతృప్తికరమైన జీవితాలు గడుపుతున్నారు.

iv. అందువల్ల ఆ గ్రామ ప్రజలు వారి ఊరు వదిలి వెళ్లడాన్ని తిరస్కరించారు.

**2. ఖనిజాలు, ఇతర సహజ వనరులను వేగంగా సంగ్రహించడం వల్ల భవిష్యత్తు అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయి. మీరు ఏకీభవిస్తారా?**

i. ఖనిజాలు, ఇతర సహజ వనరులను వేగంగా సంగ్రహించడం వల్ల భవిష్యత్తు అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయి అనే వాక్యంతో నేను ఏకీభవిస్తాను.

ii. ప్రస్తుత అవసరాల కోసం ఖనిజాలను అధిక మొత్తంలో వేగంగా వినియోగించుకోవడంవల్ల భవిష్యత్తు అవసరాలకు అవి మిగలవు.

iii.ఆధునిక పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి వల్ల సహజ వనరులు,ఖనిజాలు అధికంగా వెలికి తీసి వినియోగించడం వల్ల వాటి నిల్వలు తగ్గుతున్నాయి.

**3. ''స్థానిక జనజీవనానికి, జీవనోపాధులు, పరిసరాలతో సహజీవనం చేసే జీవన విధానానికి పర్యావరణం చాలా ముఖ్యమైనది''వివరించండి.**

i. గ్రామీణ ప్రాంతంలో ఉండే చాలా మంది ప్రజల జీవితాలకు, పర్యావరణానికి మధ్య బలమైనసంబంధం ఉంది.

ii. పర్యావరణం అందుబాటులో ఉన్నప్పుడు దాని నుంచి వాళ్లు అనేక అవసరాలు తీర్చుకుంటారు. అదే లేకపోతే, వాటికి డబ్బులు చెల్లించాల్సి వస్తుంది.

iii. నిర్వాసితులకు స్థానిక పర్యావరణం లేకపోతే వాళ్ల జీవితాలు శూన్యమైపోతాయి. స్వయం సంవృద్ధి దశ నుంచి ఒక్కసారిగా కొరతలోకి విసిరేసినట్లు ఉంటుంది. వాళ్లు 'పేదరికం'లోకి వెళ్లిపోతారు.

iv. నిర్వాసితులు వారి పర్యావరణం కలుషితమైనా, విధ్వంసమైనా ఎక్కువగా నష్టపోతారు.

v. పర్యావరణం, సుస్థిరత అంశాలు సమానత అన్న అంశంతో బలంగా ముడిపడి ఉన్నాయి.

vi. ప్రజలతో పాటు సాంప్రదాయ జ్ఞానం మాయమైపోతుంది. సుసంపన్నమైన పర్యావరణ జీవవైవిధ్యత అంతరించిపోతుంది.

**4. ''ఇది మా పూర్వీకుల భూమి. దీనిపై మాకు హక్కు ఉంది. దీనిని కోల్పోతే మా చేతికి పారలు, గడ్డపారలు వస్తాయి తప్ప ఇంకేమి మిగలదు''.....అన్న బావా మహాలియా మాటలు వివరించండి.**

i. జలసింధి గ్రామ ప్రజలు నర్మదా నది తీరానతరతరాలగా సేద్యం చేస్తూ ప్రకృతితో మమేకమై జీవితాలను కొనసాగిస్తున్నారు. వారు అడవిని నమ్ముకొని జీవితాలు గడుపుతున్నారు.

ii. అటువంటి భూమిని కోల్పోతే సర్వం కోల్పోయినట్లే అన్న విషయం బావా మహాలియా మాటలలో తెలుస్తుంది.

**5. వాతావరణ మార్పు ప్రభావం అన్ని దేశాలపై ఉంటుందని ఎందుకనుకుంటున్నారు?**

i. వాతావరణం అనగా భూమి చుట్టూ ఆవరించియున్న వాయువుల పొర. దీనికి వ్యాకోచించే గుణం వుంది.

ii. కావున వాతావరణ మార్పు ప్రభావం భూమి మొత్తం అన్ని దేశాలపైన వుంటుంది.

**6. భూమి సగటు ఉష్ణోగ్రతలను ప్రజలందరికీ సహజ వనరుగా పరిగణించాలా?**

i. భూమి సగటు ఉష్ణోగ్రత13 డిగ్రీల సెంటిగ్రేడ్.

ii. దీని వల్ల భూమిపై మానవ జీవనం గడపడం సాధ్యమవుతుంది.

iii. కావున భూమి సగటు ఉష్ణోగ్రతలను ప్రజలందరికీ సహజ వనరుగా పరిగణించాలి.

**8. తెలంగాణలోని జహీరాబాద్ మండలంలోని 'ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ' నుంచి ఏ గుణపాఠాలు నేర్చుకోవచ్చు?**

i. సంప్రదాయ పంటల నమూనా'పై సేద్యం కొనసాగించడం వల్ల వర్షాధారంగా భూములను సాగుచేయవచ్చు.

ii. చిరుధాన్యాల వల్ల ఎక్కువ పోషకాలు పొందవచ్చు.

iii. ఆహారంలో స్వయం సమృద్ధికి చిరుధాన్యాల సాగు మేలైనది.

iv. ఆహార కొరత తగ్గించి ఆహార భద్రత పెంపొందించును.

v. జహీరాబాద్ రైతులు తమ పూర్వీకుల సంప్రదాయక ఆహార ధాన్యాల విలువను గ్రహించి పంటలు పండిస్తున్నారు.

**౯. ''చివరిగా వ్యర్థ పదార్థాలు, కాలుష్యం తక్కువగా ఉండేలా మన జీవన సరళిని మార్చుకోవడం పైనా పర్యావరణ సమస్యల పరిష్కారం ఆధారపడి ఉంది''.**

**మన జీవన శైలి పర్యావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది? మీ నేపథ్యం నుంచి కొన్ని ఉదాహరణలు తీసుకొని దీన్ని వివరించండి.**

i. మానవ జీవన శైలిలోని మార్పులు పర్యావరణాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. మనం పీల్చుకునే గాలి పరిశ్రమల నుంచి విడుదలవుతున్న కాలుష్యాల వల్ల కలుషితమవుతుంది.

ii. పారిశ్రామికీకరణ వల్ల అనేక కాలుష్యాలు భూమిలోకి విడుదల చేయడంతో నేల, నీరు కలుషితం అవుతున్నాయి.

iii. సారవంతమైన నేలలు రసాయినిక కాలుష్యాల కారణంగా ప్రమాదకరమైన ప్రాంతాలుగా మారిపోతున్నాయి.


iv. విద్యుత్ శక్తి ఉత్పత్తి ప్రక్రియలో విడుదలవుతున్న కార్బన్-డై-ఆక్సైడ్ వాయువుల వల్లగాలి కాలుష్యం పెరిగి 'గ్లోబల్ వార్మింగ్'కు దారితీస్తూ, ఆమ్ల వర్షాలకు కారణమవుతోంది.

**10. ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో చెత్త, కాలుష్య విడుదల సమస్యలను అధిగమిస్తున్న వివిధ పద్ధతులను పేర్కొనండి.**

i. 3R ( Recycle, Reuse, Reduce) అను పద్ధతిని ప్రస్తుత ప్రపంచంలో ఎక్కువ ప్రాంతాలలో అనుసరిస్తూ చెత్త, కాలుష్య విడుదల సమస్యలను అధిగమిస్తున్నాయి.

# పేపర్-1

# సమాచార నైపుణ్యాలు



# భారతదేశం : భౌగోళిక స్వరూపాలు

## పాఠం 1

**1. భారతదేశ భౌగోళిక స్వరూపాలు, వాటి ప్రాముఖ్యతలతో పట్టికను రూపొందించండి?**

| భౌగోళిక స్వరూపం | ప్రాముఖ్యత |
|---|---|
| హిమాలయాలు | భారతదేశ ఉత్తర సరిహద్దుగా ఉన్నాయి. |
| గంగా-సింధు మైదానాలు | అత్యంత సారవంతమైన నేలలతో భారతదేశ వ్యవసాయానికి తోడ్పడుతున్నాయి. |
| ద్వీపకల్ప పీఠభూమి | ఇది భారతదేశంలో అత్యంత పురాతనమైన, పెద్ద భూస్వరూపం. |
| థార్ ఎడారి | ఆరావళి వర్షచ్ఛాయ ప్రాంతంలో కలదు. |
| తీర మైదానాలు | గోదావరి,కృష్ణా,కావేరి వంటి డెల్టాలను కలిగి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతున్నాయి. |
| దీవులు | అండమాన్ నికోబార్ దీవులు, లక్షదీవులు అను రెండు సమూహాలుగా విస్తరించి వున్నవి. |

**2. హిమాలయాలలోని ముఖ్య శ్రేణులు, వాటి ప్రాముఖ్యతలతో పట్టికను రూపొందించండి?**

| హిమాలయ శ్రేణి | ప్రాముఖ్యత |
|---|---|
| హిమాద్రి | ఇది హిమాలయాలలో అత్యంత ఎత్తైన శ్రేణి. ప్రపంచంలో ఎత్తైన శిఖరాలు ఈ శ్రేణిలో కలవు. |
| హిమాచల్ | దీనినే నిమ్న హిమాలయాలు అని పిలుస్తారు. వేసవి విడిది స్థావరాలకు ప్రఖ్యాతగాంచింది. |
| శివాలిక్ | హిమాలయాలలో అన్నింటికంటే దక్షిణాన కలదు.దీనిని బాహ్య హిమాలయాలు అందురు. |

**3. భారతదేశంలోని సముద్రతీర రాష్ట్రాలు, వాటి తీరప్రాంతాలతో పట్టికను రూపొందించండి?**

| రాష్ట్రము | తీరప్రాంతం |
|---|---|
| గుజరాత్ | గుజరాత్ తీరం |
| మహారాష్ట్ర, గోవా | కొంకణ్ తీరం |
| కర్నాటక | కెనరా తీరం |
| కేరళ | మలబార్ తీరం |
| తమిళనాడు | కోరమండల్ తీరం |
| ఆంధ్రప్రదేశ్ | సర్కార్ తీరం |
| ఒడిశా | ఉత్కల్ తీరం |
| పశ్చిమ బెంగాల్ | వంగ తీరం |

# పాఠం 2 అభివృద్ధి భావనలు


**1. వివిధ వర్గాల ప్రజలు, వారి అభివృద్ధి లక్ష్యాలతో పట్టికను రూపొందించండి?**

| వివిధ వర్గాల ప్రజలు | అభివృద్ధి లక్ష్యాలు |
|---|---|
| వర్షాధార రైతు | బాగా వర్షాలు పడి, పంటలు బాగా పండటం. |
| విద్యార్థి | పరిక్షలలో మంచి మార్కులను సాధించటం. |
| నిరుద్యోగి | ఏదో ఒక ఉపాధిని పొందటం. |
| గనుల తవ్వకం ప్రాంతంలో ఆదివాసి | గనుల తవ్వకాలను నిలిపివేసి, తమ పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవటం. |
| పట్టణ ప్రాంతంలో ధనిక అబ్బాయి | విదేశాలలో చదువుకోవటం. |

**౨. దిగువ పట్టికను ఆధారంగా బార్ గ్రాఫ్ ను గీయండి?**

పట్టిక 3 : కొన్ని రాష్ట్రాల తలసరి ఆదాయం


| రాష్ట్రం | 2012 సం॥లో తలసరి ఆదాయం (రూ..లో) |
|---|---|
| పంజాబ్ | 78,000 |
| హిమాచల్‌ప్రదేశ్ | 74,000 |
| బీహార్ | 25,000 |




**3. దిగువ పట్టికను ఆధారంగా బార్ గ్రాఫ్ ను గీయండి?**

పట్టిక 4 : కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్‌ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |



**4. దిగువ పట్టికను చదివి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

పట్టిక 4 : కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్‌ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

పట్టిక 3 : కొన్ని రాష్ట్రాల తలసరి ఆదాయం

| రాష్ట్రం | 2012 సం॥లో తలసరి ఆదాయం (రూ..లో) |
|---|---|
| పంజాబ్ | 78,000 |
| హిమాచల్‌ప్రదేశ్ | 74,000 |
| బీహార్ | 25,000 |

**ఎ. అత్యధిక అక్షరాస్యత రేటు గల రాష్ట్రం ఏది?** హిమాచల్ ప్రదేశ్

**బి. శిశుమరణాల రేటు అనగానేమి?**

సజీవంగా పుట్టిన ప్రతీ వెయ్యి మంది పిల్లల్లో సంవత్సరం పూర్తి అయ్యేసరికి ఎంత మంది చనిపోతున్నారో తెలియచేసే సంఖ్య.

**సి. పై పట్టిక లోని సమాచారం ఆధారంగా ఆదాయానికి, మానవాభివృద్ధికి ఎటువంటి సంబంధాన్ని ఏర్పరచవచ్చు?**

ఎటువంటి సంబంధాన్ని ఏర్పచలేము.

**డి. మానవాభివృద్ధి అధికంగా గల రాష్ట్రం ఏది?** హిమాచల్ ప్రదేశ్

**5. దిగువ పట్టికను చదివి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

పట్టిక 5 : 2013 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయు: ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

**ఎ. భారతదేశం కంటే మానవాభివృద్ధిలో మెరుగైన స్థాయిలో గల దేశం ఏది?** శ్రీలంక

**బి. భారతదేశం కంటే తలసరి ఆదాయం తక్కువగా వున్నప్పటికి, ఆయుఃప్రమాణంలో మెరుగుగా గల దేశం ఏది?**

బంగ్లాదేశ్, నేపాల్

**సి. తలసరి ఆదాయం తక్కువగా వున్నప్పటికి, ఆయుఃప్రమాణం ఎక్కువగా వుండటానికి కారణమై వుండవచ్చు?**

ప్రభుత్వం మంచి ఆరోగ్య సదుపాయాలను కల్పించి ఉండవచ్చు.

**డి. మానవాభివృద్ధి సూచికలో ప్రధాన అంశాలు ఏవి?** తలసరి ఆదాయం, ఆయుఃప్రమాణం, విద్య

6. దిగువ పట్టికపై రెండు వాఖ్యాలలో ఒక నివేదికను రాయండి.

పట్టిక 6: హిమాచల్ ప్రదేశ్‌లో ప్రగతి

| | హిమాచల్ ప్రదేశ్ | | భారత దేశం | |
|---|---|---|---|---|
| | 1993 | 2006 | 1993 | 2006 |
| (6 సంవత్సరాలు మించిన) ఆడపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 39 | 60 | 28 | 40 |
| (6 సంవత్సరాలు మించిన) మగపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 57 | 75 | 51 | 57 |

1. భారతదేశ సగటు కంటే హిమాచల్ ప్రదేశ్ లో బడికి వేళ్ళే వారి శాతం ఎక్కువగా వుంది.
2. 1993-2006 మధ్య కాలంలో వృద్ధి కూడా హిమాచల్ ప్రదేశ్ లోనే ఎక్కువగా ఉంది.

# పాఠం 3 ఉత్పత్తి, ఉపాధి

1. వృత్తులు, అవి ఏ రంగాలకు చెందుతాయి, దానికి గల కారణాలతో పట్టికను రూపొందించండి?

| వృత్తి | రంగం | కారణం |
|---|---|---|
| బుట్టలు అల్లేవారు | పారిశ్రామిక రంగం | బుట్టలు అనే వస్తువులను తయారుచేస్తున్నారు. |
| పూల సాగు చేసేవారు | వ్యవసాయ రంగం | ప్రకృతి సిద్ధమైన భూమిపై పూలను పండించటం. |
| కాల్ సెంటర్ ఉద్యోగులు | సేవా రంగం | వీరు వినియోగదారులకు కావలసిన సేవలను అందజేస్తారు. |
| కుండలు చేసేవారు | పారిశ్రామిక రంగం | కుండలు అనే వస్తువులను తయారుచేస్తున్నారు. |
| చేపలు పట్టేవారు | వ్యవసాయ రంగం | చేపలు పట్టడం ప్రకృతిపై ఆధారపడే ప్రక్రియ. |

2. క్రింది పట్టికను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి?

కింది పట్టిక భారత దేశంలో 1972-73లోనూ, తిరిగి 2009-10 అంటే 37 ఏళ్ల తర్వాత ఏ రంగంలో ఎంత మంది ఉపాధి పొందుతున్నారో తెలియచేస్తుంది.

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమ | సేవలు |
|---|---|---|---|
| 1972-73 | 74% | 11% | 15% |
| 2009-10 | 53% | 22% | 25% |

ఎ. పై పట్టిక ద్వారా మీరు గమనించిన ప్రధాన మార్పులు ఏమిటి?

1972-73, 2009-10 మధ్య కాలంలో వ్యవసాయరంగంలో ఉపాధి తగ్గగా, పారిశ్రామిక సేవా రంగాలలో ఉపాధి పెరిగినది.


బి. ఈ మార్పులకు కారణాలు ఏమిటి?

వ్యవసాయ రంగం లాభదాయకంగా లేకపోవటం మరియు పారిశ్రామిక సేవా రంగాలు విస్తరించి ఉపాధి అవకాశాలు పెరగటం.

3. క్రింది పట్టిక ఆధారంగా 'పై చార్ట్' ను గీయండి.


కింది పట్టిక భారత దేశంలో 1972-73లోనూ, తిరిగి 2009-10 అంటే 37 ఏళ్ల తర్వాత ఏ రంగంలో ఎంత మంది ఉపాధి పొందుతున్నారో తెలియచేస్తుంది.

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమ | సేవలు |
|---|---|---|---|
| 1972-73 | 74% | 11% | 15% |
| 2009-10 | 53% | 22% | 25% |




4. దిగువ బార్ గ్రాఫ్ ను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ఈ కింది చార్టు రెండు వేరు వేరు సంవత్సరాలు, 1972-73, 2009-10లకు భారతదేశ స్థూల జాతీయోత్పత్తి విలువను చూపిస్తుంది. 37 సంవత్సరాలలో మొత్తం ఉత్పత్తి పెరిగిన తీరును మీరు చూడవచ్చు.




ఎ. 1972-73 లో అధిక ఉత్పత్తి ఉన్న రంగం ఏది?

వ్యవసాయ రంగం

బి. 2009-10 లో అధిక ఉత్పత్తి ఉన్న రంగం ఏది?

సేవా రంగం


సి. సంవత్సరాల మధ్య భారత దేశ స్థూల జాతీయోత్పత్తి సుమారుగా ఎన్ని రెట్లు పెరిగింది?

7.7

డి. 2009-10 లో అల్ప ఉత్పత్తి గల రంగం ఏది?

వ్యవసాయ రంగం

**5. దిగువ 'పై చార్ట్' ఆధారంగా పట్టికను తయారుచేయండి.**




**స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా**

| సంవత్సరం | వ్యవసాయ రంగం | పారిశ్రామిక రంగం | సేవా రంగం | | |
|---|---|---|---|---|---|
| | | | వ్యాపారం, హోటళ్లు, రవాణా,ప్రసారాలు | ఆర్థిక, భీమా, స్థిరాస్థి | ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు |
| 1972-73 | 43% | 22% | 15% | 8% | 12% |
| 2009-10 | 17% | 26% | 27% | 17% | 13% |

**6. దిగువ పట్టికను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

పట్టిక 1 : భారతదేశంలో పరిశ్రమలవారీగా కార్మికుల వివరాలు, 2009-2010 (%)

| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |
| వ్యవసాయ రంగం | 68 | 8 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక రంగం | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవల రంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |


ఎ. వ్యవసాయ రంగంలో అత్యధిక మంది కార్మికులు ఏ ప్రాంతంలో నివసిస్తున్నారు? గ్రామీణ ప్రాంతం


బి. 90% కంటే అధికంగా పట్టణ ప్రాంత పనివారు ఏ రంగాలలో ఉపాధి పొందుతున్నారు? పారిశ్రామిక, సేవా రంగాలు

సి. స్త్రీలు ఏ రంగాలలో కొద్ది శాతం మాత్రమే ఉపాధిని పొందుతున్నారు? పారిశ్రామిక, సేవా రంగాలు

డి. మొత్తం కార్మికులలో ఎక్కువ వాటా ఉపాధిని కల్పిస్తున్న రంగం ఏది? వ్యవసాయ రంగం

7. దిగువ 'పై చార్ట్' ఆధారంగా క్రింది పట్టికను నింపండి.









| రంగం | ఉపాధి(%) | | స్థూల దేశీయోత్పత్తి(%) | |
|---|---|---|---|---|
| | 1972-73 | 2009-10 | 1972-73 | 2009-10 |
| వ్యవసాయం | 74% | 53% | 43% | 17% |
| పరిశ్రమలు | 11% | 22% | 22% | 26% |
| సేవలు | 15% | 25% | 35% | 57% |

8. దిగువ పట్టిక ఆధారంగా 'పై చార్ట్' ను రూపొందించండి.

పట్టిక 2 : వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల పాత్ర

| రంగం | వాటా (మొత్తంలో శాతం) | |
|---|---|---|
| | ఉపాధి | స్థూలజాతీయ ఉత్పత్తి |
| వ్యవస్థీకృత | 8 | 50 |
| అవ్యవస్థీకృత | 92 | 50 |
| మొత్తం | 100 | 100 |



౯. మన రాష్ట్రంలో వివిధ ప్రదేశాలలో వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల ఉపాధి అవకాశాల గురించి క్రింది పట్టికలో రాయండి.

| ప్రాంతం | వ్యవస్థీకృత ఉపాధి అవకాశాలు | అవ్యవస్థీకృత ఉపాధి అవకాశాలు |
|---|---|---|
| ఉత్తరాంధ్ర | ప్రభుత్వ ఉద్యోగాలు, విశాఖ ఉక్కు కర్మాగారం, హిందూస్థాన్ షిప్ యార్డ్, అరబిందో ల్యాబ్ | భవన నిర్మాణాలు, వ్యవసాయక పనులు |
| దక్షిణ కోస్తా | ప్రభుత్వ ఉద్యోగాలు, కాగితపు పరిశ్రమ | వ్యవసాయక పనులు |
| రాయలసీమ | ప్రభుత్వ ఉద్యోగాలు, కియా కార్ల పరిశ్రమ | భవన నిర్మాణ పనులు |

10. అహ్మదాబాదు నగరంలో జరిపిన అధ్యయనంలో 15 లక్షల కార్మికులు ఉండగా అందులో 11 లక్షల మంది అవ్యవస్థీకృత రంగంలో పని చేస్తున్నారని తెలిసింది. ఆ సంవత్సరం (1997-98) లో నగరం మొత్తం ఆదాయం 6000 కోట్ల రూపాయలు. అందులో వ్యవస్థీకృత రంగం వాటా 3200 కోట్ల రూపాయలు. ఈ గణాంకాలను ఒక పట్టిక రూపంలో ఇవ్వండి. పట్టణంలో మరింత ఉపాధి కల్పించే మార్గాలు ఏమిటి? $AS_3$


**అహ్మదాబాద్ లో వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలపై అధ్యయన నివేదిక**

| రంగం | ఉపాధి | ఆదాయం |
|---|---|---|
| వ్యవస్థీకృత రంగం | 4 లక్షలు | 3200 కోట్లు |
| అవ్యవస్థీకృత రంగం | 11 లక్షలు | 2800 కోట్లు |
| మొత్తం | 15 లక్షలు | 6000 కోట్లు |

# పాఠం 4 భారతదేశ శీతోష్ణస్థితి

**1. దిగువ క్లైమో గ్రాఫ్ ల ఆధారంగా క్రింది పట్టికను నింపండి.**

గ్రాఫ్ 1 - 4 : క్లైమోగ్రాఫ్‌లు



| పట్టణం | భౌగోళిక ప్రాంతం | సంవత్సరంలో అత్యధిక ఉష్ణోగ్రత పరిధి | సంవత్సరంలో అత్యల్ప ఉష్ణోగ్రత పరిధి | అత్యధిక వర్షపాతం పడే నెల, ఆ నెల వర్షపాతం (మి.మీ) | అత్యల్ప వర్షపాతం పడే నెల, ఆ నెల వర్షపాతం (మి.మీ) |
|---|---|---|---|---|---|
| జైపూర్ | ఎడారి ప్రాంతం | 21 నుండి 43 సెం. | 5 నుండి 26 సెం. | జులై 200 మి.మీ | డిసెంబర్ 5 మి.మీ |
| లేహ్ | పర్వత ప్రాంతం | -1 నుండి 26 సెం. | -15 నుండి 10 సెం. | జులై 15 మి.మీ | జూన్ 3 మి.మీ |
| న్యూ ఢిల్లీ | మైదాన ప్రాంతం | 20 నుండి 40 సెం. | 6 నుండి 27 సెం. | ఆగస్టు 250 మి.మీ | నవంబర్ 5 మి.మీ |
| చెన్నై | తీర ప్రాంతం | 28 నుండి 38 సెం. | 20 నుండి 26 సెం. | నవంబర్ 400 మి.మీ | ఫిబ్రవరి 20 మి.మీ |

**2. పై పట్టిక ఆధారంగా దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**ఎ. లెహ్ కంటే జైపూర్ వేడిగా ఉంటుందని చెప్పవచ్చా?**

అవును, ఎందుకంటే లెహ్ కంటే జైపూర్ లో అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతల పరిధి ఎక్కువగా వుంది.

**బి. ఢిల్లీ, చెన్నై శీతోష్ణస్థితులలో తేడాలు ఏమిటి?**

ఢిల్లీ లో ఖండాంతర్గత శీతోష్ణస్థితి పరిస్థితులు ఉండగా, చెన్నై లో సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితులు ఉంటాయి.


**సి. లెహ్ లో వర్షపాత తీరుకు, మిగతా ప్రాంతాలకు తేడా ఏమిటి?**

మిగతా ప్రాంతాలతో పోల్చితే లెహ్ లో వర్షపాతం చాలా తక్కువ.

**డి. చెన్నైలో వర్షాకాలం, జైపూర్ తో పోల్చితే ఏ విధంగా భిన్నమైనది?**

చెన్నై అత్యధిక వర్షపాతాన్ని ఈశాన్య రుతుపవన కాలంలో పొందగా, జైపూర్ అత్యధిక వర్షపాతాన్ని నైరుతి రుతుపవన కాలంలో పొందుతుంది.

**3. దిగువ క్లైమో గ్రాఫ్ ను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**




**ఎ. ఏ నెలలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది?**

ఆగష్టు

**బి. ఏ నెలలలో అత్యల్ప, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి?**

అత్యల్ప – డిసెంబర్, అత్యధిక – మే

**సి. జూన్, అక్టోబర్ ల మధ్య అత్యధిక వర్షపాతం ఎందుకు సంభవిస్తుంది?**

ఆ కాలం నైరుతి రుతుపవన కాలం. నైరుతి రుతు పవన కాలంలో హైదరాబాద్ ఎక్కువ వర్షపాతాన్ని పొందటం వలన.

**డి. మార్చి, మే నెలల మధ్య అత్యధిక ఉష్ణోగ్రత ఎందుకు ఉంటుంది?**

వేసవి కాలం కాబట్టి

**ఇ. ఉష్ణోగ్రత, వర్షపాతాలలో మార్పులకు కారణమైన భౌగోళిక అంశాలను పేర్కొనండి.**

సముద్రానికి దూరంగా ఉండటం, పీఠభూమి ప్రాంతం


# పాఠం 5 భారతదేశ నదులు, నీటి వనరులు

1. భారత దేశంలోని ప్రధాన నదీ వ్యవస్థలను వివరించటానికి కింది అంశాలు ఆధారంగా ఒక పట్టికను తయారుచేయండి: నది ప్రవహించే దిశ, అవి ఏ రాష్ట్రాలు లేదా దేశాలు గుండా ప్రవహిస్తున్నాయి, ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులు.

| నది | ప్రవహించే దిశ | ప్రవహించే రాష్ట్రాలు/ దేశాలు | భౌగోళిక పరిస్థితులు |
|---|---|---|---|
| సింధు | ఆగ్నేయం నుండి వాయువ్యం | జమ్ము కాశ్మీర్, పాకిస్థాన్ | పర్వత, మైదాన ప్రాంతం |
| గంగా | ఉత్తరం నుండి తూర్పు | ఉత్తరాఖాండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ | పర్వత, మైదాన ప్రాంతం |
| బ్రహ్మపుత్ర | పశ్చిమం నుండి తూర్పు | టిబెట్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, బంగ్లాదేశ్ | పర్వత, మైదాన ప్రాంతం |
| గోదావరి | పశ్చిమం నుండి తూర్పు | మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ద్వీపకల్ప పీఠభూమి |
| కృష్ణా | పశ్చిమం నుండి తూర్పు | మహారాష్ట్ర, కర్ణాటక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ద్వీపకల్ప పీఠభూమి |

# పాఠం 6 ప్రజలు

1. దిగువ బార్ గ్రాఫ్ ను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ. అత్యధిక స్త్రీ, పురుష నిష్పత్తి ఏ సంవత్సరంలో నమోదైనది? 1951


బి. అత్యల్ప స్త్రీ, పురుష నిష్పత్తి ఏ సంవత్సరంలో నమోదైనది? 1991

సి. 1951-1971 మధ్య కాలంలో స్త్రీ, పురుష నిష్పత్తి ధోరణి ఏ విధంగా ఉంది? తగ్గింది


2. క్రింది పట్టికను ఆధారంగా 'పై చార్ట్' ను గీయండి.

పట్టిక 2 : జనగణన-2011 ప్రకారం వివిధ పనులు చేసేవారి వివరాలు

| పనిచేసేవారు | పనిచేసే వారి శాతం |
|---|---|
| రైతులు | 25 |
| వ్యవసాయకూలీలు | 30 |
| పరిశ్రమలలో పనిచేసే కార్మికులు | 04 |
| ఇతర పనులు చేసేవారు | 41 |




3. దిగువ బార్ గ్రాఫ్ ను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.





ఎ. ఏ సంవత్సరం నుంచి జనాభా నిరంతరంగా పెరుగుతుంది? 1921

బి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జనాభా వేగంగా పెరగటానికి కారణాలు ఏమై ఉండవచ్చు?

ఆరోగ్య సదుపాయాలు పెరగటం,

పౌష్టికాహార లభ్యత

4. దిగువ రేఖా చిత్రాన్ని పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ. అత్యల్ప ఫెర్టిలిటీ రేటు నమోదైన సంవత్సరం?

2011

బి. ఫెర్టిలిటీ రేటు తగ్గటానికి కారణాలు ఏమైవుండవచ్చు?

అక్షరాశ్యత పెరగటం, అధిక జనాభా వలన కలుగు నష్టాలను తెలుసుకోవటం

**5. దిగువ పట్టికను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ప్రపంచ జనాభా – గతం, భవిష్యత్తు అంచనా (మిలియన్లలో)

సంవత్సరం

| ప్రాంతం/సం॥ము | 1500 | 1600 | 1700 | 1800 | 1900 | 1950 | 1999 | 2012 | 2050 | 2150 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రపంచం | 458 | 580 | 682 | 978 | 1,650 | 2,521 | 5,978 | 7,052 | 8,909 | 9,746 |
| ఆఫ్రికా | 86 | 114 | 106 | 107 | 133 | 221 | 767 | 1,052 | 1,766 | 2,308 |
| ఆసియా | 243 | 339 | 436 | 635 | 947 | 1,402 | 3,634 | 4,250 | 5,268 | 5,561 |
| యూరప్ | 84 | 111 | 125 | 203 | 408 | 547 | 729 | 740 | 628 | 517 |
| లాటిన్ అమెరికా & కరేబియన్ | 39 | 10 | 10 | 24 | 74 | 167 | 511 | 603 | 809 | 912 |
| ఉత్తర అమెరికా | 3 | 3 | 2 | 7 | 82 | 172 | 307 | 351 | 392 | 398 |
| ఓషియానియా | 3 | 3 | 3 | 2 | 6 | 13 | 30 | 38 | 46 | 51 |


**ఎ. ప్రపంచ జనాభా మొదటిసారిగా రెట్టింపు కావటానికి సుమారుగా ఎన్ని శతాబ్దాలు పట్టింది?** మూడు


**బి. నాటికి ఏ ఖండంలో జనాభా తగ్గింది?** ఓషియానియా


**సి. ఏ ఖండంలో ఎక్కువ కాలం పాటు అధిక జనాభా వుంది?** ఆసియా


**డి. భవిష్యత్తులో జనాభా గణనీయంగా తగ్గనున్న ఖండం ఏది?** యూరప్

**6. దిగువ పిరమిడ్ గ్రాఫ్ లను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**



**ఎ. ఏ దేశాల జనాభా ఇంకా తగ్గవచ్చు?** స్వీడన్. ఎందుకంటే ఆ దేశంలో వృద్ధుల సంఖ్య ఎక్కువుగా వుంది.

**బి. అన్ని దేశాలలో లింగ నిష్పత్తి సమతుల్యంగా ఉందా?** లేదు

**సి. ఈ దేశాల కుటుంబ సంక్షేమ పథకాలు ఏమై ఉండవచ్చు?**

పౌష్టికాహారం సరఫరా, ఆరోగ్య సదుపాయాల ఏర్పాటు, కుటుంబ నియంత్రణ.

# ప్రజలు - నివాసప్రాంతాలు
## పాఠం 7

**1. దిగువ పట్టికను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

*పట్టిక 2*

**విశాఖపట్టణం జనాభా**

| సంవత్సరం | జనాభా | మార్పు శాతంలో |
|---|---|---|
| 1901 | 40,892 | - |
| 1911 | 43,414 | +6.2% |
| 1921 | 44,711 | +3.0% |
| 1931 | 57,303 | +28.2% |
| 1941 | 70,243 | +22.6% |
| 1951 | 1,08,042 | +53.8% |
| 1961 | 2,11,190 | +95.5% |
| 1971 | 3,63,467` | +72.1% |
| 1981 | 6,03,630 | +66.1% |
| 1991 | 7,52,031 | +24.6% |
| 2001 | 13,45,938 | +78.97% |
| 2011 | 20,35,690 | +51.2% |


**ఎ. పక్కన ఇచ్చిన జనాభా వివరాలలో అన్ని దశకాల గణాంకాలు ఉన్నాయా? ఒక వేళ లేకపోతే ఏ దశకం గణాంకాలు ఇక్కడ లేవు?**

అన్ని దశకాల జనాభా వివరాలు వున్నాయి.

**బి. ఏ దశకం నుంచి ఏ దశకానికి జనాభా పెరుగుదల(శాతం లో) అత్యధికంగా ఉంది?** 1951 నుంచి 1961

**సి. ఏ దశకం నుంచి ఏ దశకానికి జనాభా పెరుగుదల(శాతం లో) అతి తక్కువుగా ఉంది?** 1911 నుంచి 1921

**2. పై పట్టిక ఆధారంగా 1901-2011 విశాఖపట్టణం జనాభాకి లైన్ గ్రాఫ్ తయారుచేయండి.**



**3. దిగువ పట్టికను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

*పట్టిక 3 : స్థాయీ క్రమంలో భారతదేశ నివాస ప్రాంతాలు*

| నివాస ప్రాంత రకం | ఉపయోగించిన ప్రామాణికాలు | ఉదాహరణలు |
|---|---|---|
| మహానగరాలు (Mega cities) | కోటి జనాభాకి మించి ఉన్న నగరాలు | ● ముంబయి మహానగర ప్రాంతం (1.84 కోట్లు)<br>● ఢిల్లీ మహా నగరం (1.63 కోట్లు)<br>● కోల్‌కతా మహా నగరం (1.41 కోట్లు) |
| మెట్రోపాలిటన్ నగరాలు/పదిలక్షలు దాటిన నగరాలు | పది లక్షలు – కోటి మధ్య జనాభా ఉన్న నగరాలు | ● చెన్నై (86 లక్షలు)<br>● హైదరాబాదు (78 లక్షలు)<br>● అహ్మదాబాదు (62 లక్షలు) |
| క్లాస్ 1 నగరాలు | ఒక లక్ష– పది లక్షల మధ్య ఉన్న పట్టణ ప్రాంతాలు | ● మీ టీచరు సహాయంతో ఈ కోవలో ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు నగరాలను గుర్తించి వాటి జనాభా ఇవ్వండి. |
| పట్టణాలు | 5000 నుంచి ఒక లక్ష మధ్య గల జనాభా ఉన్న పట్టణ ప్రాంతాలు | ● మీ టీచరు సహాయంతో మీ చుట్టుపక్కల ప్రాంతంలో ఇటువంటి 3 పట్టణాలను పేర్కొని వాటి జనాభా ఇవ్వండి. |
| రెవెన్యూ గ్రామాలు | నిర్దిష్ట సరిహద్దులు ఉన్న గ్రామం | ● మీ టీచరు సహాయంతో మీ చుట్టుపక్కల ప్రాంతంలో ఇటువంటి 3 గ్రామాలను పేర్కొని వాటి జనాభా ఇవ్వండి. |
| ఆవాస ప్రాంతాలు | రెవెన్యూ గ్రామం లోపల కొన్ని (హామ్లెట్) ఇళ్ల సముదాయం | ● మీ రెవెన్యూ గ్రామాలు లేదా చుట్టుపక్కల ఉన్న రెవెన్యూ గ్రామాలలో ఒకటి, రెండు హామ్లెట్లను మీ టీచరు సహాయంతో గుర్తించండి. |

**ఎ. మెట్రోపాలిటిన్ నగరం అనగానేమి?** పది లక్షల నుండి కోటి మధ్య జనాభా ఉన్న నగరాలు

**బి. ఏ అంశం ప్రాతిపదికన నివాసప్రాంతాలను వర్గీకరించారు?** జనాభా

**సి. ఆవాస ప్రాంతం అనగానేమి?** రెవెన్యూ గ్రామం లోపల కొన్ని ఇళ్ల సముదాయం

**డి. కోటి జనాభాకి మించి ఉన్న నగరాలును ఏమని పిలుస్తున్నాం?** మహానగరాలు

**4. దిగువ పేరాను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**ఘన వ్యర్థ పదార్థాల శుద్ధి కర్మాగారాన్ని వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు**

స్టాఫ్ రిపోర్టర్, ది హిందూ, బరంపురం, డిసెంబరు 11, 2012

బరంపురం నగరపాలిక సంస్థ (బిఎంసి) ప్రతిపాదించిన ఘన వ్యర్థపదార్థశుద్ధి కర్మాగారానికి మరొక అవాంతరం ఎదురయ్యింది.

తమ గ్రామం వద్ద ఈ చెత్త శుద్ధికర్మాగారాన్ని ఏర్పాటు చేయటాన్ని మొహుదా ప్రాంత గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. మొహుదా వద్ద ఈ చెత్త శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతంలోని 30,000 ప్రజలే కాకుండా, పదివేల పశువులు కూడా ప్రభావితం అవుతాయని ఆందోళన కారులు పేర్కొంటున్నారు.

ఈ విషయంలో వాళ్లు ప్రభుత్వ అధికారులకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. బిఎంసి ప్రతిపాదిస్తున్న చెత్త శుద్ధి కర్మాగారంపై మొహుదా పంచాయితీ సర్పంచ్ అయిన సాధనా మొహంతితో పాటు ఈ ప్రాంతంలోని కొన్ని విద్యా సంస్థలు కూడా తమ ఆందోళనను వ్యక్తపరిచాయి.

అంతకు ముందు ఈ చెత్త శుద్ధి కర్మాగారాన్ని నగర శివార్లలోని చందానియా కొండ పైన ఏర్పాటు చెయ్యాలని ప్రతిపాదించారు. దీనికోసం 20 ఎకరాల స్థలం కూడా కేటాయించారు.

**సరిహద్దు గోడ:** బరంపురం నగరపాలిక సంస్థ ప్రకారం ఈ భూమిచుట్టూ 50 లక్షల రూపాయల ఖర్చుతో ప్రహరీ గోడ కూడా కట్టారు.

అయితే చందానియా కొండప్రాంతం అటవీ భూమి కిందకి వస్తుందని గుర్తించారు. ఈ భూమిని రెవెన్యూ శాఖకు బదిలీ చేసి, తరువాత బరంపురం నగరపాలిక సంస్థకు బదిలీ చేస్తే తప్పించి చెత్త శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడానికి లేదు.

దాంతో నగరం బయట ప్రతిపాదిత చెత్త శుద్ధి కర్మాగారం కోసం భూమికోసం వెదకసాగారు. దీనికోసం మొహుదా గ్రామం దగ్గర ఉన్న 30 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించారు.

అయితే ఈ ప్రాంత రైతులు, ప్రజలు మొదటిరోజునుంచే ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారు.

2009లో నిర్వహించిన ఒక సర్వే ప్రకారం బరంపురంలో ప్రతి రోజూ 150 టన్నుల ఘన వ్యర్థ పదార్థాలు ఉత్పన్నం అవుతున్నాయి.

గత మూడు సంవత్సరాలలో ఉత్పత్తి అవుతున్న చెత్త పెరిగి ఉండవచ్చుని నగరపాలిక సంస్థ అధికారులు పేర్కొంటున్నారు. నగర ప్రజల జీవనశైలి మారుతూ ఉండటంతో ఘన వ్యర్థ పదార్థాలలో కూడా తేడా వస్తుంది.

**సర్వే:** నగరంలో ఉత్పత్తి అవుతున్న ఘన వ్యర్థపదార్థాలను అంచనా వేయడానికి ఫిబ్రవరిలో ఒక సర్వే నిర్వహించారు.

బరంపురం నగరపాలక సంస్థ ఏర్పాటు చెయ్యనున్న ఈ ఘన వ్యర్థ పదార్థ శుద్ధి కర్మాగారానికి అంతర్జాతీయ ద్రవ్య సంస్థ (ఐఎఫ్‌సి) సాంకేతిక, విధానపర మద్దతు అందిస్తోంది.

**ఎ. మొహుదా గ్రామ ప్రజలు ఏ విషయం పట్ల ఆందోళన చెందుతున్నారు?**

తమ గ్రామం వద్ద చెత్త శుద్ధికర్మాగారాన్ని ఏర్పాటు చేయటం పట్ల.

**బి. చెత్త శుద్ధి కర్మాగారం వల్ల ఎంత మంది ప్రజలు, పశువులు ప్రభావితం కానున్నారు?**

30000 మంది ప్రజలు, 10000 పశువులు

**సి. చెత్త శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పటానికి గుర్తించిన ఇతర ప్రదేశం ఏది? దానిని ఎందుకు ఉపయోగించుకోలేదు?**


చందానియా. ఇది అటవీ భూమి పరిధిలోకి రావటం వలన దానిని ఉపయోగించుకోలేదు.

**డి. సర్వే నివేదిక ప్రకారం బరంపురం ఎంత ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేసింది?** ప్రతి రోజు 150 టన్నులు

# పాఠం 8

# ప్రజలు, వలసలు

**1. దిగువ బార్ గ్రాఫ్ ను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**




*గ్రాఫ్ 1 : 1961-2011ల మధ్య భారతదేశంలో పట్టణ జనాభా పెరుగుదల*

**ఎ. పట్టణ జనాభా పెరుగుదలకు ప్రధాన కారకం ఏది?** సహజ పెరుగుదల

**బి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లటం వల్ల 1981-91 దశకంలో ఎంత పట్టణ జనాభా పెరిగింది?**

13 మిలియన్లు


**సి. ఈ బార్ గ్రాఫ్ దేనిని గురించి తెలుపుతుంది?** 1961-2011 ల మధ్య భారతదేశంలో పట్టణ జనాభా పెరుగుదల

**డి. 1961-71 దశకంలో అతి తక్కువ పట్టణ జనాభా పెరుగుదలకు కారకం ఏది?**

గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా ప్రకటించటం వల్ల, పట్టణ ప్రాంతాల విస్తరణ వల్ల

2. దిగువ 'పై చార్ట్' ను పరిశీలించి, రెండు వాఖ్యాలలో విశ్లేషించండి.

చిత్రం 8.2 : 2007-08లో భారతదేశంలో కాలానుగుణ వలసదారుల నేపథ్యం




i. ఈ 'పై చార్టు' భారతదేశంలో కాలానుగుణ వలసదారుల నేపథ్యాన్ని తెలుపుతుంది.


ii. కాలానుగుణ వలసదారులలో ఎక్కువ మంది వెనుకబడిన తరగతులు వారు.

3. కింది వాటితో ఒక పట్టిక తయారుచేసి వలస కార్మికుల వివిధ ఉదాహరణలను క్రోడీకరించండి.

వలస కార్మికులు; వలసల కారణాలు; వలస వెళ్లిన వాళ్ల జీవన ప్రమాణాలు; వాళ్ల జీవితాల ఆర్థిక స్థితిపై ప్రభావం; వాళ్లు వలస ప్రాంత ప్రజల జీవితాల ఆర్థిక స్థితిపై ప్రభావం.

| వలస కార్మికులు | వలసల కారణాలు | వలస వెళ్లిన వాళ్ల జీవన ప్రమాణాలు | వాళ్ల జీవితాల ఆర్థిక స్థితిపై ప్రభావం | వాళ్లు వలస ప్రాంత ప్రజల జీవితాల ఆర్థిక స్థితిపై ప్రభావం |
|---|---|---|---|---|
| వై.రామారావు | ఉపాధి | వారి కుటుంబ జీవన ప్రమాణం మెరుగుపడింది | ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి | వలస ప్రాంత ప్రజల జీవితాల ఆర్థిక పరిస్థితుల పై ప్రతుకూల ప్రభావం చూపింది |
| సుష్మిత | వివాహం | జీవన ప్రమాణం పై ఎటువంటి ప్రభావం లేదు | ఆర్థిక పరిస్థితులపై ఎటువంటి ప్రభావం లేదు | వలస ప్రాంత ప్రజల జీవితాల ఆర్థిక పరిస్థితులపై ఎటువంటి ప్రభావం లేదు |
| రాజు | రాజకీయ తగాదాలు | వారి కుటుంబ జీవన ప్రమాణం మెరుగుపడింది | ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి | వలస ప్రాంత ప్రజల జీవితాల ఆర్థిక పరిస్థితులపై ఎటువంటి ప్రభావం లేదు |

**4. దిగువ బార్ గ్రాఫ్ ను పరిశీలించి, ఒక పట్టికను తయారుచేయండి.**




**1961-2011ల మధ్య భారతదేశంలో పట్టణ జనాభా పెరుగుదల**

| సంవత్సరాలు/ కారణాలు | 1961-71 | 1971-81 | 1981-91 | 1991-2001 | 2001-2011 |
|---|---|---|---|---|---|
| | జనాభా మిలియన్లలో | | | | |
| సహజ పెరుగుదల | 20 | 26 | 35 | 40 | 40 |
| గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా ప్రకటించటం వల్ల, పట్టణ ప్రాంతాల విస్తరణ వల్ల | 5 | 14 | 8 | 13 | 29 |
| గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లటం వల్ల | 6 | 10 | 13 | 14 | 22 |


# రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ

పాఠం 9


**1. దిగువ పట్టిక ఆధారంగా బార్ గ్రాఫ్ ను గీయండి.**

- కింది పట్టిక భారతదేశంలో సాగుకింద ఉన్న భూమిని మిలియన్ హెక్టార్లలో చూపిస్తుంది.

| సంవత్సరం | సాగు విస్తీర్ణం (మిలియన్ హెక్టార్లలో) |
|---|---|
| 1950 | 120 |
| 1960 | 130 |
| 1970 | 140 |
| 1980 | 140 |
| 1990 | 140 |
| 2000 | 140 |
| 2010 | 140 |




**2. క్రింది 'పై చార్ట్' ను పరిశీలించి, రెండు వాక్యాలను రాయండి.**




i. **87% చిన్న రైతులు కేవలం 48% భూమిని సాగుచేస్తున్నారు.**

ii. **కేవలం 13% మధ్య,పెద్ద రైతులు 52% భూమిని సాగుచేస్తున్నారు.**

3. దిగువ పట్టికను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.

| రైతుల రకాలు | సాగు భూమి విస్తీర్ణం | రైతుల శాతం | సాగుభూమి శాతం |
|---|---|---|---|
| చిన్న రైతులు | 2 హెక్టార్ల కంటే తక్కువ | 87% | 48% |
| మధ్య తరగతి,పెద్ద రైతులు | 2 హెక్టార్ల కంటేఎక్కువ | 13% | 52% |

**గమనిక:** ఈ గణాంకాలు రైతులు సాగుచేస్తున్న భూమి వివరాలను తెలియజేస్తున్నాయి. ఈ భూమి సొంతం కావచ్చు లేదా కౌలుకు తీసుకున్నది కావచ్చు.

**ఎ. చిన్న రైతులు అనగా ఎవరు?** రెండు హెక్టార్ల కంటే తక్కువ సాగు భూమి కలవారు.

**బి. ఎక్కువ శాతం గల చిన్న రైతులు, తక్కువ శాతం సాగుభూమిని కలిగి వుండటానికి కారణాలు ఏమై ఉండవచ్చు?**

భూ అసమాన పంపిణీ, భూ సంస్కరణలు సక్రమంగా అమలు కాకపోవడం, పేదరికం

# పాఠం 10 ప్రపంచీకరణ

1. దిగువ పేరాను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలను రాయండి.

*ఫోర్డ్ మోటర్స్ అనే అమెరికా కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 26 దేశాలలో ఉత్పత్తి సౌకర్యాలు కలిగి ఉండి అతి పెద్ద కార్ల ఉత్పత్తిదారుగా ఉంది. ఫోర్డ్ మోటర్స్ 1995లో భారతదేశానికి వచ్చి 1700 కోట్ల రూపాయలతో చెన్నై దగ్గర కర్మాగారాన్ని నెలకొల్పింది. భారతదేశంలో జీపులు, లారీల అతి పెద్ద కంపెనీయైన మహీంద్ర & మహీంద్రతో కలిసి ఈ కర్మాగారాన్ని నెలకొల్పింది. 2004 నాటికి ఫోర్డ్ మోటర్స్ భారతదేశంలో 27,000 కార్లు అమ్ముతోంది, భారతదేశం నుంచి దక్షిణ ఆఫ్రికా, మెక్సికో, బ్రెజిల్ దేశాలకు మరో 24,000 కార్లు ఎగుమతి చేస్తోంది. ఇతర దేశాలలోని ఉత్పత్తి కేంద్రాలకు విడి భాగాలను సరఫరా చేసేలా ఫోర్డ్ ఇండియాను అభివృద్ధి చేయాలన్న తలంపుతో కంపెనీ ఉంది.*

**ఎ. ఫోర్డ్ మోటర్స్ బహుళజాతి కంపెనీయా? ఎందుకు?**

ఫోర్డ్ మోటర్స్ బహుళజాతి కంపెని. ఎందుకంటే ఒకటి కంటే ఎక్కువ దేశాలలో ఆ కంపెనీ కార్యకలాపాలు నిర్వహించబడటం వలన.

**బి. విదేశీ పెట్టుబడి అంటే ఏమిటి? ఫోర్డ్ మోటర్స్ భారతదేశంలో ఎంత పెట్టుబడి పెట్టింది?**

ఒక దేశ కంపెనీ వేరొక దేశంలో పెట్టే పెట్టుబడిని విదేశీ పెట్టుబడి అందురు. ఫోర్డ్ మోటర్స్ భారతదేశంలో 1700 కోట్ల రూపాయిలును పెట్టుబడి పెట్టింది.

**సి. ఈ పేరా ఏ భావనను తెలియజేస్తుంది?**

ప్రపంచీకరణ

**౭. దిగువ పేరాను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

చైనా ఉత్పత్తిదారులు భారతదేశానికి ప్లాస్టిక్ బొమ్మలు ఎగుమతి చేయసాగారు. భారతదేశంలో కొనుగోలుదార్లకు ఇప్పుడు భారతీయ, చైనా బొమ్మలలో ఎంచుకునే అవకాశం ఉంది. కొత్త డిజైన్లు, తక్కువ ధర కారణంగా చైనా బొమ్మలు ఎంతో ఆదరణ పొందాయి. ఒక సంవత్సర కాలంలో బొమ్మల దుకాణాలలో 70–80 శాతం భారతీయ బొమ్మలకు బదులుగా చైనా బొమ్మలను అమ్మసాగాయి. గతంలో కంటే ఇప్పుడు భారతదేశంలో బొమ్మలు చవకగా ఉన్నాయి.

చైనాలో బొమ్మల ఉత్పత్తిదారులకు ఇది తమ వ్యాపారాన్ని విస్తరింపచేసుకోటానికి అవకాశం ఇచ్చింది. భారతీయ బొమ్మల ఉత్పత్తిదారుల పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. పోటీవల్ల భారతీయ ఉత్పత్తిదారులు కొత్త మార్గాలను అన్వేషించవలసి వచ్చింది, ఈ ప్రక్రియలో కొంతమంది దివాళా తీశారు కూడా.

**ఎ. పై పేరాను ఆధారంగా ప్రపంచీకరణ భారతదేశంపై చూపిన ప్రభావాన్ని రాయండి?**

భారతీయ ఉత్పత్తిదారులు విదేశాల నుండి పోటీని ఎదుర్కొని, ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషించవలసి వచ్చింది, అదే సమయంలో కొంత మంది దివాళా కూడా తీసారు.

**బి. ప్రపంచీకరణ వలన వినియోగదారులపై ఎటువంటి ప్రభావం పడింది?**

వినియోగదారులకు అనేక ప్రత్యమ్నాయ వస్తువులు అందుబాటులోకి వచ్చాయి.

**3. దిగువ పేరాను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.**

లండన్‌లోని పాఠకుల కోసం ప్రచురించే ఒక వార్తాపత్రికను ఢిల్లీలో డిజైన్ చేసి ముద్రించాలి. పత్రికలో ప్రచురించాల్సిన అంశాలను ఇంటర్నెట్ ద్వారా ఢిల్లీలోని కార్యాలయానికి పంపిస్తారు. టెలికమ్యూనికేషన్ సదుపాయాల ద్వారా పత్రికను ఎలా రూపొందించాలో ఢిల్లీలోని డిజైనర్లకు లండన్ కార్యాలయం నుంచి సమాచారం అందుతుంటుంది. పత్రిక డిజైనింగ్ అంతా కంప్యూటర్‌లో జరుగుతుంది. పత్రికను ముద్రించిన తరువాత ప్రతులను విమానం ద్వారా లండన్‌కు పంపిస్తారు. డిజైనింగ్‌కు, ముద్రణకు డబ్బులు లండన్‌లోని బ్యాంకు నుంచి ఢిల్లీలోని బ్యాంకుకు ఇంటర్నెట్ (e-Banking) ద్వారా తక్షణమే పంపిస్తారు!

**ఎ. ఈ పేరా ప్రపంచీకరణకు తోడ్పడు ఒక కారకాన్ని తెలుపుతుంది. అది ఏమిటి?**

సాంకేతిక పరిజ్ఞానం

బి. సాంకేతికత ప్రపంచీకరణకు ఏ విధంగా తోడ్పడుతుంది?

వివిధ దేశాల మార్కెట్లను అనుసంధానం చేస్తుంది.

**4. దిగువ పేరాను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.**

భారతదేశంలో వ్యవసాయరంగమే అత్యధిక ఉపాధిని కల్పిస్తోంది. దీనిని అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశంతో పోల్చండి: అమెరికా GDP లో వ్యవసాయం వాటా 1 శాతం కాగా మొత్తం ఉపాధిలో 0.5% మాత్రమే వ్యవసాయంలో ఉన్నారు. అయినాకానీ అమెరికా వ్యవసాయంలో ఉన్న ఈ కొద్దిమందికే ఉత్పత్తికి, ఇతర దేశాల ఎగుమతికి అమెరికా ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు లభిస్తాయి. పెద్ద ఎత్తున లభించే ఈ సబ్సిడీల వల్ల అమెరికా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను చాలా తక్కువ ధరకు అమ్మగలుగుతున్నారు. అదనంగా ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను వీళ్లు ఇతర దేశాల మార్కెట్లలో చాలా తక్కువ ధరలకు అమ్మ గలుగుతున్నారు. ఇది ఆ దేశాలలోని రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

ఎ. భారతదేశంలో అధిక ఉపాధిని కల్పిస్తున్న రంగం ఏది?


వ్యవసాయం

బి. అమెరికా ఉపాధిలో వ్యవసాయ రంగం వాటా ఎంత?

0.5%

# పాఠం 11 ఆహార భద్రత

**1. దిగువ లైన్ గ్రాఫ్ ను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.**




ఎ. ఏ పంట ఉత్పత్తిలో పెరుగుదల లేదు?

జొన్న


బి. ప్రధాన ఆహార పంట ఏది?

వరి

సి. 1970-71 లో నూనె గింజల ఉత్పత్తి ఎంత?

10 మిలియన్ టన్నులు

౨. దిగువ బార్ గ్రాఫ్ ను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.




ఎ. ఏ పంట ఉత్పాదకత ఎక్కువుగా వుంది?

వరి


బి. ఏ పంట ఉత్పాదకత తక్కువుగా వుంది?

జొన్న

సి. 1980-81 లో నూనె గింజల ఉత్పాదకత ఎంత?

హెక్టారుకు 500 కిలోలు


3. దిగువ బార్ గ్రాఫ్ ను విశ్లేషించి, రెండు వాక్యాలలో రాయండి.




i. ఈ బార్ గ్రాఫ్ గ్రామీణ భారతదేశంలో వివిధ వర్గాల ప్రజల కాలరీల వినియోగాన్ని తెలుపుతుంది.

ii. అట్టడుగు వర్గాల ప్రజలు తక్కువ కాలరీలను, ఉన్నత వర్గాల ప్రజలు ఎక్కువ కాలరీలను వినియోగిస్తున్నట్లు ఈ గ్రాఫ్ తెలుస్తుంది.

4. దిగువ బార్ గ్రాఫ్ ను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



ఎ. ప్రజా పంపిణీ వ్యవస్థ బాగా అమలగుచున్న రాష్ట్రాలు ఏవి? తమిళనాడు, ఆంధ్రప్రదేశ్


బి. ప్రజా పంపిణీ వ్యవస్థ నామమాత్రంగా అమలగుచున్న రాష్ట్రాలు ఏవి? బీహార్, రాజస్థాన్

సి. అఖిల భారత్ లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఎక్కువగా కొనుగోలు చేయబడుచున్న ఆహారధాన్యం ఏది? బియ్యం

# పాఠం 12 సమానత - సుస్థిర అభివృద్ధి

**1. దిగువ పిరమిడ్ గ్రాఫ్ ఆధారంగా, భారతదేశంలోని అంతరాలను క్లుప్తంగా రాయండి?**

*గ్రాఫ్ 1 : భారతదేశంలో వార్షిక ఆదాయం ఆధారంగా కుటుంబాల పంపిణీ (లక్షలలో) (2010 సర్వే)*




i. 1.5 లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం అనగా నిమ్న వర్గాలుకు చెందిన కుటుంబాల సంఖ్య 13 కోట్ల 50 లక్షలు.

ii. 1.5 నుండి 3.4 లక్షల మధ్య వార్షిక ఆదాయం అనగా దిగువ మధ్యతరగతి వర్గానికి చెందిన కుటుంబాల సంఖ్య 7 కోట్ల 10 లక్షలు.


iii. 3.4 నుండి 17 లక్షల మధ్య వార్షిక ఆదాయం అనగా మధ్యతరగతి వర్గానికి చెందిన కుటుంబాల సంఖ్య 3 కోట్ల 10 లక్షలు.

iv. 17 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం అనగా ధనిక వర్గానికి చెందిన కుటుంబాల సంఖ్య 30 లక్షలు.


v. ఈ సమాచారంను బట్టి తక్కువ వార్షిక ఆదాయం గల కుటుంబాల సంఖ్య ఎక్కువగాను, ఎక్కువ వార్షిక ఆదాయం గల కుటుంబాల సంఖ్య తక్కువగాను ఉన్నట్లు తెలుస్తుంది. అనగా భారతదేశంలో ఆదాయ అంతరాలు తీవ్రంగా ఉన్నాయని చెప్పవచ్చు.

**౨. దిగువ బార్ గ్రాఫ్స్ ను పరిశీలించి, రెండు వాక్యాలలో రాయండి.**

*గ్రాఫ్ 2: భారతదేశంలో శతకోటీశ్వరులకు ఉన్న మొత్తం సంపద (బిలియన్ రూ॥లలో)*




*గ్రాఫ్ 3: భారతదేశంలో శత కోటీశ్వరుల (బిలియనీర్ల) సంఖ్య పెరుగుదల*





i. పై బార్ గ్రాఫ్స్ భారతదేశంలో బిలియనియర్ల సంఖ్యను, వారి వద్ద గల మొత్తం సంపద పెరుగుదలను తెలుపుతుంది.

ii. ౨004-౨011 మధ్య కాలంలో బిలియనియర్ల సంఖ్య కంటే వారి వద్ద గల మొత్తం సంపద పెరుగుదల ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది అనగా ఇది సంపద కేంద్రీకరణ ఎక్కువగా ఉన్నట్లు చెప్పవచ్చు.

# పేపర్-1

# పట నైపుణ్యాలు




# భారతదేశం : భౌగోళిక స్వరూపాలు

పాఠం 1




## భారతదేశం- ఉనికి

1. భారత భూభాగంలో అన్నింటి కంటే ఉత్తరాన ఉన్న అక్షాంశం (3౭° 6' ఉత్తర అక్షాంశం)
౨. భారత భూభాగంలో అన్నింటి కంటే దక్షిణాన ఉన్న అక్షాంశం ( 8° 4' ఉత్తర అక్షాంశం)
3. భారత భూభాగంలో అన్నింటి కంటే తూర్పున ఉన్న రేఖాంశం ( ౯౭° ౨5' తూర్పు రేఖాంశం)
4. భారత భూభాగంలో అన్నింటి కంటే పశ్చిమాన ఉన్న రేఖాంశం ( 68° ౭' తూర్పు రేఖాంశం)





## భారత ప్రామాణిక సమయం

5. భారత ప్రామాణిక రేఖాంశం ( 8౨° 30' తూర్పు రేఖాంశం)


6. భారత ప్రామాణిక రేఖాంశం పోవు నగరం ( అలహాబాద్)

౭. ఆంధ్రప్రదేశ్ లో భారత ప్రామాణిక రేఖాంశం పోవు నగరం ( కాకినాడ)





## భారత దేశం - సరిహద్దులు

8. భారతదేశ తూర్పు సరిహద్దు (బంగాళా ఖాతం)
9. భారతదేశ పశ్చిమ సరిహద్దు (అరేబియా సముద్రం)
10. భారతదేశ దక్షిణ సరిహద్దు ( హిందూ మహాసముద్రం)
11. భారతదేశ ఉత్తర సరిహద్దు (హిమాలయాలు)





## చిట్ట చివర ప్రాంతాలు

12. భారత ప్రధాన భూభాగంలో దక్షిణాన చిట్ట చివరి ప్రాంతం( కన్యాకుమారి)
13. భారత దేశం లో దక్షిణాన చిట్ట చివరి ప్రాంతం( ఇందిరా పాయింట్)
14. భారత దేశం లో ఉత్తరాన చిట్ట చివరి ప్రాంతం( హిమాలయాలు)
15. భారత దేశం లో తూర్పున చిట్ట చివరి ప్రాంతం( పూర్వాంచల్ శ్రేణి)
16. భారత దేశం లో పశ్చిమాన చిట్ట చివరి ప్రాంతం( రాణ్ ఆఫ్ కచ్)





## చిట్ట చివర రాష్ట్రములు

17. భారత దేశం లో తూర్పున చిట్ట చివరి రాష్ట్రం ( అరుణాచల్ ప్రదేశ్ )
18. భారత దేశం లో పశ్చిమాన చిట్ట చివరి రాష్ట్రం ( గుజరాత్)
19. భారత దేశం లో ఉత్తరాన చిట్ట చివరి రాష్ట్రం ( జమ్ము - కాశ్మీర్)
20. భారత దేశం లో దక్షిణాన చిట్ట చివరి రాష్ట్రం ( తమిళనాడు)




21. మూడు సముద్రాలు కలయక గల ప్రదేశం ( కన్యాకుమారి- తమిళనాడు)
22. భారతదేశాన్ని శ్రీలంక ను వేరుచేస్తున్న జలసంధి ( పాక్ జలసంధి)
23. భారతదేశాన్ని శ్రీలంక ను వేరుచేస్తున్న సింధుశాఖ ( మన్నార్ సింధు శాఖ)
24. సూర్యోదయం మొదటిగా అగు రాష్ట్రం ( అరుణాచల్ ప్రదేశ్)
25. సూర్యోదయం చివరిగా అగు రాష్ట్రం ( గుజరాత్)
26. భారతదేశం మధ్యగుండా పోవు ప్రధాన అక్షాంశం ( కర్కట రేఖ)




# భౌగోళిక స్వరూపాలు

27.హిమాలయాలు


28.గంగా-సింధు మైదానాలు

29.ద్వీపకల్పపీఠభూమి

30. తీరమైదానాలు

31.థార్ ఎడారి

32.దీవులు




# హిమాలయాలు


32. హిమాద్రి (ఉన్నత హిమాలయాలు)

33. హిమాచల్ ( నిమ్న హిమాలయాలు)

34. శివాలిక్స్ ( బాహ్య హిమాలయాలు)


35. ప్రపంచంలో ఎత్తైన శిఖరం
( ఎవరెస్ట్ )

36. భారతదేశం ఎత్తైన శిఖరం(K2)





## హిమాలయాలు

37. K2 శిఖరం గల పర్వత శ్రేణి
( కారకోరం శ్రేణి)
38. జస్కార్ శ్రేణి
39. పాట్కాయ్ బుమ్
(అరుణాచల్ ప్రదేశ్)
40. జాంతియా కొండలు
( మేఘలయా)
41. ఖాసి కొండలు( మేఘలయ)




## హిమాలయాలు

42. కాంచన గంగా
43. నంగ ప్రభాత్
44. కులు లోయ
45. కంగ్రా లోయ




## హిమాలయాలు


46. నైనిటాల్

47. రాణిఖేట్

48. ముస్సోరి

49.హిమాచల్ ప్రదేశ్ రాజధాని

( సిమ్లా)





50. ఉత్తర మైదానాలు

( గంగా- సింధు మైదానాలు)

51. భారత పీఠభూమి

( ద్వీపకల్ప పీఠభూమి)




## ద్వీపకల్ప పీఠభూమి

52. ద్వీపకల్ప పీఠభూమి ఉత్తర భాగం


( మాళ్వా పీఠభూమి – మధ్య ఉన్నత భూములు)

53. ద్వీపకల్ప పీఠభూమి దక్షిణ భాగం

( దక్కన్ పీఠభూమి)

54. పగులులోయలో ప్రవహించు నది

( నర్మద)




## ద్వీపకల్ప పీఠభూమి

55. నర్మద నదికి దక్షిణాన గల పర్వత శ్రేణి


(సాత్పూరా)

56. నర్మద నదికి ఉత్తరాన గల పర్వత శ్రేణి

(వింధ్య)

57. ఖనిజ సంపద ఎక్కువగా గల పీఠభూమి

( చోటానాగపూర్ పీఠభూమి)




## ద్వీపకల్ప పీఠభూమి


58. దక్కన్ పీఠభూమి ఉత్తర సరిహద్దు
( సాత్పూర శ్రేణి)

59. దక్కన్ పీఠభూమి తూర్పు సరిహద్దు
( తూర్పు కనుమలు)

60. దక్కన్ పీఠభూమి పశ్చిమ సరిహద్దు
( పశ్చిమ కనుమలు — సహ్యాద్రి పర్వతాలు)

61. దక్కన్ పీఠభూమి దక్షిణ సరిహద్దు
( నీలగిరి పర్వతాలు)

62. తూర్పు,పశ్చిమ కనుములను కలుపు పర్వత శ్రేణి ( నీలగిరి పర్వతాలు)





## ద్వీపకల్ప పీఠభూమి

63. నీలగిరి కొండలలో ఎత్తైన శిఖరం
( దొడబెట్ట)

64. పశ్చిమ కనుమలలో ఎత్తైన శిఖరం
( అనైముడి)

65. తూర్పు కనుమలలో ఎత్తైన శిఖరం
( అరొయా కొండ)

66. దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం
( అనైముడి)





## ద్వీపకల్ప పీఠభూమి

67. కార్డిమం కొండలు ( కేరళ)

68. పళణి కొండలు ( తమిళనాడు)

69. రాజమహల్ కొండలు

70. భుందేల్ ఖాండ్,బాగల్ ఖాండ్ ఉన్నత భూములు





## ద్వీపకల్ప పీఠభూమి

71. ఊటి ( ఉదకమండలం)

72. కొడైకెనాల్

73.జల భాగంలో భారతదేశానికి దగ్గరగా గల దేశం ( శ్రీలంక)




## తీర మైదానాలు

74. గుజరత్ తీరం( గుజరాత్)

75. కొంకణ్ తీరం ( మహారాష్ట్ర, గోవా)

76. కెనరా తీరం ( కర్ణాటక)


77. మలబార్ తీరం( కేరళ)

78. కోరమండల్ తీరం ( తమిళనాడు)

79. సర్కార్ తీరం ( ఆంధ్రప్రదేశ్)

80. ఉత్కల్ తీరం( ఒడిస్సా)

81. వంగ తీరం ( పశ్చిమ బెంగాల్)





## తీర మైదానాలు

82. ఒడిస్సాలోని సరస్సు ( చిల్కా సరస్సు)

83. ఆంధ్రప్రదేశ్ లో మంచినీటి సరస్సు
( కొల్లేరు)

84. ఆంధ్రప్రదేశ్ లో ఉప్పునీటి సరస్సు
( పులికాట్)





# గొప్ప ఎడారి

85. భారతదేశంలో గొప్ప ఎడారి ( థార్ ఎడారి)

86. థార్ ఎడారి ఏర్పడటానికి కారణమైన పర్వతశ్రేణి ( ఆరావళి)

87. థార్ ఎడారిలో ప్రవహించు నది( లూని నది)





# దీవులు

88. అగ్ని పర్వత ఉద్భవం వలన ఏర్పడిన దీవులు ( అండమాన్ నికోబార్ దీవులు)

89. ప్రవాళబిత్తిక దీవులు ( లక్షదీవులు)


90. లక్షదీవులకు దగ్గరగా గల దేశం( మాల్దీవులు)




## కేంద్ర పాలిత ప్రాంతాలు

91. జాతీయ రాజధాని ప్రాంతం( న్యూ ఢిల్లీ)
92. చండీఘర్
93. పాండిచ్చేరి
94. డయ్యు.డామన్
95. దాద్రానగర్ హవేలి
96. అండమాన్ నికోబార్ దీవులు
97. లక్షదీవులు
98. జమ్ము కాశ్మీర్
99. లడక్

**1. దిగువ ప్రపంచ పటాన్ని చదివి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**



1. అక్షాంశాలు పరంగా భారతదేశం ఏ అర్ధగోళంలో కలదు?

   ఉత్తర అర్ధగోళం

2. రేఖాంశాలు పరంగా భారతదేశం ఏ అర్ధగోళంలో కలదు?

   తూర్పు అర్ధగోళం

## 2. దిగువ భారతదేశ పటాన్ని, చదివి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




1. భారతదేశానికి పూర్తిగా దక్షిణాన గల అక్షాంశం ఏది?

   8 డిగ్రీల 4 ని. ఉత్తర అక్షాంశం


2. భారతదేశానికి పూర్తిగా పశ్చిమాన గల రేఖాంశం ఏది?

   68 డిగ్రీల 7 ని. తూర్పు రేఖాంశం

3. భారతదేశ ప్రామాణిక రేఖాంశం ఏది?

   82 డిగ్రీల 30 ని. తూర్పు రేఖాంశం

## 3. దిగువ భారతదేశ పటాన్ని, చదివి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



పటం 3 : ద్వీపకల్ప పీఠభూమి, కనుమలు కొండలు

1. దక్కన్ పీఠభూమి తూర్పు సరిహద్దు?

   తూర్పు కనుమలు


2. పగుల లోయలో ప్రవహించు నది?

   నర్మద

3. భారతదేశ వాయువ్య భాగాన గల పర్వత శ్రేణి?

   ఆరావళి

# పాఠం 2 అభివృద్ధి భావనలు





## ముఖ్యమైన రాష్ట్రాలు

1. విద్యా విప్లవం సంభవించిన రాష్ట్రం ( హిమాచల్ ప్రదేశ్)

౨. పంజాబ్

3. బీహార్

4. కుడంకుళం ( తమిళనాడు)




## సరిహద్దు దేశాలు

5. మయన్మార్


6. బంగ్లాదేశ్

౭.ఎవరెస్ట్ శిఖరం గల దేశం( నేపాల్)


8. పాకిస్థాన్

౯. భారతదేశం కంటే మానవాభివృద్ధి లో మంచి స్థానంలో గల దేశం (శ్రీలంక)

# పాఠం 3 ఉత్పత్తి, ఉపాధి



# పాఠం 4 భారతదేశ శీతోష్ణస్థితి




## ముఖ్యమైన ప్రదేశాలు

1. లేహ్
2. జైపూర్
3. తమిళనాడు రాజధాని( చెన్నై)
4. న్యూ ఢిల్లీ

## 1. దిగువ భారతదేశ పటాన్ని, చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




1.జనవరిలో 10 డిగ్రీల సెం. సగటు ఉష్ణోగ్రతలు నమోదైన రాష్ట్రాలు ఏవి?

జమ్ము కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాంచల్, సిక్కిం

2.జనవరిలో 20 డిగ్రీల సెం. సగటు ఉష్ణోగ్రతలు నమోదైన రాష్ట్రాలు ఏవి?

గుజరాత్,మధ్యప్రదేశ్,ఛతీస్ ఘడ్,ఒడిస్సా

3. 25 డిగ్రీల సెం.నమోదైన పరిసర ప్రాంతాలలో 20 డిగ్రీల సెం. వృత్తం ఏర్పడటానికి కారణం?

ఆ ప్రాంతాలు పర్వత ప్రాంతాలు కావటం

## 2. దిగువ భారతదేశ పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.





1.జనవరిలో 30 డిగ్రీల సెం. సగటు ఉష్ణోగ్రతలు నమోదైన రాష్ట్రాలు ఏవి?

ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,రాజస్థాన్ మొ.

2. 25 డిగ్రీల సెం.నమోదైన పరిసర ప్రాంతాలలో 20 డిగ్రీల సెం. వృత్తం ఏర్పడటానికి కారణం?

ఆ ప్రాంతాలు పర్వత ప్రాంతాలు కావటం

## 3. దిగువ భారతదేశ పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




1.నైరుతి రుతుపవనాలు మొదట ప్రవేశించు రాష్ట్రం?

కేరళ


2.గుజరాత్ లో నైరుతి రుతుపవనాలు మొదటగా ఎప్పుడు ప్రవేశిస్తుంది?

జూన్ 15

3.చివరగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించు రాష్ట్రం?


రాజస్థాన్

# పాఠం 5 భారతదేశ నదులు, నీటి వనరులు





## హిమాలయ నదులు

1. సింధు
2. సట్లెజ్
3. గంగా
4. బ్రహ్మపుత్ర





## ద్వీపకల్ప నదులు

5. లూని
6. సబర్మతి
7. మహి నది
8. నర్మద
9. తపతి




## ద్వీపకల్ప నదులు


10. కావేరి
11. పెన్నా
12. ద్వీపకల్ప నదులలో రెండవ పొడవైన నది (కృష్ణా నది)
13. తుంగభద్ర
14. అతి పొడవైన ద్వీపకల్ప నది ( గోదావరి)
15. మహానది




## ముఖ్యమైన రాష్ట్రాలు, ప్రదేశాలు

16. ఆంధ్రప్రదేశ్
17. కేరళ
18. మహారాష్ట్ర
19. ఉత్తరప్రదేశ్
20. ఉత్తరాఖాండ్
21. మధ్యప్రదేశ్
22. తెలంగాణా
23. హివారేబజార్

## 1. దిగువ పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




పటం 2 : గంగా, బ్రహ్మపుత్రల సంగమం


1. గంగా నదికి ఉత్తరంగా ప్రవహించు ఉపనదులు?

   గోమతి,ఘండక్,కోసి

2. గంగా నదికి దక్షిణంగా ప్రవహించు ఉపనదులు?

   చంబల్,బెట్వా,ధమ్సా

# పాఠం 6 ప్రజలు





## ముఖ్యమైన రాష్ట్రాలు

1. కేరళ
2. హర్యానా
3. అరుణాచల్ ప్రదేశ్
4. బీహార్
5. పశ్చిమ బెంగాల్
6. మిజోరాం
7. ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక జనాభా గల నగరం ( విశాఖ పట్నం )

# ప్రజలు - నివాసప్రాంతాలు

పాఠం 7





## మహా నగరాలు

1. ముంబాయ్
2. న్యూ ఢిల్లీ
3. కోల్ కతా




## మెట్రోపాలిటన్ నగరాలు

4. చెన్నై
5. హైదరాబాద్
6. అహ్మదాబాద్
7. కర్ణాటక రాజధాని ( బెంగుళూర్)





## జెట్ యుగ నగరాలు, ముఖ్యమైన ప్రదేశాలు

8. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం గల నగరం ( న్యూ ఢిల్లీ )

9. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం గల నగరం ( హైదరాబాద్)


10. బరహంపూర్

# పాఠం 8 ప్రజలు, వలసలు




## ముఖ్యమైన రాష్ట్రాలు, ప్రదేశాలు

1. ఆంధ్రప్రదేశ్ రాజధాని ( అమరావతి)
2. విజయవాడ
3. మధ్యప్రదేశ్
4. మణిపూర్
5. కర్ణాటక
6. ఛత్తీస్ ఘర్
7. రాజస్థాన్
8. ఒడిస్సా
9. ఉత్తరాఖాండ్





## ముఖ్యమైన రాష్ట్రాలు

10. తమిళనాడు
11. పశ్చిమ బెంగాల్
12. జార్ఖాండ్
13. నాగాలాండ్
14. అస్సాం
15. మేఘాలయ


## రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ

పాఠం 9





1. రాంపురం
2. ఉత్తరప్రదేశ్

# పాఠం 10 ప్రపంచీకరణ





1. చైనా
2. చెన్నై

# పాఠం 11 ఆహార భద్రత




1. తమిళనాడు
2. అసోం
3. ఆంధ్రప్రదేశ్
4. పశ్చిమ బెంగాల్
5. గుజరాత్
6. మహారాష్ట్ర
7. రాజస్థాన్

# పాఠం 12
# సమానత - సుస్థిర అభివృద్ధి




1. తెలంగాణ

2. ఉత్తరాఖాండ్

3. జలసింధు

4. నర్మద

5. సర్దార్ సరోవర్ ప్రాజెక్టు

6.సిక్కిం

# పేపర్- 1

# ముఖ్య సమాచారం

# ABBREVIATIONS

| | |
|---|---|
| IST | - Indian Standard Time |
| GMT | – Greenwich Mean Time |
| HDI | – Human Development Index |
| HDR | – Human Development Report |
| UNDP | – United Nations Development Programme |
| IBRD | – International Bank for Reconstruction and Development |
| GDP | – Gross Domestic Product |
| GNP | – Gross National Product |
| AGW | – Anthropogenic Global Warming |
| IPCC | – Inter Governmental Panel on Climate Change |
| PDS | – Public Distribution System |
| IMR | – Infant Mortality Rate |
| CCT | - Continuous Contour Trench |
| DDA | - Delhi Development Authority |
| PHC | - Primary Health Centre |
| MRI | - Magnetic Resonance Imaging |
| UAE | - United Arab Emirates |
| UK | - United Kingdom |
| BMC | - Berhampur Municipal Corporation |
| IFC | - International Financial Corporation |
| NRI | - Non Resident Indian |
| MGNREGA | – Mahatma Gandhi National Rural Employment Guaranty Act |
| MNC | - Multi National Company |
| USA | - United States America |
| E.mail | – Electronic Mail |
| IT | - Information Technology |
| WTO | - World Trade Organization |
| SEZ | - Special Economic Zone |
| IDA | - International Development Association |
| MSP | - Minimum Support Price |
| ICDS | - Integrated Child Development Scheme |
| BMI | - Body Mass Index |
| DDT | – Dichloro Diphenyl Tri chlorethene |
| NBA | – Narmada Bachavo Andolan |
| WB | - World Bank |

| | |
|---|---|
| IMF | - International Monitory Fund |
| FCI | - Food Corporation of India |
| NIN | - National Institution of Nutrition |
| HYV | - High yield Varieties |
| CNG | - Compressed Natural Gas |

# నినాదాలు

**జలసంరక్షణ:**

జలాల పొదుపు – జీవితానికే మలుపు

నీటిని నీవు రక్షిస్తే – అది నీ జీవితాన్ని రక్షిస్తుంది

నీటిని ఉపయోగించు – కాని వృధా చేయకు.

**పర్యావరణ సంరక్షణ:**

ప్రకృతిని ప్రేమించు – కాలుష్యాన్ని వదిలించు

వృక్షాలను పెంచుదాం – ఆక్సిజన్ ను పంచుదాం

రసాయన ఎరువులు వద్దు – సేంద్రియ ఎరువులే ముద్దు.

**బాలికా విద్య:**

ఆమె చదువు – అవనికే వెలుగు

చిన్నారిని చదివిద్దాం – చింతలేని జీవితాన్ని అందిద్దాం

ఆడపిల్లను చదివిద్దాం – జగతికి వెలుగునిద్దాం

**జనాభా నియంత్రణ:**

చిన్న కుటుంబం- చింతలేని కుటుంబం

ఒకరు ముద్దు – ఆ పై వద్దు

**లింగ వివక్ష నిర్మూలణ:**

అబలన్నది నాటి మాట – సబలన్నది నేటి మాట

స్త్రీ మానవ మనుగడకు మూలాధారం

ఆడపిల్లలను – పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం

**ఆహార వృధాను అరికట్టుట:**

బ్రతకడం కోసం తిను – తినటం కోసం బ్రతకవద్దు

ఆహారాన్ని వృధాపర్చడం – మరొకరికి ఆహారం లేకుండా చేయడమే

**యుద్ధ నివారణ:**

యుద్ధం వద్దు – శాంతి ముద్దు

కయ్యం కన్న – వియ్యం మిన్న

యుద్ధం వినాశకారి – శాంతి అభివృద్ధికారి

# ముఖ్య సంవత్సరాలు

1872- భారత దేశంలో మొదటి జనగణన

1881- భారతదేశంలో మొదటి సంపూర్ణ జనగణన

1943-45 బెంగాల్ కరువు

1962- రాచెల్ కార్సన్ సైలెంట్ స్ప్రింగ్ (నిశబ్ద వసంతం)

1983- అంతర్జాతీయ వలసల చట్టం

1991- ఆర్థిక సరళీకరణ విధానం

2002- ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్టు చట్టం

2004- సునామి

2009- విద్యా హక్కు చట్టం

2009- ఐలా తుఫాను

2011- ఇటీవల జన గణన

2013- జాతీయ ఆహార భద్రత చట్టం

2013- IPCC వార్సా సమావేశం

2015- సిక్కిం రాష్ట్రం సేంద్రియ వ్యవసాయం వైపు పూర్తిగా మారిన సంవత్సరం

# నదులు – జన్మ స్థానాలు

| | | |
|---|---|---|
| సింధు | - | కైలాస పర్వతాలలో మానస సరోవరం |
| భగీరధి | - | గంగీత్రి హిమనీ నదం |
| అలకానంద | - | సతప్ నాథ్ కనుమ |
| బ్రహ్మపుత్ర | - | కైలాస పర్వతాలలో చెం యుంగ్ డాంగ్ హిమనీ నదం |
| గోదావరి | - | పశ్చిమ కనుమలలో నాసిక్ త్రయంబక్ |
| కృష్ణా | - | పశ్చిమ కనుమలలో మహాభలేశ్వరం |
| తుంగభద్ర | - | పశ్చిమ కనుమలలో వరాహా పర్వతాలు |
| నర్మద | - | సాత్పురా పర్వతాలలోని అమరకంటక్ |

# అంతర్జాతీయ విమానాశ్రయాలు

| | | |
|---|---|---|
| సువర్ణభూమి | - | బ్యాంకాక్ (థాయ్ లాండ్) |
| హిత్రో | - | లండన్ (ఇంగ్లాండ్) |
| దుబాయి | - | UAE (United Arab Emitates) |
| ఇందిరా గాంధీ | - | న్యూ ఢిల్లీ |
| రాజీవ్ గాంధీ | - | హైదరాబాద్ |

**విజ్ఞప్తి :**

**నిర్మాణాత్మకమైన సూచనలు, సలహాలు ఇచ్చి ఈ మెటీరియల్ ను మరింత అభివృద్ధి చేయటానికి సహకరించగలరు.**